www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

16

ప్రకాశం

శుక్రవారం 4 ఆగస్టు, 2017

'స్వర్ణ' సిరి సాగర ఝరి





సాగర్ డ్యాం (ఇన్‌సెట్లో) జిల్లాలోకి నీరు ప్రవేశించే ప్రధాన కాలువ (ఫైల్ ఫొటోలు)

- డ్యామ్ నుంచి నీరు విడుదల చేసి నేటికి 50 ఏళ్లు
- సాగర్ నీటి రాకతో రూపు మారిన జిల్లా
- బీడు భూముల్లో సిరుల పంటలు
- ఆయకట్టు గ్రామాల్లో ఊహించని మార్పులు
- అందరి ఇళ్లలోనూ వరిధాన్యం రాసులు
- పుష్కలంగా పశుగ్రాసం
- పాడి పరిశ్రమకు ఊతం
- మూడేళ్లుగా వర్షాభావంతో తిండిగింజలు సైతం దొరకని దీనస్థితి

2 లో



చినుకు చింత

- వర్షాలే లేకుండా ప్రత్యామ్నాయం ఎలా?
- తలపట్టుకుంటున్న వ్యవసాయ శాఖ
- జిల్లాలో కదలని ఖరీఫ్ సీజన్
- రెండు మాసాలలో 19 శాతం మాత్రమే సాగు
- ఆ పైర్లూ ఎండుతున్న వైనం
- 16 మండలాల్లో తీవ్ర వర్షాభావం
- 20 చోట్ల సాధారణం

వరుసగా మూడో ఏడాదీ జిల్లాపై వరుణుడు కరుణ చూపలేదు. తీవ్ర వర్షాభావంతో పంటల సాగు ముందుకు సాగడం లేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు మాసాలు పూర్తవుతున్నా నేటికీ సరైన వర్షాలు లేవు. ఇప్పటి వరకు కేవలం 19 శాతం విస్తీర్ణంలో మాత్రమే పంటలు సాగు కాగా అవి కూడా వేడిమి వాతావరణంతో ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళికలు రూపొందించాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. చినుకు లేకపోతే ఏ పంట సాగు చేసినా ఉపయోగం ఏమిటిదనేది తలెత్తుతున్న ప్రశ్న. దీంతో ఏ పంటలను సిఫార్సు చేయాలన్నది అర్థం కాక జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు తల పట్టుకుంటున్నారు.

15 లో

వరలక్ష్మీ వరములీయమ్మా..

- నేడు వరలక్ష్మీ వ్రతం
- పలు ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు

సెంటర్ స్ప్రెడ్‌లో..



మన్నేరు కన్నీరు

- రెచ్చిపోతున్న ఇసుకాసురులు
- జోరుగా ఇసుక అక్రమ రవాణా
- లారీలలో మహానగరాలకు తరలింపు
- ఒట్టిపోతున్న రక్షిత నీటి పథకాలు
- చోద్యం చూస్తున్న అధికారులు



15 లో

మన్నేరులో అక్రమంగా ఎక్స్‌కవేటర్‌తో ఇసుకను ట్రాక్టర్లకు నింపుతున్న దృశ్యం

ఒంగోలులో ఏసీబీ కార్యాలయం

- నిర్మాణానికి 20 సెంట్ల స్థలం కేటాయింపు
- రాష్ట్ర కేబినెట్ ఆమోదం

వివరాలు 15 లో..


నాగార్జున సాగర్ ప్రాజెక్టు

ఆధునిక దేవాలయానికి 50 వసంతాలు

- -సాగర్ ప్రాజెక్టు నీళ్ల రాకతో రూపుమారిన ప్రకాశం జిల్లా
- -తొలిదశలో అద్దంకి ప్రాంతానికి 1967లో సాగర్ నీరు రాక
- -1980లో మిగతా జిల్లాకూ సరఫరా
- -వరి పంట సాగుతో ఆహారధాన్యాల ఉత్పత్తిలో సమూల వృద్ధి
- -పాడి పరిశ్రమలోనూ విప్లవం
- -ఆర్థిక స్థితిలోనూ ఊహించని మార్పు
- -జిల్లాలో సాగర్ ఆయకట్టు 4.34 లక్షల ఎకరాలు
- -కాలువ ఆధునీకరణ పనులతో మరింత ప్రయోజనం

సాగర్ నీటిలో బతుకు ఉంది.. భవిష్యత్తూ ఉంది..!
ఆర్థిక భరోసా ఉంది.. కుటుంబ భద్రతా ఉంది..!
అది నీరు కాదు.. దేవుడు మంత్రించి పంపిన జలం...!
లక్షల ఎకరాలను తనివితీరా ముద్దాడుతోంది
వేల గ్రామాలను పావనం చేస్తోంది...!
వరి గింజలు జలజలరాలుతున్నాయ్!
పిల్లల చదువులు సాగుతున్నాయ్!!
ఫ్లోరిన్ పీడ నుంచి విముక్తి ప్రసాదించాయ్!!!


ఏబీసీ పరిధిలో వరి పొలాలు(ఫైల్)


నిండుకుండలా ప్రవహిస్తున్న ఏబీసీ(ఫైల్)

అద్దంకి : నాగార్జున సాగర్ డ్యామ్ నుంచి నీరు విడుదల జరిగి శుక్రవారానికి సరిగ్గా 50 ఏళ్లు నిండాయి. డ్యామ్ ద్వారా అత్యధిక లబ్ధి పొందే జిల్లాల్లో ప్రకాశం ముందు వరుసలో ఉంది. సాగర్ జలాలు జిల్లాకు రాక ముందు ఏ ప్రాంతంలో చూసినా తిండి గింజలూ దొరకని పరిస్థితి. పలు గ్రామాల నుంచి వలసలు కూడా పెద్దఎత్తున ఉండేవి. పశుగ్రాసం కోసం కూడా కృష్ణా డెల్టా ప్రాంతానికి వెళ్లేవారు. ఎక్కడ చూసినా బీడు భూములే. అక్కడక్కడా సాగు జరిగినా వర్షాధారమే. పంట చేతికి వచ్చిందాకా నమ్మకం లేదు. అత్యధిక కుటుంబాలు కొద్ది మంది భూస్వాముల వద్ద వరిగలు, జొన్నలు, సజ్జలు, రాగులు తదితర తిండి గింజలను కొనేవారు. ఒక్క పూటైనా వరి అన్నం తినడమంటే ఆ రోజుల్లో ఎంతో సంపన్నులు, భూస్వాములు కింద లెక్క. అదీ చెరువులు ఉన్న గ్రామాలలో మాత్రమే. ఇలాంటి రోజుల నుంచి సాగర్ జలాలు ప్రకాశం జిల్లాలో ప్రవహించటంతో గడ్డి పూస కూడా మొలవని పొలాలు సైతం మాగాణులుగా మారాయి.

గుంటూరు జిల్లాతో పాటు అద్దంకి ప్రాంతానికి 50 ఏళ్ల క్రితం అంటే 1967 సంవత్సరంలో సాగర్ నీరు వచ్చాయి. ఆ తర్వాత రెండోదశ కాలువ విస్తరణ చేసి 1980 ప్రాంతంలో దర్శి, చీమకుర్తి ప్రాంతాలకు సాగర్ జలాలను విడుదల చేశారు. దీంతో జిల్లాలోని 25 మండలాల్లో సుమారు 4.30 లక్షల ఎకరాల ఆయకట్టు సాగర్ కాలువల పరిధిలోకి చేరింది. సాగర్ ఆయకట్టు అద్దంకి డివిజన్ పరిధిలో 1.70 లక్షల ఎకరాలు, దర్శి డివిజన్‌లో లక్ష ఎకరాలు, చీమకుర్తి డివిజన్ పరిధిలో 1.60 లక్షల ఎకరాలు చేరింది. ఆయా ప్రాంతాల్లో సాగర్ డివిజన్ కేంద్రాలు ఏర్పాటుతో పాటు పలు చోట్ల సబ్ డివిజన్ కేంద్రాలు ఏర్పాటు చేసి నీటి సరఫరా పర్యవేక్షణ చేస్తున్నారు. తొలుత చివరి ఆయకట్టు వరకు నీరు చేరగా క్రమేపి ఎగువ ఆయకట్టులో మాగాణి సాగు పెరగటం, కాలువలు పూడిపోవటంతో చివరి ఆయకట్టుకు నీటి ఎద్దడి ఏర్పడింది. కొంత కాలంగా చివరి ఆయకట్టుకు నీరు చేరక మెట్ట పంటల సాగు చేస్తున్నారు. ఆరుతడులకు నీరు వస్తుండడంతో పంటలకు అవకాశం ఏర్పడి సుబాబుల్, జామాయిల్‌తోమిర్చి,పత్తి తదితర పంటలకు అనుకూలంగా మారింది.

ఐదు దశాబ్దాల క్రితం పరిస్థితులను బేరీజు వేసుకుంటే సాగర్ ఆయకట్టు గ్రామాలలో జీవన పరిస్థితుల్లో సమూల మార్పులు వచ్చాయి. నాడు తిండికి అలమటించిన కుటుంబాలు.. వాటిని పండించి అమ్మకాలు చేసే స్థితికి చేరుకున్నాయి. అప్పట్లో వర్షాకాలంలో మాత్రమే పశువులకు బీళ్లల్లో మేత ఉండేది. మిగతా రోజుల్లో కొద్దోగొప్పో వరిగ, జొన్న, సజ్జ గడ్డి మాత్రమే ఉండేది. ఇప్పుడు ఏడాది పొడవునా పశువులకు మేతకు ఢోకా లేకుండా వరిగడ్డి వాములు ఉంటున్నాయి. పాడి పరిశ్రమ అభివృద్ధిలోనూ ఊహించని మార్పు. నాడు మజ్జిగకు మాత్రమే పెంచే గేదెలు ఇప్పుడు కుటుంబ పోషణకు ఆదరువయ్యాయి.

తాగునీటి కష్టాల నుంచి విముక్తి

సాగర్ జలాలు జిల్లాలో ప్రవహించకముందు అత్యధిక గ్రామాలు ఫ్లోరిన్ నీరుతో అల్లాడేవి. ఆ నీరు తాగడంతో యవ్వనంలోనే వృద్ధాప్యం ఆవహించేది. ఎద్దులు కూడా ఫ్లోరిన్ నీరు తాగి ఎక్కువ కాలం వ్యవసాయానికి ఉపయోగించుకునే వీలు లేక రెండు, మూడేళ్లకే అమ్మకాలు చేసే వారు. ఆ దుస్థితి నుంచి సాగర్ నీరు రావటంతో ఫ్లోరిన్ శాతం తగ్గిపోయింది. సాగర్ కాలువల నీటి ఆధారంగా దర్శి తదితర ప్రాంతాల్లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నిర్మించారు. అనంతరం రామతీర్థం జలాశయం నిర్మాణంతో కందుకూరు, కొండపి, ఒంగోలు, దర్శి తదితర నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలకు మంచినీటి వసతి ఏర్పడింది. ఈ దశాబ్దకాలంలో సాగర్ కాలువల నీటి వనరులను వినియోగించుకొని వందల గ్రామాలకు మంచినీటి సరఫరా కోసం స్టోరేజ్ ట్యాంకులు నిర్మాణంతో పాటు పలు చెరువులను సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులుగా మార్పు చేశారు. తాగునీటి ఎద్దడి వస్తే సాగర్ నీరే దిక్కయింది. సాగర్ నీరు తాగుతుండడంతో అత్యధిక గ్రామాలకు ఫ్లోరిన్ పీడ విరుగుడైంది. రెండేళ్ల నుంచి సాగర్ నీరు విడుదల కాకపోవటంతో ప్రజలు కొంతఇబ్బంది పడుతున్నారు. వందల బస్తాల ధాన్యం అమ్మిన రైతులు సైతం ప్రస్తుతం సాగర్ ఆయకట్టులో వరి పంట సాగు లేకపోవడంతో బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు.

రూ.786 కోట్లతో జిల్లాలో కాలువల ఆధునికీకరణ


కాలువకు సిమెంటు లైనింగ్

ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సాయంతో సాగర్ కాలువల ఆధునికీకరణకు జిల్లా పరిధిలో రూ.786 కోట్లు కేటాయించారు. మెయిన్ కాలువతో పాటు అద్దంకి, దర్శి, ఒంగోలు బ్రాంచి కాలువలు, మేజర్లకు సిమెంట్ లైనింగ్ పనులు చేపట్టారు. కనుమరుగైన పలు మేజర్లు, మైనర్లు మళ్లీ వెలుగులోకి వచ్చాయి. ఆధునికీకరణ అత్యధిక శాతం పూర్తి కావడంతో చివర ఆయకట్టుకు నీటి విడుదల సులువుగా మారింది. నీటి వృథా పూర్తిగా తగ్గిపోయింది. ఇంకా పలు చోట్ల పూర్తి స్థాయిలో ఆధునికీకరణకు నిధుల కేటాయించకపోవడం తరచూ నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతుంది.

బీడు పొలాల స్థానంలో వరి మాగాణులు



దద్దాల మోహన్‌రావు, రైతు, అంబడిపూడి, బల్లికురవ మండలం

అప్పట్లో ఎక్కడ చూసినా బీడు పొలాలే కనిపించేవి. సాగర్ కాలువ వచ్చిన తరువాత పరిస్థితి పూర్తిగా మారింది. బీడు పొలాలన్నీ వరి మాగాణులుగా మారాయి. తిండి గింజలూ దొరకని పరిస్థితి నుంచి వడ్లు పండించి అమ్ముకునే స్థితికి రైతులు ఎదిగారు. అప్పట్లో మెట్ట పంటలు మాత్రమే సాగు చేసేవారు.


అందరూ ఆర్థికంగా బలపడ్డారు



మాదాల నాగేశ్వరరావు, రైతు, గుంటుపల్లి, బల్లికురవ మండలం

సాగర్ నీరు రాకతో పంటలు పండి రైతులతో పాటు గ్రామాల్లోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా బలపడ్డారు. తిండి గింజలతో పాటు పశుగ్రాసానికి కొరత లేకుండా పోయింది. ఆర్థిక పరిస్థితులు ఉన్నతంగా ఉండటంతో జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. పిల్లలను ఉన్నత చదువులకూ ఉపయోగపడింది. రెండేళ్లుగా సాగర్ నీరు రాకపోవడంతో ఇబ్బందులు ఎలా ఉంటాయో తెలుస్తున్నాయి.

మోటబావులే దిక్కు



మానం వెంకటనారాయణ, సీపీఐ నాయకులు, అద్దంకి

సాగర్ కాలువలు రాకముందు మోట బావుల కింద సాగు చేసిన పంటలే దిక్కుగా ఉండేవి. వర్షాధారంగా మెట్ట పంటలు సాగు చేసినా దిగుబడులు దైవాదీనంగానే ఉండేవి. వరి అన్నం తినడమనేది చాలా అరుదుగా జరిగేది. సాగర్ కాలువలు వచ్చిన తరువాత వరి సాగు మొదలైంది.

7న ఒంగోలు రానున్న దర్శకుడు కె.విశ్వనాథ్

ఒంగోలు కల్చరల్ : ప్రముఖ దర్శకుడు, కళాతపస్వి కె.విశ్వనాథ్‌కు నగరంలో సత్కార కార్యక్రమం జరగనుంది. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ఆయనకు అత్యున్నత దాదాసాహెబ్ పురస్కారాన్ని అందజేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ సాయంత్రం స్థానిక ఏ1 కన్వెన్షన్ హాలులో విశ్వనాథ్‌ను స్వర్ణ కంకణంతో సత్కరించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కార్యక్రమ కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. డీఎస్పీ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగువాడైన కె.విశ్వనాథ్‌కు దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం లభించటం ప్రతి తెలుగువారు గర్వించదగిన విషయమన్నారు. ప్రముఖ చిత్రకారులు, డాక్టర్ మాచిరాజు రామచంద్రరావు మాట్లాడుతూ తెలుగు సినిమా స్థాయిని సమున్నత శిఖరాలకు చేర్చిన గొప్ప దర్శకుడు, నటుడు ఆయన అని కొనియాడారు. అక్కినేని కళాపరిషత్ అధ్యక్షుడు కళ్లగుంట కృష్ణ, పారిశ్రామికవేత్త మండువ శ్రీనివాసరావు, సూదనగుంట కోటేశ్వరరావు, పొన్నూరి వెంకట శ్రీనివాసులు పాల్గొన్నారు.

కళాతపస్వికి స్వర్ణకంకణ సత్కారం


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ గుంటుపల్లి, డాక్టరు మాచిరాజు రామచంద్రరావు

జాతీయ రహదారిపై పోలీసు నిఘా

● ప్రమాదాల పాయింట్ల గుర్తింపు

● నివారణకు కట్టుదిట్టమైన చర్యలు

మార్టూరు: మార్టూరు పోలీసు స్టేషన్ పరిలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలను తగ్గించడంపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. మండల పరిధిలో బొల్లాపల్ల టోల్ ప్లాజా నుండి రాజుపాలెం సెంటర్ సమీపం వరకు సుమారు 20 కి.మీ మండల పరిధిలో ఉంది. హైవేపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరగడం, వాటిలో కొంతమంది ప్రాణాలు పోగొట్టుకోవడం జరుగుతుంది. మితిమీరిన వేగం, వాహన చోదకులు నిర్లక్ష వైఖరి, డ్రైవర్ల నిద్రమత్తు కారణంగా ఇప్పటికే ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకోవడం, మరికొంతమంది శాశ్వతంగా తీవ్ర ఆనారోగ్యానికి గురి కావడం జరిగాయి. ప్రమాదాల నివారణకు పోలీసులు తమదైన కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు.



పాండు రంగస్వామి గుడి వద్ద బ్లాక్ జోన్ ఏర్పాటు చేసిన దృశ్యం



రాజుపాలెం సెంటర్ వద్ద సిగ్నల్స్ ఏర్పాటు

ప్రమాద జోన్లు గుర్తింపు

మండలంలో రాజుపాలెం సెంటర్, ఇసుకదర్శి, పాండు రంగ స్వామి దేవాలయం సమీపంలో హైవేపై రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రమాదమైన పాయింట్లు పోలీసులు గుర్తించారు. రాజుపాలెం సెంటర్ వద్ద రోడ్డు క్రాసింగ్ పాయింట్‌ను బండరాజల్లతో మూసివేశారు. దీంతో అక్కడ రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయి. ఇక పాండురంగస్వామిఆలయం సమీపంలో 600 మీటర్ల వరకు బ్లాక్ జోన్‌గా ఏర్పాటు చేశారు. అక్కడ రోడ్డు ప్రమాదాలు తీ వ్రతను తెలియజేస్తూ రోడ్డుపై రేడియం స్టికర్లు, ప్రమాదాలు సూచికలు గుర్తులు, ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో అక్కడ సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేయనున్నారు.

సిగ్నల్ పాయింట్లు ఏర్పాటు

రాజుపాలెం సెంటర్, నాగరాజుపల్లి సెంటర్‌ల వద్ద పోలీసులు ప్రత్యేకంగా సిగ్నల్ పాయింట్లు ఏర్పాటు చేశారు. అక్కడ వాహనాలు వేగం తగ్గడంతో రోడ్డు ప్రమాదాలు తగ్గు ముఖంపట్టాయి. రాజుపాలెం సెంటర్ వద్ద పోలీసులు చెక్‌పోస్టు ఉండటం, రోడ్డుపై బారికేడ్లు ఏర్పాటు చేశారు.

ఇబ్బందులున్నా మూసివేసిన దారులు...

రాజుపాలెం సెంటర్, కూరగాయల మార్కెట్ సెంటర్, కోలలపూడి సెంటర్ వద్ద హైవే పై ఉన్న రోడ్డు క్రాసింగ్ పాయింట్లను బండరాళ్లతో మూసివేశారు. ముఖ్యంగా రాజుపాలెం సెంటర్ వద్ద 5 గ్రామాలకు పైగా ప్రజానీకానికి క్రాసింగ్ పాయింట్‌ను మూసివేయడం ద్వారా ఇబ్బందిగా ఉన్నప్పటికి పోలీసులు రోడ్డు ప్రమాదాలను అరి కట్టడానికి క్రాసింగ్ పాయింటును మూసేశారు.

ఆటోవాలాలకు కౌన్సెలింగ్ ఇచ్చాం



వేగాన్ని అదుపులో ఉంచు కోవడం, లైసెన్సు లేకుండా వాహనాలు నడపకూడదని, మద్యం సేవించి ఆటో నడపవద్దని ఆటో డ్రైవర్లుకు కౌన్సిలింగ్ ఇచ్చాం. ప్రతి ఆటోపై ఎస్: నెంబరు ఆధారంగా ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా ఫోన్ చేయవచ్చు.

● వి.నాగమల్లేశ్వరరావు, ఎస్ఐ, మార్టూరు

ఆర్టీసీ బస్సు లారీ ఢీ
ఒకరు మృతి, మరొకరికి గాయాలు

బేస్తవారపేట: నంద్యాల-తోకపల్లె జాతీయ రహదారిలోని బేస్తవారపేట మండలం పూసలపాడు పంచాయతీ సమీపంలోని ఓంకారపురం గ్రామం వద్ద బుదవారం అర్ధరాత్రి పుట్టపర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ,లారీ ఢీకొట్టుకోవడంతో బస్సుడ్రైవర్ శ్రీనివాసులు కాళ్ళు విరిగి తలకు గాయాలైనాయి. ప్రయాణికురాలు కుమారికి గాయాలైనాయి. వీరిని కొమరోలు 108 లో ద్వారా కంభం వైద్యశాలకు తరలించి అనంతరం మెరుగైన చికిత్స కోసం బస్సు డ్రైవర్ శ్రీనివాసులును అనంతపురం తరలిస్తుండగా మృతిచెందాడు. దీంతో గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు మృతదేహాన్ని తరలించారు. ఎస్ఐ ఎ.శశికుమార్ కేసు నమోదు చేశారు.

బాధితురాలి కుటుంబ సభ్యులను విచారించిన డీఎస్పీ

కంభం: భార్యపై అనుమానంతో క్రికెట్‌బ్యాట్‌తో తలపగలగొట్టి వైద్యశాలలో చికిత్స పొందుతున్న సిరిగిరి రాజమణి కుటుంబ సభ్యులను, ఇరుగుపొరుగు వారిని మార్కాపురం డీఎస్పీ వెంకట రామాంజనేయులు గురువారం విచారించారు. బుధవారం ఓ ఇంట్లో పనిచేస్తున్న భార్య రాజమనిని భర్త వెంకటేశ్వర్లు క్రికెట్‌బ్యాట్‌తో తల పగలగొట్టి పరారైన విషయం విదితమే. దీంతో తీవ్రంగా గాయపడిన రాజమణిని మెరుగైన వైద్యంకోసం గుంటూరు తరలించారు. హెచ్.గూడెం, చింతల పాలెం గ్రామాలలో కుటుంబ సభ్యులను, గ్రామస్థులను విచారించారు. గుంటూరులో చికిత్సపొందుతున్న రాజమణిని కూడా విచారిస్తామని డియస్పీ తెలిపారు. డియస్పీ వెంట కంభం యస్.ఐ రామానాయక్ ఉన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

గిద్దలూరు: వైద్యం కోసం దాచి ఉంచిన డబ్బును మద్యానికి బానిసైన భర్త తీసుకెళ్లడంతో మనస్తాపం చెందిన కొమ్మునూరి మరియమ్మ గురువారం తెల్లవారుజామున తన ఇంట్లో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. ఈ సంఘటన మండలంలోని సంజీవరాయునిపేటలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఆమె వేసిన కేకలకు భర్త, ఇరుగుపొరుగు వారు లేచి గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై కె.మల్లికార్జున కేసు నమోదు చేశారు.

మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు

● 14 వాహనాలు స్వాధీనం


స్వాధీనం చేసుకున్న మోటారుసైకిళ్లను చూపుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు, ఇన్‌సెట్లో నిందితుడు నాగూర్

ఒంగోలు క్రైం : మోటారు సైకిళ్ళను మారుతాళాలు పెట్టి తీసి అపహరించిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి 14 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఒంగోలు డీఎస్పీ జి.శ్రీనివాసరావు గురువారం తాలూకా పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. పఠాన్ నాగూర్ మోటారు సైకిళ్ళు దొంగిలించడంలో దిట్ట. తాళం వేసి పార్కు చేసిన మోటారు సైకిళ్ళను మారుతాళంపెట్టి తీసి దానిపై పరారీ అవుతాడు. గుంటూరు జిల్లా చిలకలూరిపేట గుర్రాల చావడి వద్ద నివాసం ఉండే నాగూర్ టంగుటూరులోని చిన్నమ్మతోటలకు మకాం మార్చాడు. ఒంగోలు సింగరాయకొండ, టంగుటూరు, కావలి ప్రాంతాలలో 14 మోటారు సైకిళ్ళు దొంగిలించాడు. సబ్‌డివిజన్ క్రైం పార్టీ తాలూకా ఇన్‌స్పెక్టర్ గంగా వెంకటేశ్వర్లు, ఎస్సై దాసరి రాజారావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం నాగూర్‌ను పట్టుకొని విచారించింది. దాంతో నేరం అంగీకరించగా అరెస్టు చేసి మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా క్రైంపార్టీ టి.బాలాంజనేయులు, వై.చం ద్రశేఖర్, కానిస్టేబుల్స్ హరిబాబు, రాంబాబు, శివరాం, శివ, మౌలాలిలను అభినందించి రివార్డులు అందజేశారు.

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరు అరెస్టు

దర్శి : దర్శి పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇరువురు వ్యక్తులను దర్శి పోలీసులు బుధవారం రాత్రి అరెస్టు చేశారు. దర్శి ఎస్ఐ ఎం. సుబ్రమణ్యం ఆధ్వర్యంలో పోలీసులు పట్టణంలో గస్తీ తిరుగుతూ వాహనాల తనిఖీ చేస్తుండంగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న వ్యక్తులు పట్టుబడ్డారు. ఇరువురిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. పట్టణంలోని లాడ్జిలను తనిఖీ చేశారు. లాడ్జీలలో మద్యం సేవించడం, బెట్టింగులు పెట్టడం తదితర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఫిర్యాదు అందడంతో పోలీసులు లాడ్జిలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుబ్రమణ్యం మాట్లాడుతూ లాడ్జీలలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన వారిపై, లాడ్జి యాజమానులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రూములు తీసుకొనే వారు ఏ పనుల మీద వచ్చారో విచారించి ఆధార్‌కార్డు తీసుకొని వసతి కల్పించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పోలీసు శిక్షణా కేంద్రంలో వైఫై ఫ్రీ

● ఈనెల 16 నుంచి కానిస్టేబుళ్ళకు శిక్షణా తరగతులు


ఒంగోలు క్రైం: పోలీసుశిక్షా కేంద్రంను వైఫై ఫ్రీ క్యాంపస్‌గా తీర్చి దిద్దుతున్నట్లు పోలీసు శిక్షణ ఐజీ ఎన్.సంజయ్ తెలిపారు. గురువారం పోలీసు శిక్షణా కేంద్రంతోపాటు పోలీసు శిక్షణా కళాశాలను సందర్శించి అక్కడ వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు శిక్షణా కేంద్రంలో కంప్యూటర్ ల్యాబ్‌ను, కానిస్టేబుళ్ళకు కల్పించిన వసతులను ఆయన పరిశీలించారు. పోలీసులకు ఇ-లెర్నింగ్ కంప్యూటర్ లాబ్‌ను ఏర్పాటు చేశామని వివరించారు. పోలీసు కానిస్టేబుళ్ళకు అదునాతన సాంకేతిక పద్దతుల ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేశామన్నారు. నూతనంగా ఎంపికైన కానిస్టేబుళ్ళకు ఈనెల ఏడు నుంచి వారం రోజుల పాటు ఓరియంటేషన్ కార్యక్రమం జరుగుతుందని, పదహారు నుంచి శిక్షణా తరగతులు ప్రారంభమౌతాయని తెలిపారు. ముఖ్యంగా ఇండోర్ , అవుట్‌డోర్ శిక్షణకు అదికంగా ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన వివరించారు. ఆయన వెంట ఎస్పీ బి.సత్య ఏసుబాబు, అదనపు ఎస్పీ ఎబిటిఎస్ ఉదయరాణి, డిటిసిడిఎస్పీ వై.శ్రీనివాసరెడ్డి, ట్రాఫిక్ డిఎస్పీ జె.రామ్‌బాబు తదితరులు ఉన్నారు.

ఒంగోలు విచ్చేసిన డీజీపీ

రాష్ట్ర డీజీపీ నండూరి సాంబశివరావు గురువారం సాయంత్రం ఒంగోలు విచ్చేశారు. విష్ణుప్రియ కన్వెన్షన్‌హాలులో ఆయన బంధువులకు సంబంధించి జరిగే ఫంక్షన్‌లో పాల్గొనేందుకు కుటుంబ సభ్యులతో విచ్చేశారు. ఈ సందర్భంగా దారావారితోటలోని ఆయన స్వగృహంలో ఎస్పీ బి.సత్యఏసుబాబు, అదనపు ఎస్పీ ఎబిటిఎస్ ఉదయరాణి , తదితర పోలీసు అధికారులు డీజీపీకి సాదరంగా స్వాగతం పలికారు.

నేడు అభిమానులతో 'అన్నా' సమావేశం

గిద్దలూరు టౌన్ : పట్టణంలోని విఠా సుబ్బరత్నం కల్యాణ మండపం ఆవరణలో శుక్రవారం ఉదయం 10 గంటలకు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అభిమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామని మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కోటా నరసింహులు, అన్నా రాంబాబు కార్యాలయ ఇన్‌చార్జి షేక్ మస్తాన్‌వలి ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గం నుంచి అభిమాను లు హాజరుకావాలని కోరారు.



సాగుకు నోచుకోని భూమి


ఆశలు ఆ'వరి'

కరుణించని వరుణుడు
కంభం సబ్‌డివిజన్‌లో
కరువు ఛాయలు
సాగుపై సందేహాలు...
ప్రత్యామ్నాయ పంటలపై
రైతుల దృష్టి

కంభం: రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి. నీటి వనరులు ఆశించిన స్థాయిలో లేకపోవడం... వరుణుడు కరుణించకపోవడతో కంభం సబ్‌డివిజన్‌లోని రైతులు సాగుపై ఆసక్తి చూపటం లేదు. నల్లమల అడవుల్లో వర్షాలు లేకపోవడంతో కంభం చెరువుకు నేటికీ ఒక్క చుక్క కూడా నీరు చేరలేదు. దీంతో ఆయకట్టులో వరి సాగుకు స్వస్తిచెప్పి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపుతున్నారు. గత ఏడాది చెరువుకు నాలుగు అడుగులు నీరు రావడం, వచ్చిన నీరు అడుగంటి పోవడం, నల్లమల అడవుల్లో నుంచి ఇన్‌ఫ్లో లేకపోవడంతో వరి సాగుకు స్వస్తి చెప్పాల్సి వస్తుంది. నీటి వనరులు అందుబాటులో లేనందున వరి సాగు చేయవద్దని ఇరిగేషన్, వ్యవసాయాధికారులు సలహాలు ఇవ్వడంతో కంభం సబ్‌డివిజనల్‌లోని రైతులు ప్రత్యామ్నాయ పంటలైన సజ్జ, మొక్కజొన్న, జొన్న, రాగులు, కొర్రలు, వరిగ, పసుపు, మిర్చి సాగు చేస్తున్నారు. మూడేళ్లుగా రైతులు ఈ పంటల వైపే దృష్టిసారిస్తున్నారు. కాగా ఈ ఏడాది కంభం చెరువు పరిధిలోని 12 వేల ఎకరాల ఆయకట్టులో మెట్ట పంటలు పండే అవకాశాలు కన్పిస్తున్నాయి.

100 ఏళ్లలో చెరువు నిండింది 10 సార్లే

ఆసియా ఖండంలోనే అతిపెద్దదైన కంభం చెరువు వందేళ్లలో పూర్తిగా నిండింది 10 సార్లే. ఇరిగేషన్ అధికారులు కూడా అలాగే ధ్రువీకరిస్తున్నారు. శ్రీకృష్ణదేవరాయల సతీమణి వరదరాజమ్మ (శచీదేవి) సుమారు 500 ఏళ్లకు పూర్వం 25 వేల హెక్టార్ల విస్తీర్ణంలో చుట్టు కొండలే ఆనకట్టలుగా చెరువును నిర్మించారు. అయితే 100 సంవత్సరాలకు పూర్వం చెరువు ఎన్నిసార్లు నిండిందో తెలియదు గాని ఇరిగేషన్ అధికారులు 100 ఏళ్ల నుంచి తయారు చేసిన రికార్డుల ప్రకారం 1917,1948,1949, 1950, 1956, 1963, 1966, 1975, 1983, 1996 సంవత్సరాలలో మాత్రమే చెరువు పూర్తిగా నిండింది. 21 అడుగుల లోతు ఉన్న చెరువుకు 1996 తర్వాత ఇప్పటివరకు 5, 6 సార్లు మాత్రమే 15, 16 అడుగుల మేర నీరు చేరింది. 1996 తర్వాత 19 ఏళ్లు గడచినా చెరువు నిండలేదు. ఈ చెరువు కింది అధికారికంగా 12 వేలు, అనధికారికంగా 4 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. మరి ఈ ఏడాది డిసెంబర్‌లోగా నిండుతుందో లేదో చూడాలి.



చుక్కనీరు లేని కంభం చెరువు

వరుస దొంగతనాలతో బెంబేలు

బేస్తవారపేట: బేస్తవారపేటలో వరుస దొంగతనాలతో పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రివేళ పోలీసుల గస్తీ మరింత పెంచాలని ప్రజలు కోరుతున్నారు. మంగళవారం రాత్రి ఇస్లాంపేటలో షేక్ మాబువలి, కంటే ఖాశిం ఇంటిలోకి వెనుక తలుపులు పగలగొట్టి ఇంటిలోకి ప్రవేశించి 12 తులాల బంగారు ఆబరణాలు, రూ.25 వేల నగదు దోచుకెళ్లిన విషయం తెలిసిందే. అయితే రెండో రోజు బుధవారం పక్క వీధిలోని లలితాంబ గుడి సమీపంలో కాల్వ వసుంధర ఇంటిలోకి ప్రవేశించి రూ.5 వేలు అపహరించారు. ఆ సమయంలో శబ్ధం రావడంతో నిద్ర లో నుంచి లేచిన ఆమె కేకలు వేయడంతో ఇద్దరు దొంగలు పరారయ్యారని తెలిపారు.

రాత్ర పూట గస్తీ పెంచుతాం

ఎస్సై ఎ.శశికుమార్

రాత్రివేళ పోలీసుల గస్తీ మరింత పెంచి దొంగలను త్వరలోనే పట్టుకుంటాం. పట్టణంలోని ప్రజలు ఎవరైనా ఇంటికి తాళాలు వేసి ఊరు వెళితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు తెలిపాలి.





కొమరోలు, కంభం మండలం తురిమెళ్లలో టీకాలు వేస్తున్న ఏఎన్‌ఎంలు

ముమ్మరంగా టీకాల కార్యక్రమం

కొమరోలు: మండలంలో వైద్య ఆరోగ్యశాఖ చేపట్టిన రూబెల్లా టీకాల కార్యక్రమం రెండు రోజులుగా ముమ్మరంగా సాగుతున్నది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ప్రాథమిక వైద్యశాల సిబ్బంది టీకాలు వేస్తున్నారు. వైద్యాధికారిణి డాక్టర్ ఆశాలత పర్యవేక్షిస్తున్నారు.

కంభం మండలంలో...

మండలంలోని తురిమెళ్ల ఎంపీయూపీ పాఠశాలలో 1 నుంచి 7వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు మీజిల్ - రూబెల్లా టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం విమలకుమారి, ఆశా వర్కర్ వై.రమాదేవి, పాఠశాల హెచ్‌ఎం వి.ఎస్.వి.రామ్మోహన్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుకు దరఖాస్తు చేసుకోవాలి

కొమరోలు : ఉద్యానవన పంటలు వేసుకునే రైతులు ఉపాధి హామీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఏపీవో షారూన్ పుష్పారాణి తెలిపారు. మామిడి, జామ, రేగుపండ్ల సాగుపై ఆసక్తి గల రైతులకు ఎకరాకు రేగు 120, జామ 110, మామిడి 70 మొక్కలను రైతులకు అందిస్తారన్నారు. 5 ఎకరాలలోపు భూమి కలిగిన వారు అర్హులన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం, 1బీ అడంగల్, ఆధార్‌కార్డు జిరాక్స్‌లను తీసుకుని వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

18 నుంచి యోగా శిక్షణ

గిద్దలూరు టౌన్ : ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు ఆనందోత్సవం యోగా శిక్షణ కార్యక్రమాన్ని కాశీనాయన ఆశ్రమంలో నిర్వహించడం జరుగుతుందని శిక్షకులు పాలుగుళ్ళ పురుషోత్తంరెడ్డి, బి.ఎస్.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఆరోజు నుండి 5 వేల సెంటర్లకు పైగా యోగా శిక్షణను రవిశంకర్‌గురూజీ నిర్వహిస్తారని తెలిపారు. 18, 19 తేదీలలో సాయంత్రం 5.30 నుంచి 8.30 వరకు, 20న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. శిక్షణలో పాల్గొనేవారు 7వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు 9441932390, 9440320596 సంప్రదించాలని సూచించారు.

బేస్తవారపేట మండలంలో...

ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ మానవ గంగ ఆశ్రమంలో ధ్యానంపై నాలుగు రోజుల పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు యోగా టీచర్, సంఘసేవకుడు బి.ఎస్. నారాయణ రెడ్డి తెలిపారు. వివరాలకు 9441932390, 9603271605లో సంప్రదించాలని కోరారు.

రైల్వేస్టేషన్‌లో యాచకురాలి మృతి

కంభం: కంభం రైల్వేస్టేషన్‌లో ఓ యాచకురాలు మృతిచెందిన గురువారం



రాత్రి జరిగింది. పొదిలికి చెందిన లక్ష్మీదేవి(32) అనే యాచకురాలు గత కొద్దిరోజులుగా కంభం రైల్వేస్టేషన్‌లో యాచిస్తూ జీవిస్తోంది. రెండురోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె గురువారం రాత్రి ప్లాట్‌ఫారంపై మృతిచెందింది. ఎస్సై రామానాయక్ పరిశీలించి కేసును రైల్వే పోలీసులకు అప్పగించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

అర్థవీడు(బేస్తవారపేట): అర్థవీడు మండలంలోని లక్ష్మీపురం గ్రామం వద్ద గురువారం రాత్రి 9.30 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. మార్కాపురం పట్టణానికి చెందిన ఆటో మాగుటూరు నుంచి కంభం వైపు వస్తుండగా కంభం వైపు నుంచి మాగుటూరు వెళుతున్న మోటార్‌సైకిల్‌లు లక్ష్మీపురం గ్రామ సమీపంలో ఢీకొన్నాయి. మోటార్ సైకిల్‌పై ఉన్న సునీల్‌కుమార్, కొత్త యాకబ్, విప్పర్ల రామకృష్ణలకు గాయాలయ్యాయి. వారిని 108లో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



ట్రాన్స్‌ఫార్మరే ఇలా...

కంభం రైల్వేస్టేషన్ సమీపంలో అర్బన్ కాలనీకి వెళ్లే రహదారి పక్కన ఉన్న ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఇది. చుట్టూ దట్టంగా చిల్లచెట్లు పెరుగుతున్నాయి. కింది వైపున ఉన్న ఫీజు వైర్లు కూడా బయటకు వచ్చాయి. ఇక్కడ గడ్డిని తినేందుకు వచ్చే పశువులకు పొరపాటున వైర్లు తగిలితే మృతిచెందే ప్రమాదముంది. చిల్లచెట్లు విద్యుత్ తీగలకు తగిలినా విద్యుత్ అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. చుట్టూ దట్టంగా అల్లుకుంటున్న చెట్లను తొలగించాలని కోరుతున్నారు.

కంభం

ఆకాశాన్ని అంటిన పండ్ల ధరలు

కొమరోలు : నిత్యావసర సరుకుల నుంచి కూరగాయల వరకు ధరలు ఆకాశాన్ని అంటడంతో సామాన్యులకు వాటిని కొనాలంటే చుక్కలు కనపడుతున్నాయి. కూరగాయల ధరలు తగ్గక మునుపే పండ్ల ధరలు పెరిగాయి. నెలక్రితం వరకు సాధారణంగా ఉన్న ధరలు వారం రోజులుగా ఒక్కసారిగా పెరిగిపోవడంతో బెంబేలెత్తిపోతున్నారు. అరటిపండ్లు డజను ప్రస్తుతం రూ.40 నుంచి రూ.50లకు పెరిగాయి. నల్ల ద్రాక్ష కిలో రూ.60 నుంచి రూ.100లకు పెరగగా తెల్లద్రాక్ష రూ.60 నుంచి రూ.130లకు పెరిగాయి. కిలో ఆపిల్ రూ.180 ఉండగా దానిమ్మ రూ.60 నుంచి రూ.100లు పలుకుతున్నాయి.



సినిమాలు

గిద్దలూరు

కృష్ణ	- గౌతమ్‌నంద
శ్రీనివాస	- వాసుకి
వెంకటేశ్వర	- ఫిదా
నటరాజ్	- డిజె

చుక్కల భూములకు త్వరలో పరిష్కారం

◆ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్
◆ ప్రశాంతంగా మండల సర్వసభ్య సమావేశం

బల్లికురవ: ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న చుక్కల భూములు, ఈనాం భూముల సమస్యకు ప్రభుత్వం త్వరలో పరిష్కారం చూపుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గురువారం బల్లికురవ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ సారెద్దు పుల్లమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గృహ నిర్మాణం, వ్యవసాయ శాఖ ఐసీడీఎస్, పంచాయతీరాజ్, విద్యుత్, వెలుగు, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖలకు సంబంధించి మండల స్థాయి అధికారులతో సమీక్ష జరిగింది. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి దేవుని మాన్యాలు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు రికార్డులలో హక్కు లేకుండా చుక్కలు ఉన్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల ఎమ్మెల్యేల సమావేశంలో చుక్కల భూములు సాగు చేస్తున్న రైతులకే ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. అద్దంకి నియోజకవర్గానికి ఇప్పటికే 4 వేల గృహాలు, 3 వేల పింఛన్లు మంజూరు చేయించామని, ఇంకా అర్హులు ఉంటే వారికి న్యాయం జరిగేలా చేస్తామన్నారు. బల్లికురవ, సంతమాగులూరు, నక్కబొక్కలపాడు నుంచి కొమ్మాలపాడు వరకు డబుల్ రోడ్డుకు రూ.52 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. ఇప్పటికే మండలానికి అర్‌డీఎఫ్ ముఖ్యమంత్రి నిధులు రూ.10 కోట్లు తెచ్చామని త్వరలో అన్ని గ్రామాలకు నిధులు తెచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు యర్రా శాంత, ఎంపీపీ పుల్లమ్మ, వైఎస్ ఎంపీపీ బుల్లెమ్మబాయ్, పీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ చిట్టిపోతు మస్తానయ్య, ఎంపీడీవో శ్యామ్‌ప్రసాద్, తహసీల్దార్ సుధాకర్, సీడీపీవో విజయలక్ష్మి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల వివరాలు అడుగుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రశాంతంగా మండల సమావేశం

బల్లికురవ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసింది. ఎమ్మెల్సీ బలరాం, ఎమ్మెల్యే రవికుమార్ ఇద్దరూ హాజరైతే ఏమి జరుగుతుందోనని అధికారులు ఉత్కంఠతో ఎదురు చూశారు. కానీ, ఎమ్మెల్యే గొట్టిపాటి ఒక్కరే హాజరు కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అద్దంకి సీఐ హైమారావు, ఎస్సై అనూక్, మరో ఐదుగురు ఎస్సైలు, 100 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

మాజీ సర్పంచ్, శతాధిక వృద్ధుడి మృతి

అద్దంకి: మండలంలోని గోవాడకు చెంది న మాజీ సర్పంచ్, శతాధిక వృద్ధుడు పుట్టా రాములు(100) బుధవారం రాత్రి మృతిచెం దగా గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. రాములు 1964 నుంచి 70 వరకు చిన్న కొత్తపల్లి సర్పంచ్‌గా పనిచేశారు అప్పట్లో గోవాడ కూడా చిన్నకొత్తపల్లి పంచాయతీ పరిధిలో ఉండేది. అనంతరం 1992లో గోవాడ సొసైటీ అధ్యక్షుడిగా పనిచేశారు. వీటన్నింటికి మించి పొలాల సర్వే, పెద్ద మనుషుల పంచాయితీలలో రాములుకు ప్రత్యేక గుర్తింపు ఉంది. రాములుకు భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. సీపీఐ సీనియర్ నాయకుడు మానం వెంకట నారాయణ సందర్శించి నివాళులర్పించారు.

దీపం కనెక్షన్ల పంపిణీ

బల్లికురవ: మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామ పంచాయతీ పరిధిలోని 50 మందికి గురువారం ఆ గ్రామ సర్పంచ్ అమర్నేని అంజనాదేవి ఉచితంగా గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వారికి సబ్సిడీపై రూ.1000లకే దీపం కనెక్షన్లను అందజేస్తుండగా లబ్ధిదారులు కట్టాల్సిన నగదును సర్పంచ్ సొంతగా చెల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిట్టిపోతు బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

దశదిన కర్మకు హాజరైన గొట్టిపాటి

సంతమాగులూరు: మండలంలోని కామేపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియ ర్ నాయకుడు గుండపునేని ఆంజనేయులు (బుల్లా) తల్లి గుండపునేని రత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం కామేపల్లిలో జరిగిన దశదిన కర్మ జరిగింది. ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పాల్గొని రత్తమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, ఓరుగంటి కోటిరెడ్డి, చింతా రామారావు, ఏలూరి శ్రీనివాసరావు, అడవి శ్రీను, తేలప్రోలు వెంకట్రావు, చేవూరి వాసిరెడ్డి, కారసాని శివశంకర్‌రెడ్డి, కారసాని చిన్నోడు, చింతా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నగర వనంను నమూనాగా తీర్చిదిద్దుతాం

అటవీ శాఖ అధికారి సూర్యనారాయణ

చీరాల : చీరాల మండలం వాడరేవు పరిధిలో కీర్తివారిపాలెం సమీపంలో అటవీ శాఖ భూములలో ఉన్న నగర వనంను మిగతా వాటికి నమూనాగా తీర్చిదిద్దుతామని నెల్లూర్లు, ప్రకాశం, గుంటూరు జిల్లాల ముఖ్య అటవీ అధికారి సూర్యనారాయణ అన్నారు. వాడరేవు రోడ్డులోని నగరవనంను గురువారం జిల్లా స్థాయి అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరవనం మరింత అభివృద్ధి పరిచేందుకు రూ.39 లక్షలు మంజూరయ్యాయన్నారు. వీటితో రన్నింగ్ ట్రాక్, బోట్ క్లబ్, యోగా సెంటర్ తదితర నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయా పనులకు సంబంధించి టెండర్లు పిలిచి పారదర్శకంగా పనులు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్‌లో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. నిర్మాణాలు పూర్తయ్యాక ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో సి.హెచ్.నాగభూషణం, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి.శ్రీకాంత్‌రెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి.బాలాజీనాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె.రమేష్, ఏఎస్ఎస్ చైర్‌పర్సన్ సి.హెచ్.వేణుగోపాల్ పాల్గొన్నారు.



నగరవనంను పరిశీలిస్తున్న అటవీ అధికారుల బృందం

నిర్లక్ష్య వైఖరి మార్చుకోకుంటే చర్యలు తప్పవు

అద్దంకి డిపో అధికారులపై ఆర్ఎం ఆదాం సాహెబ్ ఆగ్రహం

అద్దంకిటౌన్ : అద్దంకి డిపోలో ఎవరూ బాధ్యతగా పనిచేయడం లేదు...ఏదో వస్తున్నారు...పోతున్నారు... నిర్లక్ష్య వైఖరి మార్చుకోకుంటే చర్యలు తప్పవని ఒంగోలు రీజనల్ మేనేజర్ ఆదాం సాహెబ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం బస్టాండ్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపో అధికారులతో సమావేశం నిర్వహించారు. మే నెలలో ప్రచారం కోసం పంపించిన కరపత్రాలను ప్రయాణికులకు పంపిణీ చేయకుండా అక్కడే కట్టలుగా ఉంచటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత నిర్లక్ష్యంగా పని చేస్తున్నారో తెలుస్తుందని పద్ధతి మార్చుకోకుంటే చర్యలు తప్పవన్నారు. కనీసం బస్సులు బయలు దేరే సమయం బోర్డులు కూడా పెట్టలేని విధంగా ఉద్యోగాలు చేస్తున్నారా అన్ని ప్రశ్నించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎం ఆదాం సాహెబ్

అద్దంకి-పొదిలికి 4 ఎక్స్‌ప్రెస్ బస్సులు

అద్దంకి నుంచి పొదిలి రూట్‌లో నాలుగు స్టాప్‌లతో 4 ఎక్స్‌ప్రెస్ బస్సులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్ఎం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రయణికులు సమస్యలను విన్నవించారు. పమిడిపాడుకు రాత్రి 9 గంటలకు బస్సు ఏర్పాటు చేయాలని, ఒంగోలుకు సాయంత్రం 7.20కి బస్సు సర్వీసు నడపాలని కోరారు. ధర్మవరానికి సాయంత్రం సమయంలో స్టూడెంట్ బస్సు ఏర్పాటు చేయాలని కోరా రు. ఆర్ఎం మాట్లాడుతూ విజయవాడకు ఉదయం 5 గంటల సమయంలో బస్సు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

7 వేల దివ్యాంగులకు పాస్‌లు

జిల్లాలో 35 వేల మంది దివ్యాంగులు ఉన్నారని వారి ఇప్పటి వరకు 7 వేల మందికి రాయితీ బస్సు పాస్‌లు ఇవ్వడం జరిగిందని ఆర్ఎం తెలిపారు. మిగిలిన వారిని ఇంటింటికి సర్వే చేసి అందేలా కృషి చేస్తామన్నారు. ఉద్యోగులకు సిల్వర్ కార్డు పేరుతో 20 రోజుల చార్జికి నెలరోజులు ప్రయాణించేలా రాయితీ పాస్‌లను అందజేస్తున్నామన్నారు. లింక్ టిక్కెట్‌కు సంబంధించి ప్రస్తుతం 50 కిలోమీటర్లు పెంచడం జరిగిందని దీని ద్వారా ప్రయాణికుడికి రూ.12 ఆదా అవుతుందన్నారు. త్వరలో బస్టాండ్‌లో సామాన్లు భద్రపరుచుకునే వసతిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం డిపో ఆవరణలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రామ్‌మోహనరావు, అసిస్టెంట్ మేనేజర్ రమణమ్మ, టీఐ టూ ఫణికుమార్ ఉన్నారు.

నూర్ బాషా, దూదేకులు మైనార్టీలే

ముస్లిం మైనార్టీ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ షేక్ మహ్మద్ వజీర్

అద్దంకి టౌన్: నూర్ బాషా, దూదేకులు కూడా మైనార్టీల కిందకే వస్తారని ప్రభుత్వం అందిస్తున్న సంక్షే మ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముస్లిం మైనార్టీ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ షేక్ మహ్మద్ వజీర్ అన్నారు. గురువారం భవాని సెంటర్‌లోని బ్రహ్మంగారి గుడి ఆవరణలో నూర్ బాషా, దూదేకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వజీర్ మాట్లాడుతూ దుల్హాన్ పథకాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలన్నారు. మైనార్టీలలో ఉన్నత చదువు ల కోసం విదేశాలకు వెళ్లి వారికి 10 లక్షల వరకు రుణం ఇస్తుందన్నారు. అలాగే బ్యాంకు ద్వారా మరో 5 లక్షల వరకు పొందవచ్చని తెలిపారు. సివి ల్, లా చదవాలనుకునే ఉచిత విద్య తో పాటు స్టైఫండ్ అందజేస్తున్నట్లు చెప్పారు. అలాగే స్కాల్‌ర్ షిప్‌లు అందజేస్తుందన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తుందన్నారు. ఆటో రిక్షాలు, కార్లకు రూ.3.5 లక్షల వరకు సబ్సిడీ రుణాలను అందజేస్తుందని వివరించారు. అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖా స్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమాలలో నూర్ బాషా సంక్షేమసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎస్.కె.ఖాశీంవలి, గుంటూ రు జిల్లా యువజన అధ్యక్షుడు ఎస్.కె.ఆదాం షఫీ, అద్దంకి నియోజకవర్గ నాయకులు ఎస్.కె. ఖాశీం, కొటికలపూడి శ్రీను, పట్టణ అధ్యక్షుడు ఎస్.కె.సైదులు, అహ్మద్ వలి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వజీర్

తల్లిపాలు అమృతంతో సమానం

చీరాల : బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమని వైద్య నిపుణురాలు డాక్టర్ పి.శ్రీదేవి అన్నారు. చీరాల ఇన్నర్‌వీల్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో గురువారం స్థానిక వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ సీ.హెచ్.రమణమ్మ అధ్యక్షతన అవగాహనాసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ యువతులకు వివాహానికి ముందు, వివాహానికి తరువాత శరీరతత్వంలో వచ్చే మార్పులు, మాతృత్వం, తల్లిపాల ఆవశ్యకత, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల వివరించారు. ప్రధానంగా మహిళలలో వచ్చే బ్రెస్ట్ క్యాన్సర్‌కు సంబంధించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు వి.ఝాన్సీ, క్లబ్ సభ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వీడని అతిథి

- క్వార్టర్స్ ఖాళీ చేయని డీఎస్పీ శ్రీహరి బాబు
- గెస్ట్ హౌస్‌లో ఉంటున్న ప్రస్తుత డీఎస్పీ

మార్కాపురం: మార్కాపురం డీఎస్పీగా గతంలో పనిచేస్తూ పలు ఆరోపణలపై ఇక్కడ నుంచి అమరావతికి అటాచ్ అయిన శ్రీహరిబాబు ఇప్పటికీ మార్కాపురంలోని క్వార్టర్స్‌ను వినియోగించుకోవటం విమర్శలకు తావిస్తుంది. సివిల్ పంచాయితీలో తల దూర్చిన శ్రీహరిబాబు ఉదంతాన్ని మార్చి 17న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చింది. తుపాకి కొసన ఖాకీ తీర్పు శీర్షికతో ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనంతో పోలీసు శాఖ కదిలింది. ఈ పరిణామాలతో డీఎస్పీ శ్రీహరిబాబును వెంటనే అమరావతిలోని శాసనసభ విధులకు కేటాయిస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఆ తరువాత ఒక్కొక్కటిగా వెలుగుచూసిన పలు ఆరోపణలపై విచారణ జరిపిన తరువాత ఆయనను డీజీపీ వద్ద రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. కొద్ది రోజుల తరువాత మార్కాపురం డీఎస్పీగా మాసుంబాషను అటాచ్‌మెంట్ పేరుతో నియమించారు. ఆయనను కూడా బదిలీ చేసి ప్రస్తుతం ఎన్వీ. రామాంజనేయులు డీఎస్పీగా నియమితులై కొనసాగుతున్నారు. ఇదంతా గత నాలుగు నెలలుగా మార్కాపురంలో నెలకొన్న పరిస్థితులు.

ఈ నాలుగు నెలలుగా అప్పటి డీఎస్పీ శ్రీహరిబాబు ఉపయోగించుకుంటున్న క్వార్టర్స్‌ను ఖాళీ చేయలేదు. మాసుం బాష ఇక్కడ పనిచేసిన సమయంలోను, ఇప్పటి డీఎస్పీ రామాంజనేయులు కూడా సబ్ డివిజన్ పోలీసు కార్యాలయంలోని గెస్ట్ హౌస్‌ను వినియోగించుకుంటున్నారు. నిబంధనల ప్రకారం ఇక్కడ నియమితులైన డీఎస్పీ ఆ క్వార్టర్స్‌ను వినియోగించుకోవాల్సి ఉంది. అయితే, తోటి అధికారిగా ఆయనను ప్రశ్నించలేక ఉన్న వసతుల్లోనే సర్దుకుపోతూ ఇప్పటి డీఎస్పీ గెస్ట్ హౌస్‌ను వినియోగించుకుంటున్నారు. డీఎస్పీ శ్రీహరిబాబు ప్రస్తుతం అమరావతిలో విధులకు హాజరవుతూ ఇక్కడకు వారంలో ఒకటి లేదా రెండు రోజులు వచ్చి వెళ్తున్నారని తెలిసింది. కుటుంబసభ్యులు క్వార్టర్స్‌లో ఉండటంతో వారి సేవలకు కొందరు హోంగార్డులను కూడా వినియోగించుకుంటున్నట్లు సమాచారం. రోజువారీ డ్యూటీలుగా కొన్ని పనుల నిమిత్తం హోంగార్డులను వినియోగిస్తున్నట్లు తెలిసింది. ఎంతలేదన్నా మాజీ బాస్ కాబట్టి సర్దుకుపోతున్న హోంగార్డులు వారి పనుల్లో ఉండిపోతున్నారు. అయితే, ఆరోపణలపై వెళ్ళిన ఆయన క్వార్టర్స్‌లో ఉండటం ప్రస్తుతం రెగ్యులర్‌గా పని చేస్తున్న డీఎస్పీ గెస్ట్ హౌస్‌లో ఉండటాన్ని ఆశాఖలోని ఉద్యోగులే తప్పుపడుతున్నారు.

కమ్మనైన అమ్మపాలు

ఏటా తల్లిపాల వారోత్సవాలు



ఎర్రగొండపాలెం రూరల్: కంటేనే అమ్మ అని అంటే ఎలా?.. కడుపు తీపిలేని అమ్మ బొమ్మేకదా రాతిబొమ్మే కదా? అని ఓ సినిమాలో కవి రాసినపాట. అమ్మను మించి దైవమున్నదా అని మరో కవి పాట రూపంలో అమ్మ గురించి వివరించిన తీరు. ఎవరు రాయగలరూ.. అమ్మ అను మాటకన్న కమ్మని కావ్యం.. అని మరోకవి అమ్మగురించి రాసిన మాటలు. ఇంతటి దైవసమానురాలైన తల్లి తన పాలకున్న విలువను మరిచిపోవటాన్ని, ఇప్పుడు తల్లిపాల ప్రాముఖ్యతను వారికి వివరించాల్సిన పరిస్థితులు దాపురించటం కడుశోచనీయం.

మాతృత్వం అనేది దేవుడు మహిళలకు ఇచ్చిన వరంగా భావిస్తారు. కాని ఇప్పుడు తల్లిగా మారేందుకు వివిధ మార్గాలను అన్వేశిస్తూ పెరిగిన సైన్స్ విజ్ఞానంతో కృత్రిమ గర్భదారణ, అద్దెకు గర్భాలు ఇలా ప్రపంచ పోకడలు మారిపోతున్నాయి. ఇందులో భాగంగానే తల్లి పాలు పిల్లలకు ఇచ్చినందువల్ల సహజ సౌందర్యం దెబ్బతింటున్నదనే కారణం, జన్మనిచ్చి పిల్లలను కనటం ద్వారా ఒంటిపై మడతలు పడతాయనే కారణాలతో పిల్లలకు పాలిచ్చేందుకు కూడా ఇష్టపడని పరిస్థితులు వచ్చాయి. డబ్బాపాలు, చుక్కల మందులు ఇలా రకరకాల వాటితో పిల్లలను పెంచేందుకు తల్లులు ప్రయతిస్తున్నారు. గతంలో ప్రకృతి ఔషధాలతో తయారుచేసిన ఉగ్గుపాలతో పిల్లలను పెంచిన రోజుల్లో ఉన్న పటుత్వం పిల్లల్లో ఇప్పుడు కనిపించటం లేదు. ఇందుకు కారణం తల్లిపాలు లేకపోవటమే అని వైద్యులు చెబుతూ చివరకు ప్రతిఏటా ప్రభుత్వం తల్లిపాల వారోత్సవాలు అని నిధులు ఖర్చుచేస్తూ ప్రచారం ద్వారా తల్లిపాలకున్న ప్రాముఖ్యతను తల్లులకు వివరిస్తున్నారు. ఈనెల 1 నుంచి 8వరకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుంది. తల్లిపాలు ఔషధమని అవే పిల్లలకు శ్రీరామ రక్ష అని వైద్యులు వివరిస్తున్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవన విధానంతోపాటు ఉద్యోగం, సౌందర్య పరిరక్షణ కారణాలతో పిల్లలకు పాలు ఇవ్వటం మరవవద్దని చెబుతున్నారు.

తగ్గుతున్న తల్లిపాలు

పుట్టిన గంటలోగా తల్లిపాలు తాగించటం, ఆరునెలల వరకు తల్లిపాలు మాత్రమే పిల్లలకు పట్టించటం ద్వారా శిశుమరణాలు తగ్గించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. వివిధ సంస్థలు నిర్వహించిన సర్వేల్లో పుట్టిన గంటలో బిడ్డకు తల్లిపాలు పట్టిస్తున్న వారి సంఖ్య 2005-06లో 24శాతం ఉండగా, 2016 నాటికి ఇది 80 శాతానికి పెంచగలిగినట్లు చెబుతున్నారు. తల్లిపాల వారోత్సవాల ద్వారా వారిలో చైతన్యం నింపి వంద శాతం మహిళలు పిల్లలకు ముర్రుపాలు పట్టించేలా చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం.

ముర్రుపాలు రక్షణ కవచం

పుట్టిన గంటలోగా బిడ్డకు తల్లిపాలు తాగించాలి. ఇవే ముర్రుపాలు. ఆ పాలల్లో బిడ్డకు కావాల్సిన అన్ని పోషకాలతోపాటు వ్యాధి నిరోధక శక్తిని పెంచే గుణం ఈ పాలలో ఉంది. చక్కటి పోషణ, బుద్ధి కుశలత, ప్రాణాంతకమైన జబ్బుల నుంచి రక్షణ, వెలకట్టలేని తల్లిపిల్లల అనుబంధం, వివిధ దీర్ఘకాలిక వ్యాధుల నుంచి పిల్లలకు శాశ్వత రక్షణ లభిస్తుంది. రొమ్ము కాన్సర్, అండాశయ కాన్సర్, రక్తహీనత, పిల్లలకు దరిచేరనీయకుండా ఈ పాలు కాపడతాయి. ఊబకాయానికి కూడా దూరమవుతారు. ఆరోగ్యవంతమైన సమాజానికి తల్లిపాలు ఉపయోగపడతాయనేది నమ్మి తీరాలని వైద్యులు చెబుతున్నారు.

'పానీ'పట్టు యుద్ధం

ట్యాంకర్ల వద్ద బారులు తీరుతున్న జనం



ట్యాంకరు వద్ద బారులు తీరిన బిందెలు

మార్కాపురం: పట్టణంలో తాగునీటి సమస్య రోజురోజుకు అధికమవుతున్నది. సాగర్ నీరు అడుగంటి పోవడంతో పంపింగ్ చేస్తున్న రెండు మోటార్లలో ఒక దాని ద్వారానే ప్రస్తుతం పట్టణంలోని ఓవర్ హెడ్ ట్యాంకులకు నీరు నింపుతున్నారు. వీటిని ట్యాంకర్ల ద్వారా అన్ని వార్డులకు సరఫరా చేస్తున్నారు. ఈక్రమంలో వార్డుల్లోకి నీటి ట్యాంకరు రాగానే బిందెలు బారులు తీ రుతున్నాయి. ట్యాంకరు నీరు అయిపోతుందనే ఆందోళనతో మహిళలు పోటీపడి నీరు పట్టుకుంటున్న సమయంలో దాదాపు యుద్ధ వాతావరణం కనిపిస్తున్నది. పట్టణంలో ఎన్నడూ లేనంతగా నీటి కోసం ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటివరకు సరఫరా చేస్తున్న ట్యాంకర్లతో పాటు అదనంగా దాదాపు 500 ట్రిప్పులు నీటి సరఫరా కోసం ఏర్పాటుచేశామని పాలక వర్గం ప్రకటించింది. డెడ్ స్టోరేజీలో ఉన్న సాగర్ నీరు కూడా అయిపోయిన తరువాత ప్రత్యామ్నాయ మార్గాల కోసం చూస్తున్నామని, అప్పటివరకు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని మున్సిపల్ పాలక వర్గం విన్నవిస్తున్నది. కొత్త బోర్లు తవ్వే పరిస్థితులు లేకపోవటం, నీరు వచ్చే బోర్లు అద్దెకు ఇచ్చే వారు కనిపించకపోవటంతో మొత్తం మీద నీటి సరఫరా పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

ప్రైవేటు స్కూలు టీచర్లకు రాష్ట్ర స్థాయి అవార్డులు

ఒంగోలు విద్య: ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయి అవార్డులు ప్రదానం చేయాలని ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్సు మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (అపుస్మా) నిర్ణయించిందని ఆ సంఘం అనుబంధ సంస్థ ప్రకాశం రికగ్నైజ్డ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ప్రస్మా) జిల్లా కన్వీనర్ బొడ్డు హనుమంతరావు తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక వీఎన్‌జీ హైస్కూలులో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. సెప్టెంబరు 25న కర్నూలులో జరిగే అపుస్మా ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుల అవార్డు ఫంక్షన్‌లో ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి అవార్డులు ప్రదానం చేస్తారు. ప్రతి ప్రైవేటు పాఠశాలలో బీఈడీ/డీఈడీ విద్యార్హతలతో 9 సంవత్సరాలు పనిచేసిన ఉపాధ్యాయులలో ఒకరిని ఎంపిక చేసి ఈనెల 10నాటికి తమ దరఖాస్తులను అవార్డుల కమిటీ జిల్లా కన్వీనర్ హనుమంతరావుకు పంపించాలని తెలిపారు. అవార్డు కోసం దరఖాస్తు చేసుకొనే పాఠశాలలు 2017-18 సంవత్సరానికి ప్రస్మా సభ్యత్వ రుసుం చెల్లించి ఉండాలి. అదేవిధంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు చెల్లించవలసిన రుసుంను కూడా దరఖాస్తుతో పాటు చెల్లించాలని తెలిపారు. ఈ అవార్డులకు సంబంధించి ఇతర వివరాలకు 9000845433, 9440847815 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

సమావేశంలో ప్రస్మా జిల్లా కార్యదర్శి వీఎన్‌జీ మాధవరావు, ఒంగోలు యూనిట్ అధ్యక్షులు కె.శ్రీనివాస్‌చౌదరి, స్టేట్ ఈసీ మెంబర్ రవిరాజ్, ఒంగోలు యూనిట్ కార్యదర్శి నలంద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యతను పెంపొందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో మురళి

పెద్ద దోర్నాల: గిరిజన యువతకు వృత్తి నైపుణ్యతను పెంపొందించాలని ఐటీడీఏ పీవో జేవీ.మురళి అన్నారు. స్థానిక ఏకలవ్య గురుకుల బాలికల పాఠశాలలో ఉపాధితో కూడిన వృత్తి నైపుణ్యతను గిరిజన యువతకు శిక్షణ ఇచ్చేందుకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. వైటీసీ ప్రాజెక్టు మేనేజర్ విన్సెంట్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఐటీడీఏ అధికారి మురళి మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్, ఐకేపీ, న్యాప్కాన్, వైటీసీ సిబ్బందితో గుంటూరు, కర్నూలు, ప్రకాశం జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతకు కంప్యూటర్ అసిస్టెంట్, నర్సింగ్ అసిస్టెంట్, ఆయుర్వేదిక్, యోగా, పంచకర్మ, కొబ్బరి పీచుతో ఎరువుల తయారీ వంటి అంశాలలో రెండు మూడు నెలలు శిక్షణ ఇ వ్వనున్నట్లు ఆయన తెలిపారు. సున్నిపెంట, ఎర్రగొండపాలెంలో 250 మంది యువతకు శిక్షణ ఇచ్చిన అనంతరం సంబంధిత విభాగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మూడు జిల్లాలకు చెందిన వైటీసీ సభ్యులు, ఉపాధ్యాయులు, వైటీసీ కోఆర్డినేటర్ సతీష్, ఎన్ఆర్ఈజీఎస్ పీఎం పవన్‌కుమార్, న్యాప్కాన్ కో ఆర్డినేటర్ విజయసింహ, ఏపీవో లాల్ అహమ్మద్, గిరిజన నాయకులు చెవుల అంజయ్య, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

పొదుపు సంఘాల మహిళల ధర్నా

ఒంగోలు నగరం: స్థానిక వెలుగు టీటీడీసీ ఆవరణలో గురువా రం పొదుపు సంఘాల మహిళలు ధర్నా నిర్వహించారు. వెలుగు శిక్షణ కేంద్రంలో కాపు కార్పొరేషన్, బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయాలకు స్థలాన్ని కేటాయించేందుకు రెవిన్యూ అధికారులు బుధవారం పరిశీలనకు వచ్చారు. ఈ నేపథ్యంలో మహిళలకు వివిధ ర కాలైన శిక్షణలు జరిగే టీటీడీసీ ఆవరణంలో ఇతర శాఖలకు స్థలాలు కేటాయించరాదంటూ పొదుపు సంఘాల మహిళలు ధర్నా నిర్వహించారు. గురువారం ఉదయం జిల్లా మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశానికి జిల్లాలోని అన్ని మండల సమైఖ్యల కార్యవర్గ స భ్యులు హాజరయ్యారు. టీటీడీసీ ఆవరణలో ఇతర శాఖలకు స్థలాలు కేటాయిస్తున్నారనే విషయం తెలుసుకుని సమావేశాన్ని బహిష్కరించి, ధర్నాకు పూనుకున్నారు. జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో ఈ ఆందోళన జరిగింది. దీంతో సమావేశం వాయిదాపడింది. మహిళలకు, వివిధ రకాలైన శిక్షణలు నిర్వహించే ఈ ఆవరణంలో ఇతర శాఖలకు స్థలాలు కేటాయించడం వలన మహిళలకు రక్షణ లేకుండా పోతుందని సమాఖ్య అధ్యక్షురాలు ఈ శ్వరమ్మ అన్నారు. ఇతర శాఖలకు ఈ ప్రాంతంలో స్థలాన్ని కేటాయించడాన్ని విరమించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం మహిళలు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ మురళీకి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య ప్రతినిధు లు శారద, మనోహరమ్మ, రసూల్‌బి, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న పొదుపు సంఘాల మహిళలు

వీడని అతిథి

● క్వార్టర్స్ ఖాళీ చేయని డీఎస్పీ శ్రీహరి బాబు
● గెస్ట్ హౌస్‌లో ఉంటున్న ప్రస్తుత డీఎస్పీ

మార్కాపురం: మార్కాపురం డీఎస్పీగా గతంలో పనిచేస్తూ పలు ఆరోపణలపై ఇక్కడ నుంచి అమరావతికి అటాచ్ అయిన శ్రీహరిబాబు ఇప్పటికీ మార్కాపురంలోని క్వార్టర్స్‌ను వినియోగించుకోవటం విమర్శలకు తావిస్తుంది. సివిల్ పంచాయితీలో తల దూర్చిన శ్రీహరిబాబు ఉదంతాన్ని మార్చి 17న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చింది. తుపాకి కొనన ఖాకీ తీర్పు శీర్షికతో ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనంతో పోలీసు శాఖ కదిలింది. ఈ పరిణామాలతో డీఎస్పీ శ్రీహరిబాబును వెంటనే అమరావతిలోని శాసనసభ విధులకు కేటాయిస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఆ తరువాత ఒక్కొక్కటిగా వెలుగుచూసిన పలు ఆరోపణలపై విచారణ జరిపిన తరువాత ఆయనను డీజీపీ వద్ద రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. కొద్ది రోజుల తరువాత మార్కాపురం డీఎస్పీగా మాసుంబాషను అటాచ్‌మెంట్ పేరుతో నియమించారు. ఆయన ను కూడా బదిలీ చేసి ప్రస్తుతం ఎస్పీ. రామాంజనేయులు డీఎస్పీగా నియమితులై కొనసాగుతున్నారు. ఇదంతా గత నాలుగు నెలలుగా మార్కాపురంలో నెలకొన్న పరిస్థితులు.

ఈ నాలుగు నెలలుగా అప్పటి డీఎస్పీ శ్రీహరిబాబు ఉపయోగించుకుంటున్న క్వార్టర్స్‌ను ఖాళీ చేయలేదు. మాసుం బాష ఇక్కడ పనిచేసిన సమయంలోను, ఇప్పటి డీఎస్పీ రామాంజనేయులు కూడా సబ్ డివిజన్ పోలీసు కార్యాలయంలోని గెస్ట్ హౌస్‌ను వినియోగించుకుంటున్నారు. నిబంధనల ప్రకారం ఇక్కడ నియమితులైన డీఎస్పీ ఆ క్వార్టర్స్‌ను వినియోగించుకోవాల్సి ఉంది. అయితే, తోటి అధికారిగా ఆయనను ప్రశ్నించలేక ఉన్న వసతుల్లోనే సర్దుకుపోతూ ఇప్పటి డీఎస్పీ గెస్ట్ హౌస్‌ను వినియోగించుకుంటున్నారు. డీఎస్పీ శ్రీహరిబాబు ప్రస్తుతం అమరావతిలో విధులకు హాజరవుతూ ఇక్కడకు వారంలో ఒకటి లేదా రెండు రోజులు వచ్చి వెళ్తున్నారని తెలిసింది. కుటుంబసభ్యులు క్వార్టర్స్‌లో ఉండటంతో వారి సేవలకు కొందరు హోంగార్డులను కూడా వినియోగించుకుంటున్నట్లు సమాచారం. రోజువారీ డ్యూటీలుగా కొన్ని పనుల నిమిత్తం హోంగార్డులను వినియోగిస్తున్నట్లు తెలిసింది. ఎంతలేదన్నా మాజీ బాస్ కాబట్టి సర్దుకుపోతున్న హోంగార్డులు వారి పనుల్లో ఉండిపోతున్నారు. అయితే, ఆరోపణలపై వెళ్ళిన ఆయన క్వార్టర్స్‌లో ఉండటం ప్రస్తుతం రెగ్యులర్‌గా పనిచేస్తున్న డీఎస్పీ గెస్ట్ హౌస్‌లో ఉండటాన్ని ఆశాఖలోని ఉద్యోగులే తప్పుపడుతున్నారు.

కమ్మనైన అమ్మపాలు

ఏటా తల్లిపాల వారోత్సవాలు



ఎర్రగొండపాలెం రూరల్: కంటేనే అమ్మ అని అంటే ఎలా?.. కడుపు తీపిలేని అమ్మ బొమ్మేకదా రాతిబొమ్మే కదా? అని ఓ సినిమాలో కవి రాసినపాట. అమ్మను మించి దైవమున్నదా అని మరో కవి పాట రూపంలో అమ్మ గురించి వివరించిన తీరు. ఎవరు రాయగలరూ.. అమ్మ అను మాటకన్న కమ్మని కావ్యం.. అని మరోకవి అమ్మగురించి రాసిన మాటలు. ఇంతటి దైవసమానురాలైన తల్లి తన పాలకున్న విలువను మరిచిపోవటాన్ని, ఇప్పుడు తల్లిపాల ప్రాముఖ్యతను వారికి వివరించాల్సిన పరిస్థితులు దాపురించటం కడుశోచనీయం.

మాతృత్వం అనేది దేవుడు మహిళలకు ఇచ్చిన వరంగా భావిస్తారు. కాని ఇప్పుడు తల్లిగా మారేందుకు వివిధ మార్గాలను అన్వేషిస్తూ పెరిగిన సైన్స్ విజ్ఞానంతో కృత్రిమ గర్భ దారణ, అద్దెకు గర్భాలు ఇలా ప్రపంచ పోకడలు మారిపోతున్నాయి. ఇందులో భాగంగానే తల్లి పాలు పిల్లలకు ఇచ్చినందువల్ల సహజ సౌందర్యం దెబ్బతింటున్నదనే కారణం, జన్మనిచ్చి పిల్లలను కనటం ద్వారా ఒంటిపై మడతలు పడతాయనే కారణాలతో పిల్లలకు పాలిచ్చేందుకు కూడా ఇష్టపడని పరిస్థితులు వచ్చాయి. డబ్బాపాలు, చుక్కల మందులు ఇలా రకరకాల వాటితో పిల్లలను పెంచేందుకు తల్లులు ప్రయతిస్తున్నారు. గతంలో ప్రకృతి ఔషధాలతో తయారుచేసిన ఉగ్గుపాలతో పిల్లలను పెంచిన రోజుల్లో ఉన్న పటుత్వం పిల్లల్లో ఇప్పుడు కనిపించటం లేదు. ఇందుకు కారణం తల్లిపాలు లేకపోవటమే అని వైద్యులు చెబుతూ చివరకు ప్రతిఏటా ప్రభుత్వం తల్లిపాల వారోత్సవాలు అని నిధులు ఖర్చుచేస్తూ ప్రచారం ద్వారా తల్లిపాలకున్న ప్రాముఖ్యతను తల్లులకు వివరిస్తున్నారు. ఈనెల 1 నుంచి 8వరకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుంది. తల్లిపాలు ఔషదమని అవే పిల్లలకు శ్రీరామరక్ష అని వైద్యులు వివరిస్తున్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవన విధానంతోపాటు ఉద్యోగం, సౌందర్య పరిరక్షణ కారణాలతో పిల్లలకు పాలు ఇవ్వటం మరవవద్దని చెబుతున్నారు.

తగ్గుతున్న తల్లిపాలు

పుట్టిన గంటలోగా తల్లిపాలు తాగించటం, ఆరునెలల వరకు తల్లిపాలు మాత్రమే పిల్లలకు పట్టించటం ద్వారా శిశుమరణాలు తగ్గించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. వివిధ సంస్థలు నిర్వహించిన సర్వేల్లో పుట్టిన గంటలో బిడ్డకు తల్లిపాలు పట్టిస్తున్న వారి సంఖ్య 2005-06లో 24శాతం ఉండగా, 2016 నాటికి ఇది 80 శాతానికి పెంచగలిగినట్లు చెబుతున్నారు. తల్లిపాల వారోత్సవాల ద్వారా వారిలో చైతన్యం నింపి వంద శాతం మహిళలు పిల్లలకు ముర్రుపాలు పట్టించేలా చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం.

ముర్రుపాలు రక్షణ కవచం

పుట్టిన గంటలోగా బిడ్డకు తల్లిపాలు తాగించాలి. ఇవే ముర్రుపాలు. ఆ పాలల్లో బిడ్డకు కావాల్సిన అన్ని పోషకాలతోపాటు వ్యాధి నిరోధక శక్తిని పెంచే గుణం ఈ పాలలో ఉంది. చక్కటి పోషణ, బుద్ధి కుశలత, ప్రాణాంతకమైన జబ్బుల నుంచి రక్షణ, వెలకట్టలేని తల్లిపిల్లల అనుబంధం, వివిధ దీర్ఘకాలిక వ్యాధుల నుంచి పిల్లలకు శాశ్వత రక్షణ లభిస్తుంది. రొమ్ము కాన్సర్, అండాశయ కాన్సర్, రక్తహీనత, పిల్లలకు దరిచేరనీయకుండా ఈ పాలు కాపడతాయి. ఊబకాయానికి కూడా దూరమవుతారు. ఆరోగ్యవంతమైన సమాజానికి తల్లిపాలు ఉపయోగపడతాయనేది నమ్మితీరాలని వైద్యులు చెబుతున్నారు.

'పానీ'పట్టు యుద్ధం

ట్యాంకర్ల వద్ద బారులు తీరుతున్న జనం



ట్యాంకరు వద్ద బారులు తీరిన బిందెలు

మార్కాపురం: పట్టణంలో తాగునీటి సమస్య రోజురోజుకు అధికమవుతున్నది. సాగర్ నీరు అడుగంటి పోవడంతో పంపింగ్ చేస్తున్న రెండు మోటార్లలో ఒక దాని ద్వారానే ప్రస్తుతం పట్టణంలోని ఓవర్ హెడ్ ట్యాంకులకు నీరు నింపుతున్నారు. వీటిని ట్యాంకర్ల ద్వారా అన్ని వార్డులకు సరఫరా చేస్తున్నారు. ఈక్రమంలో వార్డుల్లోకి నీటి ట్యాంకరు రాగానే బిందెలు బారులు తీ రుతున్నాయి. ట్యాంకరు నీరు అయిపోతుందనే ఆందోళనతో మహిళలు పోటీపడి నీరు పట్టుకుంటున్న సమయంలో దాదాపు యుద్ధ వాతావరణం కనిపిస్తున్నది. పట్టణంలో ఎన్నడూ లేనంతగా నీటి కోసం ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటివరకు సరఫరా చేస్తున్న ట్యాంకర్లతో పాటు అదనంగా దాదాపు 500 ట్రిప్పులు నీటి సరఫరా కోసం ఏర్పాటుచేశామని పాలక వర్గం ప్రకటించింది. డెడ్ స్టోరేజీలో ఉన్న సాగర్ నీరు కూడా అయిపోయిన తరువాత ప్రత్యామ్నాయ మార్గాల కోసం చూస్తున్నామని, అప్పటివరకు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని మున్సిపల్ పాలక వర్గం విన్నవిస్తున్నది. కొత్త బోర్లు తవ్వే పరిస్థితులు లేకపోవటం, నీరు వచ్చే బోర్లు అద్దెకు ఇచ్చే వారు కనిపించకపోవటంతో మొత్తం మీద నీటి సరఫరా పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

ప్రైవేటు స్కూలు టీచర్లకు రాష్ట్ర స్థాయి అవార్డులు

ఒంగోలు విద్య: ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయి అవార్డులు ప్రదానం చేయాలని ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్సు మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (అపుస్మా) నిర్ణయించిందని ఆ సంఘం అనుబంధ సంస్థ ప్రకాశం రిక్గ్నైజ్డ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ప్రస్మా) జిల్లా కన్వీనర్ బొడ్డు హనుమంతరావు తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక వీఎన్‌జీ హైస్కూలులో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. సెప్టెంబరు 25న కర్నూలులో జరిగే అపుస్మా ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుల అవార్డు ఫంక్షన్‌లో ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి అవార్డులు ప్రదానం చేస్తారు. ప్రతి ప్రైవేటు పాఠశాలలో బీఈడీ/డీఈడీ విద్యార్హతలతో 9 సంవత్సరాలు పనిచేసిన ఉపాధ్యాయులలో ఒకరిని ఎంపిక చేసి ఈనెల 10నాటికి తమ దరఖాస్తులను అవార్డుల కమిటీ జిల్లా కన్వీనర్ హనుమంతరావుకు పంపించాలని తెలిపారు. అవార్డు కోసం దరఖాస్తు చేసుకొనే పాఠశాలలు 2017-18 సంవత్సరానికి ప్రస్మా సభ్యత్వ రుసుం చెల్లించి ఉండాలి. అదేవిధంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు చెల్లించవలసిన రుసుంను కూడా దరఖాస్తుతో పాటు చెల్లించాలని తెలిపారు. ఈ అవార్డులకు సంబంధించి ఇతర వివరాలకు 9000845433, 9440847815 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

సమావేశంలో ప్రస్మా జిల్లా కార్యదర్శి వీఎన్‌జీ మాధవరావు, ఒంగోలు యూనిట్ అధ్యక్షులు కె.శ్రీనివాస్‌చౌదరి, స్టేట్ ఈసీ మెంబర్ రవిరాజ్, ఒంగోలు యూనిట్ కార్యదర్శి నలంద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యతను పెంపొందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో మురళి

పెద్ద దోర్నాల: గిరిజన యువతకు వృత్తి నైపుణ్యతను పెంపొందించాలని ఐటీడీఏ పీవో జేవీ.మురళి అన్నారు. స్థానిక ఏకలవ్య గురుకుల బాలికల పాఠశాలలో ఉపాధితో కూడిన వృత్తి నైపుణ్యతను గిరిజన యువతకు శిక్షణ ఇచ్చేందుకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. వైటీసీ ప్రాజెక్టు మేనేజర్ విన్సెంట్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఐటీడీఏ అధికారి మురళి మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్, ఐకేపీ, న్యాప్కాన్, వెటీసీ సిబ్బందితో గుంటూరు, కర్నూలు, ప్రకాశం జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతకు కంప్యూటర్ అసిస్టెంట్, నర్సింగ్ అసిస్టెంట్, ఆయుర్వేదిక్, యోగా, పంచకర్మ, కొబ్బరి పీచుతో ఎరువుల తయారీ వంటి అంశాలలో రెండు మూడు నెలలు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సున్నిపెంట, ఎర్రగొండపాలెంలో 250 మంది యువతకు శిక్షణ ఇచ్చిన అనంతరం సంబంధిత విభాగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మూడు జిల్లాలకు చెందిన వైటీసీ సభ్యులు, ఉపాధ్యాయులు, వైటీసీ కోఆర్డినేటర్ సతీష్, ఎన్ఆర్ఈజీఎస్ పీఎం పవన్‌కుమార్, న్యాప్కాన్ కోఆర్డినేటర్ విజయసింహ, ఏపీవో లాల్ అహమ్మద్, గిరిజన నాయకులు చెవుల అంజయ్య, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

పొదుపు సంఘాల మహిళల ధర్నా

ఒంగోలు నగరం: స్థానిక వెలుగు టీటీడీసీ ఆవరణలో గురువా రం పొదుపు సంఘాల మహిళలు ధర్నా నిర్వహించారు. వెలుగు శిక్షణ కేంద్రంలో కాపు కార్పొరేషన్, బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయాలకు స్థలాన్ని కేటాయించేందుకు రెవిన్యూ అధికారులు బుధవారం పరిశీలనకు వచ్చారు. ఈ నేపథ్యంలో మహిళలకు వివిధ ర కాలైన శిక్షణలు జరిగే టీటీడీసీ ఆవరణంలో ఇతర శాఖలకు స్థలాలు కేటాయించరాదంటూ పొదుపు సంఘాల మహిళలు ధర్నా నిర్వహించారు. గురువారం ఉదయం జిల్లా మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశానికి జిల్లాలోని అన్ని మండల సమైఖ్యల కార్యవర్గ స భ్యులు హాజరయ్యారు. టీటీడీసీ ఆవరణలో ఇతర శాఖలకు స్థలాలు కేటాయిస్తున్నారనే విషయం తెలుసుకుని సమావేశాన్ని బహిష్కరించి, ధర్నాకు పూనుకున్నారు. జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో ఈ ఆందోళన జరిగింది. దీంతో సమావేశం వాయిదాపడింది. మహిళలకు, వివిధ రకాలైన శిక్షణలు నిర్వహించే ఈ ఆవరణంలో ఇతర శాఖలకు స్థలాలు కేటాయించడం వలన మహిళలకు రక్షణ లేకుండా పోతుందని సమాఖ్య అధ్యక్షురాలు ఈ శ్వరమ్మ అన్నారు. ఇతర శాఖలకు ఈ ప్రాంతంలో స్థలాన్ని కేటాయించడాన్ని విరమించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం మహిళలు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ మురళికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య ప్రతినిధు లు శారద, మనోహరమ్మ, రసూల్‌బీ, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న పొదుపు సంఘాల మహిళలు

6న అండర్ 14 క్రికెటర్ల సెలక్షన్స్

ఒంగోలు కార్పొరేషన్: జిల్లా క్రికెట్ అ సోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 6న సీఎస్ఆర్ శర్మాకళాశాల క్రీడామైదానంలో అండర్ 14 విభాగం క్రికెటర్‌ల ఎంపిక జరుగుతుందని పీడీసీఏ కార్యదర్శి చింతపల్లి ప్రతాప్‌కుమార్ తెలిపారు. ఆరోజు ఉదయం 8-30 గంటలకు ఎంపిక ప్రారంభం అవుతుందన్నారు.

ఆసక్తి కలిగిన క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రాలు, తెల్లదుస్తులు, తెల్లబూట్లు తప్పనిసరిగా ధరించి హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు 7989000467 ద్వారా సంప్రదించాలని తెలిపారు.

విధుల నిర్వహణలో అలక్ష్యం వహిస్తే చర్యలు

● **11 మంది ఏపీవోలకు చార్జీ మెమోలు జారీ చేయాలని కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం**

● **ఇసుక అందుబాటులో ఉండే విధంగా చూడాలి**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్

ఒంగోలు కలెక్టరేట్: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో అలసత్వం వీడకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ వినయ్‌చంద్ హెచ్చరించారు. స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో ఎంపీడీవోలు, డ్వామా, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 1.51 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఉపాధి పథకం అనుసంధానంతో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనేక పర్యాయాలు సమావేశాలు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా నిర్మాణాల్లో పురోగతి సాధించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 20 వరకు గడువు ఇస్తామని, ఆలోపు పనితీరు మార్చుకోకపోతే ఎపీఈడీవోలు లేదా ఏపీడీలను సస్పెండ్ చేయాల్సివస్తోందని హెచ్చరించారు.

జిల్లాలో వర్షాభావంతో కేవలం 20శాతం మాత్రమే పంటలు సాగు జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే కూలీలకు ఉపాధి పనులు కల్పించే విషయంలో తక్కువగా ఉండటంపై కలెక్టర్ వినయ్‌చంద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో 42వేల పంట కుంటలు తవ్వాల్సి ఉండగా కేవలం 12వేలు మాత్రమే పూర్తిచేశారని, ఈనెలాఖరు నాటికి 33వేలు పూర్తి చేయాలన్నారు. పశ్చిమ ప్రాంత మండలాల్లో సక్రమంగా పనిచేయని 11 మంది ఏపీవోలకు చార్జీమెమోలను జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో పది రోజుల్లో గుంతులు తవ్వి మొక్కలు నాటాలన్నారు. ఉపాధి పథకం కింద ఈ ఏడాది జిల్లాలో 30వేల కుటుంబాలకు నూరురోజుల పనిదినాలు కల్పించిన అధికారులను కలెక్టర్ అభినందించారు. సమావేశంలో డ్వామా పీడీ పోలప్ప, జడ్పీ సీఈవో సాయికుమారి, డీపీవో ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ సంజీవరెడ్డి, పశు సంవర్థకశాఖ జేడీ ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వి. వినయ్‌చంద్ ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం ఇసుకపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్దిపాడు, మద్దిరాలపాడు, నందిపాడు, చక్రాయపాలెం-1,2, దొరకానిపాడు, కే,రాజుపాలెం, కే. బిట్రగుంట, చదలవాడు, కరువది ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలకు అధికారికంగా అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. మరో ఐదు కొత్త రీచ్‌లను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక తవ్వకానికి, ట్రాక్టర్‌ను నింపేందుకు కలిపి ట్రాక్టర్‌కు రూ. 300 నిర్ణయించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇసుక రవాణాకు ఐదు కిలోమీటర్లకు రూ 400, పది కిలోమీటర్లకు రూ 600 మాత్రమే వసూలు చేయాలన్నారు. పదికిలోమీటర్లు దాటితే కిలోమీటరుకు రూ 35 వంతున చెల్లించేందుకు అంగీకారం తెలిపారన్నారు. ఎక్కడైనా అధికంగా వసూళ్ళు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ రవాణా చేసే వాహనాలను సీజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి, ఆర్డీవోలు కె.శ్రీనివాసరావు, మల్లికార్జున, పెంచల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైల్వే ఉద్యోగి మృతి

దొనకొండ: విధి నిర్వహణలో ఉన్న రైల్వే ఉద్యోగి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన సంఘటన దొనకొండలో గురువారం సాయంత్రం జరిగింది.

అందిన వివరాల మేరకు దొనకొండకు చెందిన షేక్ అబ్దుల్‌ఖలీల్(40) దొనకొండ రైల్వే విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారు. విధి నిర్వాహణలో బాగంగా పంప్ హౌస్‌కు చెందిన విద్యుత్ కనెక్షన్ సరిచేసేందుకు స్టేషన్ సమీపంలోని స్తంభం పైకి ఎక్కగా విద్యుత్‌షాక్‌కు గురై కిందపడ్డాడు. వెంటనే రైల్వే వైద్యశాలకు తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం, మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.

అయితే రైల్వే విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా నిలపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించటంతో మృతిచెందాడని బంధువులు ఆరోపిస్తున్నారు. మృతి చెందిన అబ్దుల్‌ఖలీల్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

డెయిరీ ఉద్యోగుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న డెయిరీ ఉద్యోగులు

ఒంగోలు, ఆంధ్రజ్యోతి: వేతన బకాయిలు చెల్లింపు కోరుతూ ఒంగోలు డెయిరీ ఉద్యోగులు నిరసన తెలిపారు. రెండు మాసాలుగా యాజమాన్యం వేతనాలు చెల్లించకపోవడమే కాక అసలు డెయిరీ మనుగడ ఏమిటన్న ఆందోళన ఉద్యోగులందరిలోనూ వ్యక్తం అవుతున్నది. ఈ నేపథ్యంలో టీఎన్‌టీయూసీ అనుబంధ తెలుగునాడు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ దశలవారీ ఆందోళనకు పిలుపునిచ్చింది. అందులోభాగంగా ఉద్యోగులందరూ గురువారం నల్లబ్యాడ్జిలతో విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిపాలన భవనం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎండీని కలిసి వినతిపత్రం అందజేశారు. తక్షణం బకాయి ఉన్న వేతనాలు చెల్లించాలని, అలాగే డెయిరీ మనుగడపై యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆర్వీ శేషయ్య ఇతర నేతలు డిమాండ్ చేశారు. కాగా ఇన్‌చార్జ్ ఎండీ ప్రసాద్ ఉద్యోగుల ఆందోళనను చైర్మన్ చల్లా శ్రీనివాసరావు దృష్టికి ఫోన్‌లో తీసుకెళ్ళగా శుక్రవారం ఆయన ఉద్యోగ సంఘ నేతలతో చర్చిస్తానని హామీ ఇచ్చారని సమాచారం.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

7నుంచి గనుల్లో భద్రతా వారోత్సవాలు

● పూర్తయిన ట్రేడ్ పరీక్షలు
● ముస్తాబౌతున్న గ్రానైట్ క్వారీలు

చీమకుర్తి : ఈనెల 7నుంచి 12వరకు 18వ గనుల భద్రతా వారోత్సవాలు జరగనున్నాయి. రామతీర్థం వద్ద ఉన్న గెలాక్సీ గ్రానైట్ క్వారీలు బల్లికుర, గురిజేపల్లి, బొప్పుడి పరిసరప్రాంతాల్లో ఉన్న కలర్ గ్రానైట్ గనులు ఈ వారోత్సవాలను అట్టహాసంగా నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 80 క్వారీలు వారోత్సవాలలో పాల్గొననున్నాయి. ఈ వారోత్సవాలకు కన్వీనర్‌గా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ నీరజ్ కుమార్ వ్యవహరించనున్నారు. ఈ సారి భద్రతా వారోత్సవాలను ఆదిత్య భాద్యతలను మిడ్వెస్టు గ్రానైట్‌కు నిర్వహించనుంది. వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు 15 మంది యజమానులతో కూడిన కమిటీని వేయడంమైంది. కమిటీ ఆద్యక్షులుగా మిడ్వెస్టు డైరెక్టర్ ఎం.రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పెరల్ మినరల్ అధినేత సిహెచ్.నాగరాజ, జనరల్ సెక్రటరీగా బి.వి.అనిల్‌కుమార్‌రెడ్డి వ్యవహరించనున్నారు.


రామతీర్థం వద్ద ఉన్న గెలాక్సీ గ్రానైట్ క్వారీ

పూర్తయిన ట్రేడ్ పరీక్షలు

భద్రతా వారోత్సవాలు సన్నాహక కార్య క్రమాల్లో భాగంగా వివిధ విభాగాలకు చెందిన కార్మికులకు నాలుగు రోజులుగా రామతీర్థం వద్ద ఉన్న వీటీసీలో ట్రేడ్ పరీక్షలు నిర్వహించారు. వీటిలో ప్రతిభ చూపినవారికి ఈ నెల 19న ఒంగోలులో జరగనున్న బహుమతి ప్రదానోత్సవ సభ లో బహుమతులు అందజేయను న్నారు. ఇక వారోత్సవాలలో భాగంగా క్వారీలన్ని ముస్తాబును సంతరించుకున్నాయి. వారోత్సవాలలో మైన్స్‌మేనే జర్లతో కూడిన ప్రత్యేక బృందాలు అన్ని క్వారీలను ప్రత్యక్షంగా పరిశీలించి భద్రతా ప్రమాణాలు ఏమేరకు పాటిస్తున్నారో నమోదు చేస్తారు. వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్న క్వారీలకు బహుమతులు, అవార్డులు అందజేస్తారు.

బెల్టు షాపులపై ఉక్కుపాదం మోపాలి : కలెక్టర్

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లాలో బెల్టుషాపుల నిర్వహకులపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ అదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం రాత్రి ప్రొహిబిషన్‌అండ్ ఎక్సైజ్‌శాఖ అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. బెల్టుషాపుల నిర్వహణపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, అందువల్ల జిల్లాలో ఏ గ్రామంలో కూడా బెల్టు షాపు అనేది ఉండకూడదన్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అధికారులు సమన్వయంతో పనిచేసి బెల్టుషాపులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బెల్టుషాపులు నిర్వహించే నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించే విధంగా చర్యలు చేపట్టా లన్నారు. మరో వైపు జిల్లాలో మద్యం షాపుల ఏర్పాటుపై కూడా ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా బడులు, గడులు వద్ద మద్యంషాపులు ఏర్పాటుకు అనుమతి ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ ప్రాంతాల్లో మద్యం షాపులు ఉంటే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి, ఎఎస్పీ ఉద యరాణి, డీసీ జోసఫ్, ఈఎస్‌లు శ్రీనివాసరావు, కే. హనుమంతరావు, చంద్రశేఖరరెడ్డి, మదుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్

పరిశ్రమల స్థాపన కోసం రుణాల మంజూరుకు సహకరించాలి

● ఎంఎస్ఈడీ అధ్యక్షుడు రామారావు

ఒంగోలు కార్పొరేషన్ : ఔత్సాహికులైన వారికి సూక్ష్మ, చిన్న పరిశ్రమల స్థాపనకు రుణాల మంజూరుకు కేంద్ర, ప్రభుత్వాలు సహకరించాలని, బ్యాంకు రుణం పొంది ఎగవేసిన ప్రజాప్రతినిధులకు ఓటు హక్కు రద్దు చేయాలని సూక్ష్మ, చిన్న పరిశ్రమల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు బీవీ రామారావు అన్నారు. గురువారం ఒంగోలులోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో విలేఖరులతో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు అందించడం కోసం, అందుకు సంబంధించిన అవగాహన కోసం రాష్ట్రంలో ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత నెల 21న విశాఖపట్టణంలో నిర్వహించగా, ఈనెల 2న గుంటూరులో కృష్ణ, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు సంబంధించి సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. 3వ ప్రాంతీయ సదస్సు ఈనెల 9న తిరుపతిలో నిర్వహిస్తామని, అందులో భాగంగా చిత్తూరు, తిరుపతి, కడప, కర్నూలు జిల్లాకు చెందిన వారిని ఆహ్వానించడం జరుగుతుందన్నారు. పరిశ్రమల స్థాపన, అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ముందుకు రావాలన్నారు. ముద్ర రుణాల ద్వారా రూ. 50 వేల నుంచి రూ. 10 లక్షల వరకు రుణ సదుపాయం కల్పించాల్సి ఉందని అన్నారు. ఈనెల 14న ఢిల్లీలో ప్రధాన మంత్రిని కిలిసి సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు సంబంధించిన సమస్యలపై నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28న విశాఖలో దక్షిణ భారత దేశ సదస్సు నిర్వహి స్తామని ఈ సదస్సుకు ఆర్‌బిఐ గవర్నర్, కేంద్ర ఫైనాన్స్ కార్యదర్శి, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు రామారావు తెలిపారు.

అర్హులైన లబ్ధిదారులకు ఆటంకాలు లేకుండా చూడాలి

ఒంగోలు కలెక్టరేట్ : ఎస్సీ కార్పొరేషన్ రొయ్యల చెరువులపై వివాదం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు న్యాయంచేసే విధంగా చూడాలని టంగుటూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన ఎస్సీ లబ్ధిదారులు కోరారు. గురువారం ఒంగోలు ఆర్డీవో కే.శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేశారు. కొన్ని రోజులుగా ఎస్సీ కార్పొరేషన్ రొయ్యల చెరువులపై వీరరాఘవులు వివాదాలు సృష్టి చేస్తున్నారని కే.ప్రసాదరావు, యరమాల వెంకటేశ్వర్లు, కసుకుర్తి చిన్న అచ్చ య్యలు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. మహిళలను రెచ్చగొట్టి అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి నిజమైన లబ్ధిదారులకు సాగుకు ఆటంకం కలిగించే విధంగా చేస్తున్నారని, న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఆర్డీవో కే.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ రొయ్యల చెరువులను సాగు చేసుకోవడానికి అభ్యంతరాలు లేవని తెలిపారు. ఈ విషయాన్ని తహసీల్దార్‌తో మాట్లాడి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కసుకుర్తి బాబు రావు, యరమాల సౌభాగ్యం, బత్తుల సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయుల ధర్నా

ఒంగోలు కార్పొరేషన్ : మునిసిపల్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య, ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణంలో చేపట్టిన కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. మునిసిపల్ పాఠశాలలో కార్పొరేట్ తరహా విద్య విధానం పేరుతో అనేక ప్రయోగాలు చేస్తున్నార న్నారు. విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాల్సి ఉండగా, ఫౌండేషన్ కోర్సు పేరుతో కొద్దిమందికి మాత్రమే బోధనా ఏర్పాటు చేస్తున్నారని వారు విమర్శించారు. తెలుగు, ఇంగ్లీషు మీడియం కొనసాగిస్తామన్న ప్రభుత్వం హామీలను గాలికొదిలేశారన్నారు. రేషనలైజేషన్ జరిగినప్పటికీ పెద్దగా ప్రయోజనాలు లేవనీ, పెరిగిన జనాభాకు అనుగుణంగా నూతన పాఠశాలల ఏర్పాటు ఊసే లేదన్నారు. పురపాలక పాఠశాలల్లో అన్నీ తరగతుల్లో తెలుగుమీడియం కొనసాగించాలని, సర్వీసు రూల్సుకు సంబంధించి ప్రభుత్వ ఉత్వర్వులలో ఉన్న అసంబద్ధాలను సవరించాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ పాఠశాలల్లో ఖాళీ పోస్టులను పాత పద్ధతిలోనే పదోన్నతులు కల్పించాలన్నారు. పండితులు, వ్యాయామోపాధ్యాఉల పోస్టులను వెంటనే ప్రమోషన్‌ల ద్వారా భర్తీ చేయాలని, అవసరమైన స్కూలు అసిస్టెంట్ పోస్టులు మంజూరు చేయాలన్నారు. హెచ్‌ఎంలకు గెజిటెడ్ హోదా కల్పించి జివో 40లో ఉన్న అధికారులు కల్పించాలన్నారు. ఆన్‌లైన్‌లో అంతర్ జిల్లాల బదిలీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కేవీ. ప్రసాద్, నగర అధ్యక్షులు సిహెచ్.లక్ష్మినారాయణ, ఫ్యాప్టో డిప్యూటి సెక్రటరీ పర్రే వెంకట్రావు, ఎపిటీఎఫ్ ఫ్యాఫ్టో సభ్యులు బి.అశోక్, వి. రమణయ్య, పి.రాజ సులోచన, డి.వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేషన్ ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

బెస్టు పోలీసు శిక్షణా కళాశాలగా ఒంగోలు ఎంపిక

ఒంగోలు క్రైం : రాష్ట్రంలో బెస్టు పోలీసు శిక్షణా కళాశాలగా ఒంగోలు ఎంపికైంది. ఈ సందర్భంగా గురువారం కేంద్ర హోం శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం పరిశీలించింది. ఈ బృందంలో మహారాష్ట్ర అదపు డిజిపి (పోలీసు శిక్షణ) ఎన్.జగన్నాథన్, పంజాబ్ ఐజి ఎన్.కిషోర్, రాష్ట్ర పోలీసు శిక్షణా ఐజి ఎన్.సంజయ్‌లు పోలీసుశిక్షణా కళాశాలను పరిశీలించారు. అక్కడ వసతులతో పాటు బోధనా ప్రమాణాలు, బోధన పద్ధతులను పరిశీలించారు. రాష్ట్రంలో ఉన్న ఆరు పోలీసుశిక్షణా కళాశాలల్లో ఈ ఏడాది బెస్టు పోలీసు శిక్షణా కళాశాలగా ఎంపిక చేసి అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన శిక్షణ అందించేదుకు నివేదికను తయారు చేసి కేంద్ర హోంమత్రిత్వ శాఖకు పంపనున్నారు. వారి వెంట ఎస్పీ సత్య ఏసుబాబు, పోలీసు శిక్షణా కళాశాల సిబ్బంది ఉన్నారు.


శ్రీసరస్వతీదేవి, జమ్ముకశ్మీర్


శ్రీవిశాలాక్షి దేవి, వారణాసి


శ్రీమాంగల్య గౌరి దేవి, గయ, బీహార్

వరలక్ష్మీ..వరములీయమ్మా..!

● నేడు వరలక్ష్మీ వ్రతం ● పలు ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు

ఒంగోలు కల్చరల్ : మహిళలు అత్యంత ప్రాణప్రదంగా భావించేది ఐదవతనము. ఆ ఐదవతనాన్ని ప్రసాదించేది..కాపాడేది.. వరలక్ష్మీ దేవి అని, వరలక్ష్మీవ్రతం ఆచరించటం ద్వారా అమ్మవారి కరుణ లభిస్తుందని పురాణప్రతీతి. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజున మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరిస్తారు. ఆ రోజున ప్రతి ఇల్లు పండుగ వాతావరణంతో కళకళలాడుతుంది.

వ్రత విధానం

ముందుగా ఇంటిలోని ఒక గదిలో ఈశాన్యభాగంలో ఆవుపేడతో అలికి అక్కడ ఒక పీటవేసి దానిపై చక్కటి ముగ్గు వేయాలి. దానిమీద కొత్త రవికలగుడ్డ పరచి దాని మధ్యలో వరలక్ష్మి అమ్మవారి చిత్రపటాన్ని కానీ, రూపును కాని ఉంచాలి. చాలా మంది మహిళలు కొబ్బరికాయపై పసుపుతో కళ్లు, ముక్కు, చెవులు మొదలైన భాగాలను అమర్చి వరలక్ష్మీ అమ్మవారి ప్రతిమను తయారు చేస్తారు. అనంతరం గోత్రనామాలతో సంకల్పం చెప్పుకుని, విఘ్నేశ్వర పూజ నిర్వహించాలి. వరలక్ష్మీవ్రతం ఆచరించటానికి మనకు ప్రత్యేక పూజావిధానం ఉంది. ఈ పూజావిధానం ప్రకారం వరలక్ష్మీ అమ్మవారికి షోడవోపచార పూజ, అష్టోత్తర పూజ జరిపి అనంతరం వరలక్ష్మీ వ్రత కథను చదవాలి. వ్రతం ఆచరించే మహిళలు తెల్లదారంతో తొమ్మిది పోగుల తోరాలను తయారుచేసుకుని వాటికి తోరపుపూజ జరిపి ఒకటి అమ్మవారికి సమర్పించాలి. మిగిలిన తోరాలను పూజ అనంతరం వారు తమ ఎడమ చేతికి కట్టుకోవాలి. అంతేకాకుండా కనీసం ఐదుగురు ముత్తయిదువులకు వారివారి శక్తికొలది వాయనాలు ఇచ్చి వారి ఆశీర్వచనం తీసుకోవాలి.

దేవాలయాల్లో వరలక్ష్మీ వ్రతాలు

ఇంటి దగ్గర వరలక్ష్మీ వ్రతం ఆచరించటానికి వీలుకాని మహిళల కోసం నేడు పలు దేవాలయాలల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఏర్పాటు చేస్తున్నారు. ఒంగోలు నగరంలోని గంటాపాలెం కనకదుర్గ అమ్మవారి దేవస్థానం, విజయదుర్గ దేవస్థానం, శ్రీ లక్ష్మీప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం, గద్దలగుంట త్రిశక్తి పీఠము, సంతపేట సాయిబాబా మందిరంలోని నాగలక్ష్మీ అమ్మవారి దేవస్థానం, లాయరుపేట సాయిబాబా మందిరంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం తదితర ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాలు ప్రత్యేక పూజలు జరుగనున్నాయి. ఇక బాపూజీ గోసంరక్షణ సంఘం ఆధ్వర్యములో గోశాల ఆవరణలో వరలక్ష్మి వ్రతం, గోపూజలను నిర్వహించనున్నారు.

పెరిగిన పూజాసామగ్రి ధరలు

అసలే శ్రావణమాసం..అందులో వరలక్ష్మీ వ్రత పర్వదినం.. దీంతో పూజా సామగ్రి ధరలు విపరీతంగా పెరిగాయి. వ్రతానికి కావల్సిన పూలు, పండ్లు, టెంకాయలు, జాకెట్టు ముక్కలు మొదలైన వాటికి గిరాకీ పెరగటంతో వ్యా పారులు వాటిని దాదాపు రెట్టింపు ధరల కు అమ్ముతున్నారు.



పురోహితులకూ డిమాండే

ప్రతి ఒక్కరు తమ ఇంటిలో శాస్త్రోక్తంగా, సంకల్ప సహితంగా వరలక్ష్మీ వ్రతాన్ని చేసుకోలేరు. ఇందువలన చాలామంది మహిళలు పురోహితులను ఆశ్రయిస్తుంటారు. ఒక వైపు వివాహాలు, గృహప్రవేశాల వంటి శుభకార్యాలతో పురోహితులు బిజీగా ఉండటంతో వరలక్ష్మీ వ్రతం జరిపించటానికి అందుబాటులో ఉన్న పురోహితుల సంఖ్య తక్కువగా ఉండి వారికి డిమాండ్ ఏర్పడింది.

అష్టాదశ రూపిణీ పాలయమాం..

శ్రావణమాసం మంగళగౌరీ దేవికి అత్యంత ఇష్టమైన నెల. అమ్మవారు వివిధ రూపాలలో కొలువై ఉంటుంది. ఏ రూపంలో ఉన్న అమ్మను దర్శించినా, కొలిచినా ఫలితమే. "లంకాయాం శాంకరీదేవి, కామాక్షీ కంచికాపురే, ప్రద్యుమ్నే శృంగళాదేవీ, చాముండీ క్రౌంచపట్టణే, అలంపురే జోగులాంబా, శ్రీశైలే భ్రమరాంబికా, కొల్హాపురే మహాలక్ష్మీ, మాధుర్యే ఏకవీరికా, ఉజ్జయిన్యాం మహంకాళీ, పీఠికాయాం పురుహూతికా, ఓఢ్యాయాం గిరిజాదేవీ, మాణిక్యా దక్షవాటికే, హరిక్షేత్రే కామరూపా, ప్రయాగే మాధవేశ్వరీ, జ్వాలాయాం వైష్ణవీదేవీ, గయా మాంగల్యగౌరికా, వారాణస్యాం విశాలాక్షీ, కాశ్మీరేషు సరస్వతీ, అష్టాదశ సుపీఠాని యోగినా మపి దుర్లభమ్. త్రికాలే పఠేన్నిత్యం సర్వశత్రువినాశనం, సర్వ రోగ హరం దివ్యం సర్వ సంపత్కరం శుభం" అంటూ అమ్మవారిని ప్రార్థిస్తే సకల శుభములు కలుగుతాయి. ఒంగోలులోని ఒక దేవాలయంలో భక్తులకు కనువిందు చేస్తూ పద్దెనిమిది శక్తిపీఠాలలోని అమ్మవారి రూపాలను సుందరంగా మలిచారు.

శ్రావణమాస వేళ సంప్రదాయ కళ

● చీరకట్టుతో మహిళల సందడి ● వివిధ రకాల చీరలకు పెరిగిన గిరాకీ


ఒంగోలులో చీరలు కొనుగోలు చేస్తున్న మహిళలు


సంప్రదాయ చీరకట్టులో మహిళలు

ఒంగోలు కల్చరల్ : శ్రావణమాసం అంటేనే మహిళలకు పెద్ద పండుగ. ప్రతి ఇంటిలో సందడి వాతావరణం నెలకొంటుంది. ఈ మాసంలో ముఖ్యంగా వరలక్ష్మీ వ్రతం.. శుక్రవారాలలో మన అచ్చ తెలుగు సంప్రదాయమైన చీరకట్టుతో మహిళలు శ్రీమహాలక్ష్మిని తలపిస్తారు. శ్రావణ మాసంలో జరిగే పండుగలలో ప్రత్యేకంగా ప్రతి ఇంటిలో పేరంటం ఏర్పాటు చేయటం జరుగుతుంది. ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల చీరకట్టుతో ఒకరిని మించి మరొకరు సందడి చేస్తూ ప్రత్యేకత చాటుకుంటారు. నలుగురు మహిళలు చేరిన చోట తాము ధరించిన వస్త్రాలంకరణ గురించి ముచ్చటలాడుకుంటూ కన్పిస్తుంటారు. మహిళల అభిరుచికి తగినట్లుగానే వ్యాపారస్తులు సైతం దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి రకరకాల చీరలను తెప్పిస్తున్నారు. రూ.1000 మొదలు రూ.25వుల ఖరీదు చేసే చీరలు సైతం నేడు లభిస్తున్నాయి. పోచంపల్లి, చందేరి, బెనారస్ వంటి దాదాపు వంద పైగా రకాల చీరలు షాపుల్లో సందడి చేస్తున్నాయి. ఇందుకు తగ్గట్టు వివిధ రకాల ఆఫర్లతో కొ నుగోలుదారులను ఆకట్టుకుంటున్నారు. ఇటు శ్రావణమాస పండుగలు, వి వాహాల నేపథ్యంలో సంప్రదాయ చీరకట్టు కనువిందు చేస్తోంది.


శ్రీశాంకరిదేవి, ట్రింకోమలి, శ్రీలంక


శ్రీకామాక్షిదేవి, కంచి, తమిళనాడు


శ్రీశృంఖలాదేవి, ప్రద్యుమ్నం, గుజరాత్


శ్రీవైష్ణవిదేవి,జ్వాలాకేతం, హిమాచల్‌ప్రదేశ్



శ్రీమాధవేశ్వరీదేవి, ప్రయాగ, ఉత్తరప్రదేశ్


శ్రీకామరూపిణిదేవి, గౌహతి, అస్సాం


శ్రీమాణిక్యాంబాదేవి, ద్రాక్షారామం, ఆంధ్రప్రదేశ్


శ్రీగిరిజాదేవి, కటక్, ఒడిస్సా


శ్రీపురుహూతికాదేవి, పిఠాపురం, ఆంధ్రప్రదేశ్


శ్రీమహాకాళీదేవి, ఉజ్జయిని


శ్రీఏకవీరాదేవి, నాందేడ్, మహారాష్ట్ర


శ్రీమహాలక్ష్మీదేవి, కొల్హాపూర్, మహారాష్ట్ర


శ్రీభ్రమరాంబదేవి, శ్రీశైలం, ఆంధ్రప్రదేశ్


శ్రీజోగులాంబదేవి, అలంపురం, తెలంగాణ


శ్రీచాముండేశ్వరి దేవి, మైసూర్, కర్ణాటక

స్కూళ్లకు ఇక నేరుగా కోడిగుడ్ల సరఫరా

- ఈ నెల నుంచి అమలు
- వారానికి 3 గుడ్లు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు
- గుడ్డుపై వారానికి ఒక రంగు
- పర్యవేక్షణ బాధ్యత ఎంఈవోలదే


కోడిగుడ్లపై ఉన్న పసుపు రంగు సింబల్

బల్లికురవ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మరింతగా పౌష్టికాహారాన్ని అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ నెల ఒకటో తేదీ నుంచి మధ్యాహ్న భోజన పథకం కుంకింగ్ ఏజెన్సీలకే నేరుగా కోడిగుడ్లను అందిస్తోంది. కచ్చితంగా వారానికి ఒక్కో విద్యార్థికి మూడు గుడ్లు అందించాలని ఆదేశాలు జారీ చేసింది. అక్రమాలకు తావివ్వకుండా ఉండేందుకు వారానికి ఒక రంగు చొప్పున సరఫరా చేసే కోడిగుడ్లపై సింబల్ వేసి అందించాలని నిర్దిష్ట ఆదేశించింది. గతంలో కుకింగ్ ఏజెన్సీలు వారానికి ఒకటి రెండు కోడిగుడ్లే అందిస్తున్నారని వచ్చిన ఆరోపణలతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఏజెన్సీలు సరఫరా చేసే కోడిగుడ్లు కూడా 50 గ్రాముల బరువు తక్కువ లేకుండా చూడాలని స్పష్టం చేసింది. ఎంఈవోలు పర్యవేక్షణ చేయాలని ఉత్తర్వులు వెలువడ్డాయి.

జిల్లాలో 2951 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉండగా వాటిలో 3 వేల కుకింగ్ ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. మధ్యాహ్న భోజన పథకం రుచి, శుచితో పాటు మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని పదేపదే ప్రభ్వుత్వం కోరుతున్నా కొన్నిచోట్ల కోడిగుడ్డు చిల్లరగా రూ.5 పలుకుతుందని కొందరు ఏజెన్సీ నిర్వాహకులు గిట్టుబాటు కావడం లేదని మూడుగుడ్లకి బదులు వారానికి ఒకటే ఇస్తున్నారు. దీంతో ప్రభుత్వం కోడిగుడ్లు సరఫరాకి టెండర్లు పిలవగా ఒక్కో గుడ్డు రూ.2.35లకు అందించేందుకు ఒక ఏజెన్సీ ముందుకు వచ్చింది. దీంతో ఈ నెల నుంచి అన్ని పాఠశాలలకి వారానికి సరిపడా ఒకేసారి గుడ్లను పంపిణీ చేస్తున్నారు.

కుకింగ్ ఏజెన్సీలకి ఊరట

ప్రభుత్వం నుంచి నేరుగా కోడిగుడ్లు అందుతుండటంతో కుకింగ్ ఏజెన్సీలకి కొంత ఊరట లభించింది. గతంలో రూ.5లకు గుడ్డు కొనుగోలు చేసి అందిస్తున్నారు. ఇప్పుడు సంబంధిత ఏజెన్సీ గుడ్లను నేరుగా సరఫరా చేస్తుండటంతో వారు కొని విద్యార్థులకు పెట్టే పని తప్పింది.


బల్లికురవ ఉన్నత పాఠశాలలో కోడిగుడ్లను దించుతున్న ఏజెన్సీ సిబ్బంది

సైజు తక్కువపై ఆరోపణలు

ప్రభుత్వ పాఠశాలలకి అందిస్తున్న కోడిగుడ్లు సైజు బాగా తక్కువగా ఉన్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఏజెన్సీ సరఫరా చేసే గుడ్లు గోలీలులుగా ఉంటున్నాయని కుకింగ్ నిర్వాహకులు అంటున్నారు. ప్రభుత్వం కోడిగుడ్లు సరఫరా చేస్తున్న టెండరు దారుని ద్వారా నాణ్యమైన గుడ్లు అందించాలని విద్యార్థులు కోరుతున్నారు.

మూడుగుడ్లు అందించడం అభినందనీయం



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అందరికీ వారానికి మూడు గుడ్లు భోజన పథకంలో అందించడం అభినందనీయం. పాఠశాలలోనే ప్రతి రోజు భోజనం తింటున్నాం. కోడిగుడ్డు బరువు తక్కువగా ఉంటుంది.

-బి.సుభాషిణి, బల్లికురవ

నాణ్యమైన గుడ్లు అందిస్తాం



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన కోడిగుడ్లు వారానికి మూడు అందిస్తాం. సైజు తక్కువ వస్తే తీసుకోం. అన్ని పాఠశాలల్లో పర్యవేక్షించి మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు జరిగేలా చర్యలు చేపడతాం. ఈ నెల ఒకటి నుంచి అన్ని పాఠశాలలకి నేరుగా కోడిగుడ్లు సరఫరా అవుతున్నాయి.

-బి.వీర రాఘవులు, ఎంఈవో, బల్లికురవ

అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు పెరిగిన రద్దీ

- వైద్యం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్న రోగులు
- దాతల సహకారంతో భోజనం
- మరికొంతమంది వైద్యులను నియమిస్తే మెరుగైన సేవలు

అద్దంకి: ఒకప్పుడు అద్దంకి ప్రభుత్వ వైద్యశాల అంటే మధ్యాహ్నానికే మూతపడే పరిస్థితి ఉండేది. రోగులు కూడా వందమందికి మించి వచ్చే పరిస్థితి లేదు. దీంతో తరచు వైద్యుల తీరు, వైద్యం పట్ల విమర్శలు వచ్చేవి. రెండేళ్ల వ్యవధిలో చాలా మార్పులు వచ్చాయి. ఇప్పుడు ఓపీ 300కు దాటి పోతోంది. ప్రధానంగా సాధారణ వ్యాధులు, కంటి వైద్యం, చిన్న పిల్లల వైద్యం కోసం ఎక్కువ మంది వస్తున్నారు. ప్రధానంగా డాక్టర్ శశికాంత్ దగ్గర వైద్యం పొందేందుకు పెద్ద ఆసుపత్రుల కంటే ఎక్కువమంది బారులు తీరి ఉంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రోగుల రద్దీ తగ్గడం లేదు. మొత్తం ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులలో సగానికి పైగా ఓపీలు జనరల్ వైద్యుడు శశికాంత్ వద్దకు వస్తున్నారు. ఒకప్పుడు నిరుపేదలు మాత్రమే అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు వసుండగా ప్రస్తుతం మధ్యతరగతి ప్రజలు కూడా అత్యధిక సంఖ్యలోనే వస్తున్నారు. సోమ, శనివారాలలో రోగుల సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. దీనికితోడు ప్రభుత్వ వైద్యశాలలో మదర్‌థెరిస్సా మహిళా మండలి ఆధ్వర్యంలో రోగులకు వారంలో మూడు రోజుల పాటు మధ్యాహ్నం భోజనాన్ని కూడా సమకూరుస్తున్నారు. ఇక కంటి పరీక్షలలో అద్దంకికి ప్రత్యేక గుర్తింపు ఉంది. జిల్లాలో అత్యధిక మందికి కంటి పరీక్షలకు అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలోనే చూపించుకుంటున్నారు. ఇక వైద్యాధికారిగా డాక్టర్ నాగభూషణం చిన్న పిల్లల వ్యాధులకు ప్రత్యేక గుర్తింపు ఉంది. చంటి బిడ్డలతో వచ్చే వారు కూడా అధికంగానే ఉంటున్నారు. ఇక రోడ్డు ప్రమాద బాధితులు, స్త్రీల వైద్యం కోసం ప్రత్యేక వైద్యులు లేకపోవడం కొంతమేర ఇబ్బందిగా ఉంది. దీంతో చిన్నపాటి సమస్య ఉన్నా ఒంగోలుకు రిఫర్ చేస్తున్నారు. ఆ రెండు పోస్టులను భర్తీ చేస్తే అద్దంకి వైద్యశాలలో రోగులకు మెరుగైన సేవలు అందే అవ కాశం ఉంది. ఇక 4వ తరగతి సిబ్బంది కొరతతో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టే అవకాశం లేకుండా పోయింది. మందులు కూడా సరిపడా ఉండటం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను, నాల్గవ తరగతి సిబ్బందిని నియమించాలని కోరుతున్నారు.


ఆసుపత్రికి అధికసంఖ్యలో తరలివచ్చిన రోగులు


వైద్యసేవలందిస్తున్న డాక్టర్ శశికాంత్

రోగుల సంఖ్య బాగా పెరిగింది



గతం తో పోల్చుకుంటే ప్రస్తుతం రోగుల సంఖ్య బాగా పెరిగింది. మరికొన్ని విభాగాలకు సంబంధించి వైద్యులను కేటాయిస్తే సేవలు మరింత అందించేందుకు అవకాశం ఉంటుంది. త్వరలో మత్తు, స్త్రీల వైద్య నిపుణులు పోస్టులు భర్తీ చేయనున్నారు.

- డాక్టర్ నాగభూషణం, వైద్యాధికారి

వైద్య సేవలు బాగా ఉంటున్నాయి



ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు బాగా ఉండటంతో రోగుల సంఖ్య పెరిగింది. అయితే వసతులు మరికొన్ని కల్పించడంతో పాటు మరికొంతమంది వైద్యులను నియమిస్తే మరిన్ని వైద్య సేవలు అందే అవకాశం ఉంది.

-తంగెళ్ల నరసింగరావు, అద్దంకి

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr
2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above
3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above
4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these
5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks
6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI
7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters
8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these
9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these
10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these
11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969
12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above
13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%
14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?**
a) 51% b) 74 % c) 26% d) 49% e) None
15. **Banks normally issue shares in which method?**
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods
16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these
17. **What is "Floating rate loan"?**
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these
18. **What is "Term loan"?**
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these
19. **Interest shall be charged on all advances at which period?**
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these
20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these
21. **The MCLR shall comprise, which of the following?**
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above
22. **What is "Bulk Deposit"?**
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

23. **What is "Composite Cash Credit?**
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these
24. **What is "Current Account"?**
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these
25. **What is "Daily product"?**
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these
26. **What is "Demand deposit"?**
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these
27. **What is "Notice deposit"?**
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these
28. **What is "Scheduled commercial Bank"?**
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) d	14) b	19) a	24) a
		10) d	15) e	20) a	25) b
1) a	5) e	11) b	16) a	21) e	26) b
2) e	6) a	12) e	17) a	22) a	27) b
3) e	7) a	13) b	18) b	23) b	28) a
4) d	8) a				

ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$
2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2
3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం
4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$
5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2
6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు
7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు
8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్
9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్
10. పాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్ఫరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్
11. పాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం
12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO
13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3
14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C
15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు
16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2
17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్
18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$
19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం
20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O
21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు
22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3
23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్
24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్
25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం
26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2
27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) భాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం
28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు
29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%
30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం
31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్
32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) a - కిరణాలు బి) b - కిరణాలు
సి) g- కిరణాలు డి) ఏదీకాదు
33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం
34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెప్లాన్ డి) గ్లాస్
35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం
36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు
37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) a - కిరణాలు బి) b - కిరణాలు
సి) g- కిరణాలు డి) X - కిరణాలు
38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్
39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్
40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం
41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్
42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ
43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్
44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రాన్షియం డి) పాదరసం
45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్
46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం
47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు
48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్
49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి


తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్‌ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.
విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత:హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఏసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్



ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ ఛైల్డ్ రైట్స్ లా / కన్జ్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

నవంబర్‌లోగా స్త్రీశక్తి భవనం పూర్తి

పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లలచెరువు స్త్రీశక్తి భవనానికి వెంటనే పనులు ప్రారంభించి నవంబర్‌లోగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామని జిల్లా పార్ ఎస్‌ఈ చంద్రశేఖరయ్య అన్నారు. గురువారం భవనాన్ని ఆయన పరిశీలించారు. ఐదేళ్లగా భవనం పూర్తికాకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట పీఆర్ ఈఈ జయరామ దాసు, ఏఈ భాస్కర్‌రావు ఉన్నారు.

ఫసల్ బీమా..ధీమా ఇచ్చేనా?

- గతేడాది బీమా ప్రశ్నార్థకం
- ప్రస్తుతం ముగిసిన గడువు
- సగం కూడా కట్టని రైతులు
- సహకరించని బ్యాంకర్లు



ఎండిపోయిన పంట

త్రిపురాంతకం: కరువు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోతున్న రైతులకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా రైతులకు ఏమాత్రం ధీమా అందిస్తుందోనని రైతులు ఎదురు చూస్తున్నారు. గతేడాది ఫసల్ బీమాలో రైతులు పెద్ద మొత్తంలో ప్రీమియం చెల్లించారు. ఏడాది గడచినా దానికి సంబంధించిన నగదు ఇప్పటికీ రైతులకు చేరలేదు. పొలం సాగు కోసం దుక్కికి, విత్తనాల కొనుగోలుకు, ఎరువులు, పురుగు మందులకు, కూలీలకు పెద్ద మొత్తంలో ఖర్చు చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు, కరువుతో రైతులు పూర్తిగా నష్టపోయారు. దీనికితోడు చాలా మంది రైతులు అప్పులు చేసి మరీ ఫసల్ బీమా చెల్లించారు. ఇప్పటికీ బీమా నగదు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలావుంటే ప్రస్తుత సీజన్‌లో ఫసల్ బీమా చెల్లించేందుకు రైతులు గత మూడు రోజులుగా వ్యవసాయ శాఖ కార్యాలయం, బ్యాంకులు, మీసేవా కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రైతులు బ్యాంకులలో డీడీలు కట్టేందుకు క్యూలు కడుతున్నా పనులు కావడంలేదు. ఎస్‌బీఐలో డీడీ ప్రింటర్ పనిచేయక ఇబ్బంది నెలకొంది. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది వ్యక్తిగతంగా డీడీలు ఇవ్వలేమనడంతో రైతులు తీవ్రంగా నిరాశ చెందారు. ఇన్సూరెన్సు కంపెనీ వారు గ్రూప్‌గా ప్రీమియం వద్దంటున్నారు. బ్యాంకర్లు సహకరించక, మీసేవా ఇతర ఆన్‌లైన్ పనిచేయక సగం మంది ప్రీమియం చెల్లించలేకపోయారు. సోమవారంతో ప్రీమియం గడువు ముగిసినా కేవలం రెండు వేల మంది రైతులు మాత్రమే ప్రీమియం చెల్లించగలిగారు. ఇంకా రెండు వేలమందికిపైగా రైతులు బీమాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటి వరకు మండలంలో కందికి మూడు వేల ఎకరాల్లో, పత్తికి వేయి ఎకరాల్లో, వరికి 500 ఎకరాల్లో మొక్కజొన్నకు 50 ఎకరాల్లో, ఆముదంకు 10 ఎకరాల్లో ప్రీమియం చెల్లించారు. ఇంకా రైతులు ప్రీమియం కట్టేందుకు ముందుకు వస్తున్నందున గడువును పెంచాలని రైతులు, రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

మిర్చి రైతులకు అదనపు సాయం అందించాలి

త్రిపురాంతకం: బహిరంగ మార్కెట్‌లో మిర్చి ధర పతనం కావటంతో రైతులను ఆదుకోవటానికి ప్రభుత్వం అదనపు ధర చెల్లించాలని ఏపీ మిర్చి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్కో రైతుకు 20 క్వింటాళ్ల వరకు గరిష్ఠంగా క్వింటాకు రూ.1500 చొప్పున సహాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, ఇంకా 16 వేల మంది రైతులకు సుమారు రూ.40 కోట్ల జమ చేయాల్సి ఉందని ఆయన అన్నారు. ఆ సొమ్మును వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

మూర్ఛతో గిరిజన యువకుడి మృతి

పెద్ద దోర్నాల: మూర్ఛ వ్యాధితో గిరిజన యువకుడు దాసరి అంకన్న (31) మృతి చెందిన సంఘటన కొత్తూరు గూడెంలో గురువారం జరిగింది. వెంటనే ఐటీడీఏ పీవో మురళి రూ.5వేలు అంత్యక్రియలకు అందజేశారు. కార్యక్రమంలో ఏపీవో అహమ్మద్ పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలు

త్రిపురాంతకం: పేకాట, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పలువురికి జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ఎస్ఐ త్యాగరాజు తెలిపారు. పేకాటలో నలుగురికి వారం జైలు, రూ.300 జరిమానా, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో కొందరికి 10 రోజులు జైలు, రూ.600 జరిమానాను అడిషినల్ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సియాజ్ ఖాన్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఉపాధ్యాయునికి సత్కారం

పెద్దారవీడు: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బదిలీపై వెళ్తున్న సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.బాలాజీ కు మార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యావనరుల శాఖాధికారి సీహెచ్‌పీ వెంకటరెడ్డి మాట్లాడుతూ హెచ్ఎం సేవలను కొనియాడారు. నూతనంగా జిల్లా జనరల్ సెక్రటరిగా ఎన్నికైన యం ఇ ఓ సిహెచ్‌పి వెంకటరెడ్డికి పాఠశాల ఉపాధ్యాయులు నూతన ప్రధానోపాధ్యాయులు బి. శ్రీరాములరెడ్డి ఆధ్వర్యంలో ఎంతవోను సన్మానించారు. కార్యక్రమంలో వైవీ రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు అరుణ్ కుమార్, చెన్నారెడ్డి, రామకృష్ణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

పెద్దారవీడు: సిద్దినాయునిపల్లిలోని మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జిల్లా సేవాదళ్ ఛైర్మన్ తడికమళ్ళ బాలసుబ్బారావు ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం డా.శ్రీరామ్‌చంద్రమూర్తి సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, అనంతరెడ్డి, వెంకటరెడ్డి, విద్యాకమిటీ ఛైర్మన్ శ్రీను పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీ తరగతుల నిర్వహణపై వాగ్వివాదం

ఎమ్మెల్యే డేవిడ్‌రాజు హామీతో ఆందోళన విరమించిన విద్యార్థులు



రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు

ఎర్రగొండపాలెం : ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, జూనియర్ ప్రిన్సిపాల్, అధ్యాపకుల మధ్య షిఫ్ట్ విధానంపై వాగ్వివాదం జరిగింది. జూనియర్ కాలేజీ భవనంలో డిగ్రీ తరగతులు నిర్వహించడానికి వీలులేదని, ఖాళీ చేసి వెళ్లాలని జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వై.బాలశంకరయ్య అన్నారు. దీందీ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్, విద్యార్థులు వాగ్వివాదానికి దిగారు. అక్కడితో ఆగని డిగ్రీ కాలేజీ విద్యార్థులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. విషయం తెల్సుకున్న ఎస్ఐ శ్రీనివాసరావు విద్యార్థులకు, అధ్యాపకులకు నచ్చచెప్పారు. అక్కడి నుంచి విద్యార్థులు ఎమ్మెల్యే డేవిడ్‌రాజు ఇంటికి చేరుకున్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే స్పందిస్తూ భవన నిర్మాణం పూర్తయ్యేవరకూ అక్కడే తరగతులు నిర్వహించుకుంటారని జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌కు ఎమ్మెల్యే డేవిడ్‌రాజు ఫోన్‌లో సూచించారు. అనంతరం విద్యార్థులు ఆందోళన విరమించారు.



ఎమ్మెల్యేని కలిసి నీటి సమస్యను చెప్తున్న మహిళలు

నీటి సమస్యపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

ఎర్రగొండపాలెం : బీసీ కాలనీలో తాగునీటి సమస్యపై మహిళలు ఎమ్మెల్యే డేవిడ్‌రాజుకు గురువారం ఫిర్యాదు చేశారు. బోరులో మోటార్‌ను ఆరు నెలల క్రితం పంచాయతీ వారు తీసుకెళ్లారని, అప్పటి నుంచి నీటి సమస్య తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ రెండు రోజుల్లో బోరు డ్రిల్లింగ్ వేయించి, మోటార్ వేయించి నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరెడ్డిని ఆదేశించారు. అప్పటి వరకు ట్యాంకరుతో నీటిని సరఫరా చేయాలని సూచించారు.

తల్లి పాలు బిడ్డకు అమృతం

త్రిపురాంతకం: తల్లిపాలు బిడ్డలకు అమృతమని, దేవుడు ఇచ్చిన వరమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ పద్మజ అన్నారు. మండలంలోని మిట్టపాలెం, రామసముద్రం గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత, పౌష్టికాహారం, వ్యాధి నిరోధక టీకాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, అంగన్ వాడీటీచర్లు ఎం.రమాదేవి, ఎన్సేరు రాణి, విజయలక్ష్మి, నాగరాజకుమారి, కళావతి, తల్లులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు : తల్లిపాలు బిడ్డకు అమృతం అని అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని ఐసీడీఎస్ సూపర్ వైజరు రత్నం అన్నారు. గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ముటుకుల , శింగుపల్లి గ్రామాలలో తల్లులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు మల్లీశ్వరి, ఆయాలు పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల: పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని సూపర్ వైజర్ అన్నపూర్ణ అన్నారు. ఐనముక్కల అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యకర్తలు లక్ష్మమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దారవీడు: గొబ్బూరులోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో షేక్ రమిజాభాను మాట్లాడుతూ తల్లిపాలు, ముర్రుపాల ఆవశ్యకతను వివరించారు. మద్దలకట్టలో సూపర్ వైజర్ హేమలత ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఐఈఎస్ కృష్ణవేణి, కార్యకర్తలు నాగలక్ష్మి, రంగలక్ష్మి, అన్నపూర్ణ, హైమావతి, గర్భిణులు పాల్గొన్నారు.

పీఎం ఆవాస్ యోజనకు ఎంపిక

పుల్లలచెరువు : స్మార్ట పల్స్ సర్వే ఆధారంగా ఇళ్ల లేని నిరుపేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నూతన ఇళ్ల నిర్మాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం.రవికుమార్ అన్నారు. గురువారం మండలంలోని శతకోడు, కొమరోలు గ్రామ పంచాయతీల్లో లబ్ధిదారుల ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షలు మంజూరు చేస్తుందని అన్నారు.

శతకోడులో 359 మందికి గాను 351, కొమరోలులో 121 మందికి గాను 113 మంది లబ్ధిదారులను ఎం పిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రమణమూర్తి, ఏఆర్ఐ వీరయ్య, ఎంపీడీవో సూపరింటెండెంట్ గం గాధర రావు, కార్యదర్శులు పూర్ణచంద్రరావు, వీరస్వామిరెడ్డి, వీఆర్వో కేశవరావు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

8 బాల్య వివాహాలను అడ్డుకున్న అధికారులు

ఎర్రగొండపాలెం : వేర్వేరు గ్రామాల్లో 8 బాల్య వివాహలను అధికారులు అడ్డుకున్నారు. ఎర్రగొండపాలెం మండలం తమ్ము డపల్లి, వీరాయిపాలెం, పుల్లలచెరువు మండలం ముటుకుల గ్రామంలో జరుపతలపెట్టిన బాల్య వివాహాలను ఐసీడీఎస్ అధికారి వి.వెంకటలక్ష్మమ్మ పోలీసుల సహకారంతో వెళ్లి నిలిపివేయించారు. ఇరుపక్షాల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ రత్నకుమారి పాల్గొన్నారు. వీరాయిపాలెంలో నలుగురు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిలకు పెళ్లిచేయాలని చూడగా సీడీపీవో వెంకటలక్ష్మమ్మ ఇచ్చిన సమాచారంతో ఎస్ఐ శ్రీనివాసరావు సిబ్బందితో వెళ్లి అడ్డుకున్నారు. అలాగే ముటుకులలో జరుగుతున్న బాల్య వివాహాన్ని ఎస్ఐ మాధవరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అడ్డుకున్నారు.

సాగులో మెళకువలు పాటించాలి

పుల్లలచెరువు : రైతులు పంటల సాగులో మెళకువలు పాటిస్తే మంచి సాధించవచ్చునని స హాయ వ్యవసాయ సంచాలకులు డి.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పీఆర్‌సీ తాండాలో ఖరీఫ్ 2017 శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ విత్తన పథకం కింద రైతులకు విత్తనలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏవో డి.జవహర్‌లాల్‌నాయక్, ఎంపీఈవో రమేష్ పాల్గొన్నారు.

నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

పొదిలి : వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం సభ్యులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు కుంకుమ అర్చన, మోహన్ పూర్ణ సాయిరాం శర్మ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున మహిళలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

ఆక్రమణలో చెరువు అలుగు

- యథేచ్ఛగా ఇళ్ల నిర్మాణం
- పట్టించుకోని ఇరిగేషన్, మున్సిపల్ శాఖ అధికారులు
- పైపెచ్చు పన్నుల విధింపు

మార్కాపురంవన్‌టౌన్ : మార్కాపురం చెరువుకు నీరు వచ్చి పూర్తిగా నిండితే ఎక్కువైన నీరు పోయేందుకు అలుగును నిర్మించారు. దాదాపు కొన్ని వందల సంవత్సరాల క్రితమే దీని నిర్మాణం జరిపారు. దూర దృష్టితో ఆలోచించి నిర్మించిన ఈ నిర్మాణం కొందరు స్వార్థ పరుల కురచబుద్ధితో కుంచించుకుపోయింది. రేడియో స్టేషన్ ఎదురు నుంచి ఉన్న అలుగు దాదాపు చిన్న మసీదు వరకు ఉంది. దీనిని కొంత మంది ఆక్రమించి యథేచ్ఛగా ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఐపు స్టాండు అ వసరాల కోసం అలుగు సగ భాగాన్ని పూడ్చివేశారు. అలుగు అటు వైపు ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకొని ఎవరికి వారే నిర్మాణాలు చేసుకున్నారు. అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాల్సిన మున్సిపల్ సిబ్బంది, అధికారులు చూసి చూడనట్లు వదిలివేసి వాటికి పన్నులు విధించి సక్రమ కట్టడాలుగా నిరూపించేందుకు యథావిధిగా సహకరిస్తున్నారు. 3వ వార్డు మరు


జీపు స్టాండ్ కోసం పూడ్చిన అలుగు


ఆక్రమణకు గురైన మార్కాపురం చెరువు అలుగు

గుదొడ్డి వద్ద గల నడక బ్రిడ్జి ఆనుకొని ఒక వ్యక్తి నిర్భయంగా ఇటీవల నిర్మాణం చేపట్టాడు. అయినా మున్సిపల్ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడలేదు. నీటి పారుదల శాఖకు చెందిన ఈ అలుగును ఆ శాఖ అధికారులు ఏనాడు పట్టించుకోలేదు. అలుగులో మురుగు పారుతూ వ్యాధులకు నిలయంగా మారింది. కాలక్రమేనా ఆక్రమణలతో అలుగు మాయమయ్యే ప్రమాదం ఉంది.

రాఘవేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు

మార్కాపురంవన్‌టౌన్ : స్థానిక 24వ వార్డులో వెలసిన శ్రీ గురు రాఘవేంద్ర స్వామికి గురువారం ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు బిళిగిరి రాఘవేంద్రాచార్యులు ఉదయం అభిషేకం, పంచామృతాభిషేకం, లక్ష్మినారాయణ సాల గ్రామ పూజ, కవచాలంకారం, పుష్పాలంకారం, మహా నైవేద్యం, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం మహిళా భక్త బృందం నిర్వహించిన భజన, ఆధ్యాత్మిక చింతనలో ముంచి వేసింది. అనంతరం ఉత్సవ రాయుల ఊరేగింపు నిర్వహించారు. స్వస్థివాచన, తీర్థ ప్రసాద వినియోగం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరైన స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. రాఘవేంద్ర స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద పంపిణీ నిర్వహించారు.

తల్లిపాలు అమృతం

పొదిలి :తల్లిపాలు వారోత్సవాలలో పురష్కరించుకొని గురువారం బాలాజీ నగర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ తల్లిపాలు అమృతంతో సమానమన్నారు. ప్రసవించిన గంటలోగా బిడ్డకు పాలు ఇవ్వాలన్నారు. పిల్లలకు అవకాశం ఉన్నని రోజులు తల్లి పాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అమలకుమారి, అనురాధ, శైలజ, పొదిలి మండల అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు శోభరాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంవన్‌టౌన్: ప్రపంచంలో కల్తీ లేనివి తల్లిపాలేనని సీడీపీవో రమిజాభాను అన్నారు. గోగులదిన్నె, కె. కొత్తపల్లి, కొండేపల్లి అంగన్ వాడీ కేంద్రాలలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు అన్నపూర్ణ, హారతి, సుబ్బమ్మ పాల్గొన్నారు. గోగులదిన్నె అంగన్‌వాడీలో అన్నప్రాసన నిర్వహించారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాగించాలని అర్బన్ సీడీపీవో లక్ష్మీదేవి అన్నారు. శివాజీనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలు పోషకాహారంపై వివరించారు. సూపర్ వైజర్లు నీలోఫర్, రమిజాబీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలపై ఫ్యాప్టో ధర్నా


మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న సంఘ నేతలు

మార్కాపురంవన్‌టౌన్ : మున్సిపల్ పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల ఫ్యాప్టో ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో కార్పొరేట్ తరహా విద్యా విధానం పేరుతో ప్రయోగాలు చేస్తున్నారని, తెలుగు మీడియం రద్దు చేస్తున్నారని, తెలుగు మీడియంలో నేటికీ కొనసాగుతున్న వారికి పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో అన్ని తరగతులకు తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్‌కు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులలో ఉన్న అసం బద్ధాలను సవరించాలన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసి స్టెంట్ పోస్టులు మంజూరు చేయాలన్నారు. ఉన్నతీకరించిన పండితులు, పీఈటీల పోస్టులను పదోన్నతుల ద్వా రా పూరించాలన్నారు. ఉపాధ్యాయులను ఏకీకృత సర్వీసు రూల్స్ పరిధిలో తేవాలన్నారు. జీపీఎఫ్ సౌకర్యం క ల్పించాలని, ఉర్దూ పాఠశాలలో స్కూ ల్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేయాలన్నారు. ఈ-టెక్నో స్కూల్ పద్ధతిని విరమించుకోవాలన్నారు. పట్టణీకరణ వలన పెరిగిన జనాభాకు అనుగుణంగా శివార్లు, కొత్త కాలనీలలో పాఠశాలలు ప్రారంభించి టీచర్ పోస్టులు మంజూరు చేయాలన్నారు. పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు, 6వ వార్డు కౌన్సిలర్ వక్కలగడ్డ మల్లికార్జున్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ ధర్నాలో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఒద్దుల వీరారెడ్డి, నాయకులు తాటిపర్తి సత్యనారాయణరెడ్డి, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఎర్రయ్య, అసోసియేట్ అధ్యక్షులు వై. ఓబయ్యనాయుడు, యూటీఎఫ్ పట్టణ గౌరవాధ్యక్షుడు కె.నవరత్నం, ప్రధాన కార్యదర్శి ఎన్ఎస్ఏఎల్ రవికుమార్, కోశాధికారి వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు

ఉత్తమ బోధనతోనే గుర్తింపు

కొనకనమిట్ల : ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యా బోధన అందించినట్లయితే చిరస్థాయిగా గుర్తుండి పోతారని ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నారికట్ల గ్రామంలో పనిచేస్తూ ఇటీవల బదిలపై వెళ్లిన కాసు తిరపతిరెడ్డి, శైలజ, కృపారావు ఉపాధ్యాయులను ఎంపీపీ, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. జడ్పీటీసీ మెట్టు వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో దీటైన బోధన అందిస్తున్నారన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ శిరుగూరి దానమ్మ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యయులు కాకునూరి యలమందారెడ్డి, రమణారెడ్డి, యంపిటిసి, పాఠశాల యస్‌యంసి చైర్మన్ తోటా శ్రీనివాసులు, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ శనివారపు చెంచిరెడ్డి, చినారకట్ల సొసైటీ సీఈవో యడవల్లి చినమస్తాన్, హెల్త్ అసిస్టెంట్ చిట్టిబాబు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నయ్య దేవస్థాన షాపుల వేలం

మార్కాపురంవన్‌టౌన్: శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయానికి సంబంధించిన షాపులు, ఖాళీ స్థలాలకు ఆలయ ప్రాంగణంలో గురువారం వేలం పాట నిర్వహించారు. షాపు నెంబరు 1కి నెలకు 3,700 పాట బి.సుబ్బారావు పాడారు. 2వ షాపు వాయిదా వేశారు. 3వ ఐటమ్ ఖాళీ స్థలం యం. రాఘవేంద్రరావు 10 వేలకు, 4వ ఖాళీ స్థలం యం. రవికుమార్ 5 వేలకు, 5వ స్థలం టి. ప్రసాదు 3,500 ల కు, 6వ స్థలం కృష్ణమూర్తిలు రూ.8 వేలకు పాడుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ యక్కలి కాశీవిశ్వనాథం, ఇన్‌స్పెక్టర్ జీపీ సత్యనారాయణ, ఈవో రమేష్, సిబ్బంది పాల్గొన్నారు. త

టీకాతో ఆరోగ్యం

త్రిపురాంతకం: ఎంఆర్ టీకాతో విద్యార్థులు మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని కంకనాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసులు అన్నారు. పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో విద్యార్థులకు గురువారం ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగభూషణం, మాధవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చైనా వస్తువులు కొనుగోలు చేయవద్దు

మార్కాపురంవన్‌టౌన్: చైనా దేశానికి చెందిన వస్తువులు, రాఖీపౌర్ణమి సందర్భంగా చైనా రాఖీలు కొనవద్దని ఏబీవీపీ నాయకుడు ప్రముఖ్ మూర్తి పిలుపునిచ్చారు. వీహెచ్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చైనా మనదేశంలోకి చొచ్చుకురావటానికి కుట్రలు పన్నుతున్నదని పాకిస్థాన్‌కు మద్దతుగా నిలుస్తున్నదని అన్నారు. అలాంటి చైనా వస్తువులను మనం బహిష్కరించాలన్నారు.

మైక్రోవేవ్‌పై శిక్షణ

మార్కాపురంవన్‌టౌన్: స్థానిక ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బీటెక్, ఈసీఈ విద్యార్థులకు మైక్రోవేవ్ తరంగాల అంశంపై, ఉపయోగాలపై మాటెక్ సొల్యూషన్ కంపెనీకి చెందిన ట్రైనర్ సుధాకర్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస నాయక్, ఈసీఈ విభాగ అధిపతి మాధురి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ముమ్మరంగా టీకాలు

మార్కాపురంవన్‌టౌన్ : తట్టు, పొంగు వ్యాధులు నివారించేందుకు ప్రభుత్వం టీకాలను వేస్తుందని, దీనిని పిల్లలు సద్వినియోగ పర్చుకోవాలని కమలా విద్యా సంస్థల వైస్ చైర్మన్ పెనుగొండ పవన్‌కుమార్ అన్నారు. కమలా పాఠశాలలో గురువారం విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ పెనుగొండ కేశవరావు పాల్గొన్నారు. జీఎంఆర్ పాఠశాలలో కరస్పాండెంట్ జీవీ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు టీకాలు వేశారు.

వర్క్‌షాపు సద్వినియోగం చేసుకోవాలి

మార్కాపురంవన్‌టౌన్: ఇందిరా ఇం జనీరింగ్ కళాశాలలో బీటెక్, సివిల్, మెకానికల్ విద్యార్థులకు 5, 6 తేదీల్లో వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ వె న్నా హనుమారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

పాఠశాలకు గేటు బహూకరణ

త్రిపురాంతకం: మండల కేంద్రంలోని ఎన్ఎస్పీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు రూ.25వేల విలువైన గేటును గొల్లపల్లి గ్రామానికి చెందిన దూపాటి చిన్న కాశమ్మ వెంకట చంద్రకుమార్ గురువారం ఎంఈవో మల్లికార్జున్‌నాయక్‌కు బహూకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు పద్మనాభరెడ్డి, సురేష్, లక్ష్మణమూ ర్తి తదితరులు పాల్గొన్నారు.

• సినిమాలు

మార్కాపురం


శ్రీనివాస	- వైశాకం
రాధాకృష్ణ	- డిజె
సాయిబాలాజి	- ఫిదా
విశ్వేశ్వర	- దండుపాళ్యం-2
జగదీశ్వరీ	- గౌతమ్‌నంద
విజయా	- నిన్ను కోరి

పొదిలి

వెంకటేశ్వర	- ఫిదా
హరికృష్ణ	- గౌతమ్‌నంద
రాఘవేంద్ర	- పటేల్ ఎస్ఐఆర్

టంగ్ ట్విస్టర్స్

1. There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి





హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్న గ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

గోల్ఫ్ సాధించాడు

పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్ఆర్ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసివేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతేకాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్



నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!



మీకుతెలుసా?


'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.



రంగులు అద్దండి



బొమ్మ గీయండి



ఔనా!



- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.

శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

- 2013 – వరల్డ్ మాస్టర్స్ ఆఫ్ జూనియర్ గోల్ఫ్
- 2015 – జూనియర్ వరల్డ్ గోల్ఫ్ చాంపియన్‌షిప్
- 2016 – యూరోపియన్ జూనియర్ చాంపియన్‌షిప్
- 2017 – వెస్ట్‌బెంగాల్ జూనియర్ బాయ్స్ గోల్ఫ్ చాంపియన్‌షిప్

చినుకు చింత

ఒంగోలు,ఆంధ్రజ్యోతి : జిల్లాలో వర్షాధారంతోనే పంటల సాగు అధికం. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా ఏ పంట సాగుకు సూచించినా వర్షం పడితే తప్ప అవి చేతికి అందే అవకాశం లేదు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ జూన్ నుంచి సెప్టెంబరు ఆఖరు వరకు పరిగణనలోకి తీసుకుంటారు. ఈ సమయంలో సుమారు 2.43 లక్షల హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగు అవుతాయి. అందులో జూన్‌లో తొలకరి పైర్లు అయిన సజ్జ, నువ్వు, పెసర అలాగే ఆగస్టు నెలల్లో కీలక పంటలైన కంది, పత్తి ఇతర పశుగ్రాస పంటలు సాగు చేస్తారు. అలా ఈ సమయానికి సుమారు లక్ష హెక్టార్లలో పంటలు సాగు కావాలి. అలాగే ఆగస్టులో కంది, పత్తి జోరు పెరగడంతో పాటు మిర్చి, మినుము ఆముదం వంటి సాగు చేస్తారు. అలాంటిది వర్షాలు లేక ఖరీఫ్ సాగు ముందుకు సాగడం లేదు.

జిల్లాలో తాజా పరిస్థితి పరిశీలిస్తే..

16 మండలాల్లో తీవ్ర వర్షాభావం నెలకొంది. పెద్దారవీడు, కొత్తపట్నం, దోర్నాల, మార్కాపురం, నాగులుప్పలపాడు, సంతనూతలపాడు, కారంచేడు, మర్రిపూడి, కొమరోలు, తర్లుబాడు, వేటపాలెం తదితర మండలాల్లో సాధారణ వర్షపాతం కన్నా 20నుంచి 50శాతం తక్కువగా నమోదు అయింది. అలాగే 26 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు అయినా మూడేళ్లుగా ఎప్పటికప్పుడు అరకొర వర్షాలే కురియడంతో ప్రస్తుతం ఆ ప్రాంతంలో కురిసిన జల్లులతో పెద్దగా భూములు పదునెక్కిన దాఖలాలు లేవు. కేవలం 14 మండలాల్లో మాత్రమే ఇప్పటి వరకు కురియాల్సిన వర్షం కన్నా అంతోఇంతో ఎక్కువ ఉన్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో భారీ వర్షం కురిస్తే తప్ప సాగుకు ఉపకరించే అవకాశం కనిపించడం లేదు. మొత్తం 2.43 లక్షల హెక్టార్లకుగాను ఈ సమయానికి సుమారు లక్షహెక్టార్లలో సాగు కావాల్సి ఉండగా కేవలం 45,283 హెక్టార్లలో మాత్రమే సాగైంది. మొత్తం విస్తీర్ణంలో అవి కేవలం 19శాతం మాత్రమే కాగా ప్రస్తుత వాతావరణ పరిస్థితి పరిశీలిస్తే వేసవిని తలపిస్తూ ఎండలు కాస్తున్నాయి. అక్కడక్కడా వర్షాలు పడుతున్నా దీర్ఘకాలంగా సరైన వర్షం లేకపోవడంతో ప్రస్తుతం వర్షం ఏమాత్రం సరిపోవడం లేదు. దీంతో ప్రధాన పంటలైన కంది, పత్తి వంటి వాటి సాగు ముందుకు సాగకపోతుండగా ఇప్పటికే సాగైన తొలకరి ఇతర పైర్లు సైతం ఎండిపోతున్నాయి. తొలకరిలో సుమారు 13వేల హెక్టార్లలో సాగైన నువ్వు, పెసర. సజ్జ వంటి పైర్లతో పాటు మరో మూడున్నర వేల హెక్టార్లలో వేసిన పశుగ్రాస ఇతర పంటలు ఎండిపోతున్నాయి. ఇక విస్తారంగా సాగు కావాల్సిన కంది, పత్తి సాగు ఏమాత్రం కదలడం లేదు. కంది సాధారణ సాగు విస్తీర్ణం 65వేల హెక్టార్లు కాగా గత ఏడాది 92వేల హెక్టార్లలో సాగు చేశారు. అలాంటిది ఈ ఏడాది ఇప్పటి వరకు 13వేల హెక్టార్లలో మాత్రమే సాగు కాగా అది కూడా పలు ప్రాంతాల్లో ఇప్పటికే వాడిపోతున్నది. మరో ప్రధానమైనది పత్తి పంట కాగా దాదాపు 58వేల హెక్టార్లలో ఈ పంట సాగు కావాల్సి ఉండగా కేవలం 9వేల హెక్టార్లలో మాత్రమే సాగైంది. అది కూడా వాడుముఖం పట్టింది. ఈనెల 15లోపు మాత్రమే ఈ పంట సాగుకు అవకాశం ఉండటంతో ఇక పత్తి సాగు కష్టంగానే తెలుస్తున్నది.

వేసవిని తలపిస్తూ ఎండలు

ఇదిలా ఉండగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితి ఉండటంతో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళికలు ఇవ్వాలని తదనుగుణంగా రాయితీపై విత్తనాలు, ఇతరత్రా ఉపకరణాలు అందిస్తామని ప్రభుత్వం చెప్తున్నది. ఆ మేరకు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల నుంచి జిల్లా అధికారులకు ఆదేశాలు కూడా వచ్చాయి. తదనుగుణంగా జేడీఏ మురళీకృష్ణ నేతృత్వంలో వ్యవసాయ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో కలిసి కూడా చర్చించారు. అయితే వర్షాలే లేకపోతే ప్రత్యామ్నాయంగా ఏ పంటలు సాగుకు సిఫార్సు చేయాలన్నది అర్థం కాక ఆ శాఖ అధికారులు తలపట్టుకుంటున్నారు. గత అనుభవాల ప్రకారం సెప్టెంబరు ఆఖరు వరకు జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో కంది, మిర్చి సాగుకు అనుకూల వాతావరణం ఉంటుంది. సాగు నీరు అందుబాటులో ఉంటే వరి సాగు చేస్తారు. అయితే ప్రస్తుత వాతావరణ పరిస్థితి పరిశీలిస్తే వేసవిని తలపిస్తూ ఎండలు ఉంటున్నాయి. నిత్యం 36నుంచి 39 డిగ్రీలు గరిష్ఠ, 26నుంచి 29 డిగ్రీలు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీని వల్ల అడపా దడపా కురిసే వర్షాలకు భూమిలో ఉండే తేమ కూడా అవిరైపోతున్నది. అలాగే ఇప్పట్లో వర్షాలు పడే సూచనలు కనిపించడం లేదు. ఇలాంటి వాతావరణ పరిస్థితులతో ప్రత్యామ్నాయంగా రైతులకు కాస్తంత రాబడి ఉండేలా ఏ పంట సాగుకు సిఫార్సు చేసే ధైర్యం వ్యవసాయ శాఖ అధికారులు చేయలేక పోతున్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రణాళిక

ప్రస్తుతం జిల్లాలో వ్యవసాయ సీజన్, ప్రభుత్వ ఆదేశాలపై జేడీఏ మురళీకృష్ణ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు భిన్నమైన వాతావరణ పరిస్థితులు జిల్లాలో ఉన్నాయన్నారు. ఇతర జిల్లాల్లో ఆలస్యంగానైనా సాగునీరు అందుబాటులోకి రావడం, వర్షాలు కురియడానికి అవకాశం ఉండటం వల్ల తదనుగుణంగా సాగుకు అనుకూలమైన పంటల సాగుకు ప్రణాళిక రూపొందిస్తారన్నారు. అయితే జిల్లాలో మంచి వర్షం కురిస్తే తప్ప ఏ పంట అయినా సాగుకు అవకాశం లేదని అందువల్ల ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక పై వ్యవసాయ శాఖ అధికారుల్లోనూ కొంత ఆయోమయం కనిపిస్తున్న మాట వాస్తవమేనన్నారు దీనిపై అందరూ అధికారులతో చర్చించి మండలాల వారీ పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు ఇవ్వాలని సూచించామని తదనుగుణంగా ప్రభుత్వానికి నివేదించి రాయితీపై విత్తనాలు ఇతర సహకారం రైతులకు అందేలా చూస్తామన్నారు. వర్షాలు ఇంకా ఆలస్యం జరిగితే అలసంద, జొన్న వంటివి సాగు అవకాశం ఉంటుందని చెప్పారు. జిల్లాలో నెలకొన్న వాతావరణ పరిస్థితుల్లో ఖరీఫ్ సాగు ముందుకు సాగక పోవడమే కాక ఏ పంట సాగుకు రైతులకు సూచనలు ఇవ్వాలో కూడా వ్యవసాయ శాఖకు అర్థం కాని గందరగోళ వాతావరణం నెలకొంది.

మన్నేరు.. కన్నీరు

కందుకూరు ప్రాంతంలో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. జీఎస్టీ ప్రభావంతో రాష్ట్రాల సరిహద్దులలో చెక్‌పోస్టుల తనిఖీలు లేకుండా పోవటం వారికి వరంగా మారింది. మన్నేరు నుంచి పెద్ద ఎత్తున మహానగరాలకు ఇసుక అక్రమ రవాణా చేస్తూ లక్షలరూపాయలు ఆర్జిస్తున్నారు. ఇసుకాసురులను కట్టడి చేయాల్సిన రెవెన్యూ, పోలీసు యంత్రాంగం చోద్యం చూస్తుండటంతో అక్రమ రవాణాకు అడ్డే లేకుండా పోతోంది. యంత్రాల సయాంతో విచ్చలవిడిగా తవ్వకాలు చేస్తుండటంతో మంచినీటి పథకాల బావులు, బోర్లు నిలువునా ఎండిపోతున్నాయి. ఫలితంగా ప్రజలు గుక్కెడు నీటికోసం దాహం కేకలు పెట్టాల్సిన దుస్థితి నెలకొంది.



వీఆర్‌కోటల వద్ద మన్నేరులో ఇసుక అక్రమ తవ్వకాలతో బయటపడిన మంచినీటి పథకం పైపులైను

కందుకూరు : మన్నేరు పరివాహకంలోని అనేక గ్రామాల పరిధిలో ఇటీవలికాలంలో ఇసుకాసురులు రెచ్చిపోయి తవ్వకాలు చేస్తున్నారు. గతంలో ఇసుక అక్రమ తవ్వకాలు లేని గ్రామాల పరిధిలోను అధికారుల అండదండలతో పలువురు ఇసుక వ్యాపారానికి తెర తీశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కందుకూరు మండలంలోని పాలూరు - దొండపాడు గ్రామాల పరిధిలో కొందరు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. పాలూరు - దొండపాడు పరిధిలో ఓ ప్రబుద్ధుడు తన పొలంలో ఇసుక తవ్వకునేందుకు మైనింగ్ శాఖ నుంచి అనుమతి తీసుకుని యధేచ్ఛగా మన్నేరులో ఇసుక తవ్వకాలు చేసి భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. వీఆర్ కోట, అన్నెబోయినపల్లి, అంగిరేకులపాడు, దప్పళంపాడు, మాచవరం, మొగిలిచర్ల తదితర గ్రామాల పరిధిలో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ తవ్వకాలు జరిపి బెంగళూరు, చెన్నై తదితర పట్టణాలకు లారీలతో తరలించేసి లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారు. వీఆర్ కోట, మొగిలిచర్ల వద్ద పెద్ద ఎత్తున యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరిపి ట్రాక్టర్లతో బయటకు తరలించి లారీలకు లోడ్ చేసి అక్రమ రవాణా చేస్తున్నారు.మండల కేంద్రమైన వలేటివారిపాలెంకు చెందిన ఓ అధికారపార్టీ నాయకుడు, చుండికి చెందిన మరో నాయకుడు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఒట్టిపోతున్న మంచినీటి పథకాలు

మన్నేరులో ఇసుక అక్రమ తవ్వకాలతో మంచినీటి పథకాల బావులు ఒట్టిపోతున్నాయి. మొగిలిచర్ల సమీపంలో మన్నేరులో చుండి - చెర్లోపాలెం సీపీడబ్ల్యూ మంచినీటి పథకం బావులు, బోర్లు ఉండగా అక్కడి నుంచే పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాల్లోని 40 గ్రామాలకు తాగునీరందించే చుండి - చెర్లోపాలెం రక్షిత పథకం బావులలో నీరు లేక సక్రమంగా నీరందని పరిస్థితితో అధికారులు నీటి కోసం భగీరథయత్నాలు చేస్తున్నారు. ఇసుక తవ్వకాలు పెద్ద ఎత్తున జరుగుతుండటంతో డీప్‌బోర్లు కూడా మొరాయించే పరిస్థితులు నెలకొన్నాయి. అయినప్పటికీ ఇసుకాసురుల వైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదు. అదేవిధంగా రాళ్లపాడు రిజర్వాయరుకి దిగువన రాళ్లపాడు - రోళ్లపాడు మంచినీటి పథకం బావుల సమీపంలోను ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. వీఆర్ కోట సమీపంలో ఇటీవల పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ప్రాంతానికి దగ్గర్లో విఆర్ కోట, అన్నెబోయినపల్లి, అంగిరేకులపాడు, సత్యనారాయణపురం తదితర గ్రామాలకు తాగునీరందించే మంచినీటి పథకాలు ఉండగా అవన్నీ ఒట్టిపోయే పరిస్థితి కనిపిస్తోంది.

ఉచిత ఇసుకతో లక్షల్లో సంపాదన

ప్రభుత్వం ఇసుకను ఉచితం చేయటంతో ఇదే అదనుగా ఇసుకాసురులు లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారు. మన్నేరులో ఎక్స్‌కవేటర్లతోను, మనుషుల సహాయంతోను ఇసుక తవ్వకాలు జరిపి ట్రాక్టర్లతో బయటకు తోలుతున్న వీరు జల్లెడ పట్టి లారీలకు లోడ్ చేసి బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లాంటి మహానగరాలతో పాటు రాష్ట్రంలోని పలు పట్టణాలకు తరలించి విక్రయాలు చేసుకుంటూ భారీగా లబ్ధి పొందుతున్నారు. జీఎస్టీ ప్రభావంతో రాష్ట్రాల రహదారులలో చెక్‌పోస్టుల తనిఖీలు లేకుండా పోవటంతో దర్జాగా ఇసుకను సరిహద్దులు దాటించేసి భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లా యంత్రాంగం తగినచర్యలు చేపట్టి ఇసుక అక్రమరవాణాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఏసీబీ కార్యాలయానికి స్థలం మంజూరు

రాష్ట్ర కేబినెట్ ఆమోద ముద్ర

ఒంగోలు క్రైం : ఆవినీతి నిరోధకశాఖ కార్యాలయం నిర్మాణానికి భూమి మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జిల్లాలో ప్రస్తుతం డీఆర్‌ఓ పాత బంగళాలో ఏసీబీ కార్యాలయం నడుస్తోంది. రెండు నెలల క్రితం ఏసీబీ అధికారులు కార్యాలయ నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసుకున్నారు. వారి అభ్యర్థన మేరకు ఒంగోలు రిమ్స్ వెనుక మామిడిపాలెం సర్వే నెంబరులో 20 సెంట్లు స్థలం మంజూరుకు గురువారం జరిగిన కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో అవినీతి నిరోధక శాఖకు సొంత భవనం ఏర్పాటు కానుంది.

వృద్ధుడి అనుమానాస్పద మృతి

ఒంగోలు క్రైం : వృద్ధుడు ఆనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. ఈ సంఘటన ఒంగోలు నగరంలోని ఏనుగు చెట్టు సమీపంలో గురువారం వెలుగుచూసింది. ఎఫ్‌డీసీ కొరియర్‌లో పనిచేస్తున్న కె. రామచంద్రరావు(60) అదే ప్రాంతంలో ఓ ఇంట్లో ఉంటున్న ఆయన రెండు రోజుల నుంచి ఇంటి తలుపు తీయలేదు. ఇంటి యజమాని దుర్వాసన రావడంతో వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై సమీముల్లా సంఘటనా స్థలాన్ని పరిశీలించి అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అయితే రామచంద్రరావు సహజంగా మృతి చెందాడా లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడా అన్నవిషయం వెల్లడికావాల్సిఉంది.

డివైడర్‌ను ఢీకొన్న ఆటో ఇరువురికి గాయాలు

ఒంగోలు క్రైం : పెళ్ళూరులోని సాయిబాబా గుడి సమీపంలో గురువారం ఆటో డివైడర్ ఢీకొనడంతో తల్లీ కుమారుడికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఎన్‌టీఆర్‌కాలనీకి చెందిన కుందేపి ఏడుకొండలు, అంజయమ్మలు గాయపడ్డారు. ఏడుకొండలు అయన బంధువులు ఒంగోలు నుంచి ఆటోలో టంగుటూరు వెళుతుండగా ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంగా నడుపుతూ డివైడర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. అయన తల్లికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



తుది దశకు పొగాకు వేలం

- ఇక మిగిలింది రెండు కేంద్రాలే..
- పది కేంద్రాలలో ముగిసిన వేలం
- ఇప్పటివరకు 56.67 మిలియన్లు కొనుగోలు
- సగటున కిలో రూ.117 లభించిన ధర
- మరో మూడు మిలియన్లు ఉన్నట్లు అంచనా
- 23న పొగాకు బోర్డు సమావేశం
- వచ్చే సీజన్ పంట సాగు, ఉత్పత్తి ఖరారు



ఒంగోలు, ఆంధ్రజ్యోతి: దక్షిణాదిలో ఇక రెండు వేలం కేంద్రాలలో మాత్రమే పొగాకు వేలం మిగిలి ఉంది. పది కేంద్రాలలో ఆ ప్రక్రియ ముగిసింది. గత నెలలో ఏడు వేలం కేంద్రాలలో ముగియగా బుధవారం టంగుటూరులోని రెండు కేంద్రాలు, గురువారం కందుకూరు-1 కేంద్రంలో వేలం ముగిసింది. ఇప్పటి వరకు 56.76 మిలియన్ల పంట కొనుగోళ్ళు జరగ్గా సగటున కిలోకు రూ.117 మేర ధర లభించింది. ఇక కొండపి, కందుకూరు-2 వేలం కేంద్రాలలో మాత్రమే వేలం జరుగుతుండగా శనివారానికి కందుకూరు-2 లో కూడా ముగియనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఇంకా వేలం జరుగుతున్న అలాగే ఇప్పటికే వేలం పూర్తయిన కేంద్రాలలో రైతులకు అనుమతించిన దాని కన్నా లేదా అధికంగా పండిన పంట కలిపి సుమారు మరో మూడు మిలియన్లు ఉండవచ్చని తెలుస్తున్నది. ఆ ప్రకారం పరిశీలిస్తే రైతాంగం ఈ సంవత్సరం కోరుతూ వస్తున్న సగటు ధర కిలో రూ. 135 కన్నా ఇంచుమించు కిలోకు రూ.20మేర తగ్గనుంది. ఆ మేరకు రైతులు నష్టపోనున్నారు.

పంట సాగుపై బోర్డు దృష్టి

ఈ సీజన్ కొనుగోళ్ళు ఇంచుమించు చివరి దశలో ఉండటంతో రానున్న సీజన్ పంట సాగు, విస్తీర్ణం, ఉత్పత్తి ఖరారు అంశాలపై పొగాకు బోర్డు దృష్టి సారించింది. ఇప్పటికే ఇటు రైతులు, అటు వ్యాపారుల అభిప్రాయాలను బోర్డు అదికారులు సేకరించారు. ఈనెల 23న హైదరాబాద్‌లో పొగాకు బోర్డు పాలక మండలి సమావేశం జరగనుంది. అందులో రాష్ట్రంలో రానున్న సీజన్ పంట సాగు విస్తీర్ణం, ఉత్పత్తిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. సాధారణంగా ఈ విషయంలో వ్యాపారుల అభిప్రాయానికే పొగాకు బోర్డు ప్రాధాన్యత ఇస్తుంది. ఈ ఏడాది కూడా అలాంటి నిర్ణయం తీసుకొనే సూచనలు కనిపిస్తుండగా.. అది రైతులలో అలజడికి, వివాదానికి దారితీసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దక్షిణాది తేలిక నేలలు ప్రాంతంలో గతం కన్నా ఉత్పత్తిగణనీయంగా తగ్గించి ఆమేర ఉత్తరాది తేలికనేలలు, కొంత మేర దక్షిణాది నల్లనేలలు ప్రాంతంలో పెంచాలని వ్యాపారులు పొగాకు బోర్డును కోరడమే అందుకు కారణంగా కనిపిస్తున్నది.

133 మిలియన్లకు వ్యాపారుల ఒత్తిడి

గత సీజన్‌లో రాష్ట్రంలో 130 మిలియన్లకు వ్యాపారులు ఇండెంట్ ఇచ్చారు. అందులో దక్షిణాది తేలికనేలలు ప్రాంతంలో 45 మిలియన్లు, నల్లనేలలలో 39 మిలియన్లు, ఉత్తరాది తేలిక నేలల ప్రాంతంలో 42 మిలియన్లు, ఎన్‌బీఎస్ ప్రాంతంలో నాలుగు మిలిన్లకు అనుమతి ఇచ్చారు. అయితే, పంట ఉత్పత్తి మాత్రం దక్షిణాది తేలిక నేలల్లో సుమారు 25.50 మిలియన్లు, నల్లనేలల్లో 33 మిలియన్లు, ఉత్తరాది తేలిక నేలల్లో 50 మిలియన్లు పండినట్లు అంచనా. ఈ సారి రాష్ట్రంలో 133 మిలియన్లు అనుమతి ఇవ్వాలని ఆమేర కొనుగోలుకు డిమాండ్ ఉందని ఇప్పటికే పొగాకు బోర్డుకు వ్యాపార ప్రతినిధులు తమ అంచనాను నివేదించారు. అందులో దక్షిణాది తేలిక నేలల్లో గణనీయంగా తగ్గించి ప్రాంతంలో గత సీజన్‌లో ఇచ్చిన 45 మిలియన్లకు బదులు రానున్న సీజన్‌కు 35 మిలియన్లు పండిస్తే సరిపోతుందని వ్యాపారులు ఆ ప్రతిపాదనల్లో సూచించినట్లు సమాచారం. అలాగే నల్లనేలల్లో గతంలో ఇచ్చిన 35 మిలియన్లకు బదులు ఈసారి 45 మిలియన్లు ఉత్తరాదిలో గతంలో ఇచ్చిన 42 మిలియన్లు గాను ఈసారి 50 మిలియన్లు పండేలా చూడాలని కోరినట్లు సమాచారం.

రైతులలో అలజడి

పొగాకు బోర్డుకు వ్యాపార ప్రతినిధులు తెలిపిన సమాచారం రైతులకు చేరగా.. దక్షిణాది తేలిక నేలల ప్రాంత రైతులలో ఆలజడి ప్రారంభమైంది. రెండు రోజుల క్రితం రైతు ప్రతినిధులు కందుకూరులో సమావేశమై వ్యాపారుల తీరును తప్పుపట్టడమే కాక బోర్డు అధికారులు స్థానికంగా పంట సాగు వ్యయం, దిగుబడులు పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ ప్రాంతంలో కూడా నల్లనేలలతో సమానంగా ఉత్పత్తికి అనుమతి ఇవ్వాలని లేకపోతే ఉత్పత్తి ఖర్చులు అధికమై నష్టపోతామని పేర్కొన్నారు. రైతుల వాదన సమంజసంగా పొగాకు బోర్డు స్థానిక అధికారులు కూడా భావిస్తూ ఆ మేరకు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్ళినట్లు సమాచారం.

ఈ నేపథ్యంలో రానున్న సీజన్ పంట సాగు, విస్తీర్ణం, ఉత్పత్తి పరిమాణం ఖరరుపై ఈనెల 23న హైదరాబాద్‌లో జరగనున్న పొగాకు బోర్డు పాలక మండలి సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. సాధారణంగా వ్యాపారుల సూచనలకు ప్రాధాన్యత ఇచ్చి తుది నిర్ణయం తీసుకొనే పొగాకు బోర్డు ఈసారి కూడా ఆలాగే చేస్తే తేలిక నేలల ప్రాంత రైతుల నుంచి ఆందోళనలు జరిగే అవకాశం కనిపిస్తున్నది.



కౌన్సెలింగ్‌కు హాజరైన ఉపాధ్యాయులు

ముగిసిన ఎస్‌జీటీల కౌన్సెలింగ్

వెన్నాడిన సర్వర్ సమస్య

ఒంగోలు విద్య: జిల్లాలో సెండరీగ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ గురువారం రాత్రి 10 గంటలకు ముగిసింది. గత మూడు రోజులుగా బదిలీలకు సంబంధించి సర్వర్ స్లో కావడంతో కౌన్సెలింగ్ మందకొడిగా సాగింది. సర్వర్ మొరాయించడంతో బుధవారం ఆర్థరాత్రికి పూర్తి కావాల్సిన ఎస్‌జీటీల బదిలీల కౌన్సెలింగ్ నిలిచిపోయింది. 4,153 ర్యాంకు వరకు ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ పూర్తికాగా సర్వర్ హఠాత్తుగా నిలిచిపోయింది. ఐటీ సెల్ అధికారులతో జిల్లా విద్యాశాఖాధికారి బి.విజయభాస్కర్ సంప్రదింపులు జరిపినా ఫలితంలేకుండా పోయింది. దీంతో కౌన్సెలింగ్‌ను గురువారానికి వాయిదా వేశారు.

గురువారం మూడు గంటలకు ప్రారంభమవుతుందని ప్రకటించడంతో ఉపాధ్యాయులందరూ రెండు గంటలకే కౌన్సెలింగ్ కేంద్రం వద్దకు చేరుకున్నారు. అయితే, సీనియారిటీ జాబితాలను, ఖాళీల వివరాలను తెరమీద ప్రదర్శించేందుకు సర్వర్‌లో సమస్య తలెత్తడంతో రెండు గంటలు ఆలస్యంగా సాయంత్రం ఐదుగంటలకు ప్రారంభమైంది. కౌన్సెలింగ్ మొదలైన తరువాత కూడా సర్వర్ స్పీడుగా లేకపోవడంతో మందకొడిగానే సాగింది. 4153 ర్యాంకు నుంచి చివరి ర్యాంకు వరకు మొత్తం 417 మంది ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్‌ను రాత్రి 10 గంటలకు ముగించారు. జడ్పీ చైర్మన్, బదిలీ కమిటీ చైర్మన్ అయిన ఈదర హరిబాబు, డీఈవో విజయభాస్కర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. అయితే, కొత్త స్థానాలు కోరుకున్న సెండరీగ్రేడ్ టీచర్లు ప్రస్తుతం తాము పనిచేస్తున్న స్థానాల నుంచి ఏ తేదిన రిలీవ్ అయి ఏ తేదిన కొత్తస్థానాల్లో చేరాలో ఇంకా కమిషనర్ కార్యాలయం నుంచి స్పష్టత రాలేదు.

తొలి ఇన్నింగ్స్‌లో 'అనంతపురం'

211 పరుగులకు ఆలౌట్

- 4 వికెట్లు తీసిన 'ప్రకాశం' బౌలర్ నవీన్
- ప్రారంభమైన అండర్ 16 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డాక్టర్ జీవన్, పీడీసీసీ కార్యదర్శి ప్రతాప్‌కుమార్

ఒంగోలు కార్పొరేషన్: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అండర్ 16 గ్రూప్ బి అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు గురువారం ఒంగోలులోఇని సీఎస్ఆర్ శర్మాకళాశాల క్రీడామైదానంలో ప్రారంభమయ్యాయి. మొదటి మ్యాచ్‌లో అనంతపురం, ప్రకాశం జిల్లాలు తలపడగా, పీడీసీఏ కార్యదర్శి చింతపల్లి ప్రతాప్‌కుమార్ మ్యాచ్‌లను ప్రారంభించారు. తొలుత టాస్ గెలిచిన అనంతపురం జట్టు బ్యాటింగ్ ఎంచుకుని, 65 ఓవర్లు ఆడి 211 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులోని శ్రేయాస్ 59 పరుగులతో నాటౌట్ బ్యాట్స్‌మెన్‌గా మిగలగా, దత్తరెడ్డి 52 పరుగులు, కమిల్ 22 పరుగులు, మహేంద్ర రెడ్డి 26 పరుగులు చేశారు. ప్రకాశం జట్టులోని సుస్మిత్ 52 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. రంగస్వామి 41 పరుగులిచ్చి 2 వికెట్లు తీయగా, నవీన్ కేవలం 18 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. భాస్కర్, శివ చెరో వికెట్ తీశాడు.

అనంతరం బ్యాటింగ్ చేసిన ప్రకాశం జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 25 ఓవర్లలో 80 పరుగులకు మూడు వికెట్లు నష్టపోయింది. రోహిత్ 35 పరుగులకు నాటౌట్ బ్యాట్స్‌మన్‌గా నిలవగా, అమర్ బాబు, 4, అభినవ్ 16, లేఖజ్ రెడ్డి 18, పరుగులు సాధించారు. అనంతపురం జట్టులోని గనేష్ రెడ్డి ఒక వికెట్ సాధించి 15 పరుగులు ఇవ్వగా, వెంకటరమణ 14 పరుగులు ఇచ్చి ఒక వికెట్, శరత్‌కుమార్ 17 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీశాడు.



ప్రకాశం, అనంతపురం జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్

ఎల్ఈడీ బల్బుల మార్పిడి

ఒంగోలు వ్యవసాయం : ఇటీవల విద్యుత్‌శాఖ సరఫరా చేసిన ఎల్ఈడీ బల్బుల్లో ఏమైనా సమస్యలు వచ్చి వెలగకపోతే వాటి స్థానంలో కొత్తవి తీసుకోవచ్చునని స్థానిక లంబాడీ డొంకలోని డీ3 సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీరు కార్యాలయ ఆవరణలో సరఫరా చేస్తున్నట్లు నగర ఏడీఈ పి.వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

బ్యాంకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళన

ఒంగోలు వ్యవసాయం : పేదల సంక్షేమం కోసం జాతీయికరణ చేసిన బ్యాంకులను తిరిగి ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచి ఆవరణలో గురువారం బ్యాంకుల తొమ్మిది యూనియన్‌ల నాయకులు, ఉద్యోగులు ఆందోళన చేశారు. ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ ఆధ్వర్యంలో ఏకతాటిపై ఏఐబీఈఏ, ఏఐబీఓసీ, ఎన్‌సీబీఈ, ఏఐబీఓఏ, బీఈఎఫ్ఐ, ఐఎన్‌బీఈఎఫ్, ఐఎన్‌ఓబీ డబ్ల్యూ, ఎన్‌ఓబీఓ సంఘాల ప్రతినిధులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో చేపట్టిన ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బ్యాంకులను ప్రైవేటీకరణ చేస్తే పేద, మధ్యతరగతి ప్రజలకు బ్యాంకు సేవలు దూరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయలు బడా పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు బ్యాంకుల నుంచి రుణం తీసుకుని ఉద్దేశపూర్వకంగా చెల్లించక



ధర్నా చేస్తున్న బ్యాంక్ ఉద్యోగులు

పోయినప్పటికీ ప్రభుత్వం ఎందుకు వసూళ్లు చేయడంలేదని ప్రశ్నించారు. వీటిపై ప్రభుత్వం చర్యలు తీసుకునే వరకూ తాము అంచలంచెలుగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ నెల 10వ తేదీ ర్యాలీలు, ప్రదర్శనలు, 22వ తేదీ దేశవ్యాప్తంగా బ్యాంకులు సమ్మెలో పాల్గొంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు బ్యాంకు యూనియన్‌ల నాయకులు విజయమోహన్, రామచంద్రరావు(రాము), సలీం, బ్రహ్మారెడ్డి, నరేంద్ర పాల్గొన్నారు.

సమస్య పరిష్కారం కోరుతూ కార్పొరేషన్ ఎదుట ధర్నా

ఒంగోలు కార్పొరేషన్ : మునిసిపల్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య, ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గురువారం నగర పాలక సంస్థ కార్యాలయం ఆవరణలో చేపట్టిన కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాట్లాడారు. మునిసిపల్ పాఠశాలల్లో కార్పొరేట్ తరహా విద్య విధానం పేరుతో అనేక ప్రయోగాలు చేస్తున్నారన్నారు. విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాల్సి ఉండగా, ఫౌండేషన్ కోర్సు పేరుతో కొద్దిమందికి మాత్రమే బోధన ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. తెలుగు, ఇంగ్లీషు మీడియాలు కొనసాగిస్తామన్న హామీలను ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. సర్వీసు రూల్స్‌కు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వుల్లో ఉన్న అసంబద్దాలను సవరించాలని వారు డిమాండ్ చేశారు. ఖాళీ పోస్టులను పాత పద్ధతిలోనే ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు. హెచ్‌ఎంలకు గెజిటెడ్ హోదా కల్పించి జీవో 40లో ఉన్న అధికారులు కల్పించాలని కోరారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కేవీ ప్రసాద్, నగర అధ్యక్షుడు సీహెచ్ లక్ష్మీనారాయణ, ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ పర్రే వెంకట్రావు, ఏపీటీఎఫ్ ఫ్యాప్టో సభ్యులు బి.అశోక్, వి. రమణయ్య పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న టీచర్లు


పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా అందించాలి

ఒంగోలు రూరల్ : ఉపాధ్యాయులు పేద విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా అందించాలని ఎంఈవో ఈ సాల్మన్ చెప్పారు. కొప్పోలు గ్రామంలోని బెజవాడ సుందరరామయ్య ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ప్రారంభోత్సవం కోసం ఎదురు చూస్తున్న పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలు


నిర్మాణం పూర్తయిన అంగన్‌వాడీ భవనం


గ్రామ పంచాయతీ భవనం

దశరాజుపల్లిలో అద్దె భవనాల్లో పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలు

నెలనెలా అద్దె చెల్లింపుతో ప్రభుత్వంపై భారం

ఒంగోలు రూరల్ : మండలంలోని దశరాజుపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలు ప్రారంభం కోసం ఎదురుచూస్తున్నాయి. వీటిని నిర్మించి మూడు నెలలు పూర్తయింది. గ్రామ పంచాయతీకి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్‌శాఖ అధికారులు ఆ భవనాలను అప్పగించారు. పంచాయతీ భవనం రూ.12లక్షలు, అంగన్‌వాడీ భవనం రూ.7లక్షలతో నిర్మించారు. ప్రస్తుతం ఈ రెండు కార్యాలయాలు అద్దె భవనాలలో నడుస్తున్నాయి. నెలనెలా అద్దె చెల్లిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వంపై భారం పడుతోంది. వెంటనే ఆ భవనాలను ప్రారంభిస్తే ఆ భారం తొలగిపోతుందని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. భవనాలు పూర్తయినా ప్రారంభించేందుకు మండల స్థాయి అధికారులు చొరవచూపక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తక్షణమే ఈ భవనాలను ప్రారంభింప చేయించాలని గ్రామసర్పంచ్ పాలేటి శ్రీనివాసరావు కోరారు.

రిటైర్డ్ ఉద్యోగికి ఘన సన్మానం

ఒంగోలు కలెక్టరేట్ : వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో అటెండర్‌గా 30 ఏళ్ల పాటు పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన కే శామ్యేలును ఘనంగా సత్కరించారు. స్థానిక మామిడిపాలెంలో గురు వారం జరిగిన సామ్యేలు ఉద్యోగ విరమణ సభలో బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మీదుర్గ, రిటైర్డ్ ఎంఈవోఅహరోన్‌రావు, స్వరూప్, దయాసాగర్‌లు శామ్యేలు సేవలను కొనియాడారు.



శామ్యేలును సన్మానిస్తున్న డీడీ లక్ష్మీసుధ

86 మంది గృహ నిర్మాణ లబ్ధిదారులుగా ఎంపిక

ఒంగోలు రూరల్ : ఒంగోలు మండలంలోని పాతపాడు, ఉలిచి గ్రామాలలో గురువారం జరిగిన గ్రామసభలలో 86 మందిని గృహనిర్మాణాలకు అర్హులుగా గుర్తించారు. ప్రజా సాధికారిక సర్వేలో ఉలిచి 341 మందికి 55 మంది, పాతపాడులో 50మందికి 31 మంది మాత్రమే గృహాలు నిర్మించుకుంటామని ముందుకొచ్చారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డీ ఎ.బాలచెన్నయ్య, ఆర్‌ఐ. వేణు, గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉషాకిరణ్, రంగారెడ్డి, వీఆర్వోలు సుబ్బారావు, నాంచార్లు, గ్రామ నాయకులు యర్రంనేని నరసింహారావు, యర్రంనేని వెంకటశేషయ్య పాల్గొన్నారు.

పాదచారిపై రౌడీషీటర్ దాడి

ఒంగోలు క్రైం : పాదచారిపై రౌడీషీటర్ కోటిపల్లి సాంబశివరావు దాడి చేసిన సంఘటన గురువారం సాయంత్రం నగరంలోని పీవీఆర్ స్కూలు వద్ద జరిగింది. రోడ్డు పైవెళుతున్న ఓ పాదచారిపై రౌడీషీటర్ గంజాయి మత్తులో దాడి చేశాడు. దీంతో అతని తలకు స్వల్ప గాయమైంది. పరిసరప్రాంత వాసులు రౌడీషీటర్‌ను పట్టుకొని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు.

35 మంది విద్యార్థులకు ఐదు కేంద్రాల్లో శిక్షణ

డాట్ కో-ఆర్డినేటర్ సంధ్యారాణి

ఒంగోలు వ్యవసాయం : బీఎస్సీ(అగ్రి) చివరి సంవత్సరం చదువుతున్న 35మంది విద్యార్థులకు ఐదు కేంద్రాల్లో ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా శిక్షణ ఇస్తున్నట్లు ఏరువాక కేంద్ర కో-ఆర్డినేటర్ పి.సంధ్యారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాపట్ల వ్యవసాయ కళాశాల్లో బీఎస్సీ (అగ్రి) చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు గ్రామీణ వ్యవసాయ పని అనుభవ శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

గ్యాస్ సబ్సిడీని ఎత్తివేసే విధానాలను ఉపసంహరించుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్ : పేద, మధ్య తరగతి కుటుంబాలపై భారం మోపుతున్న గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత విధానాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రగతి శీల మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి బి. పద్మ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.

25వేల ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని వినతి

ఒంగోలు కలెక్టరేట్ : ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద జిల్లాకు 25 వేల గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి ధరేంద్రప్రధాన్‌ను కలిసి సమస్యను వివరించారు. జిల్లాకు 2016-17లో కేవలం పదివేల గ్యాస్ కనెక్షన్లు మాత్రమే మంజూరు చేశారని, బీపీఎల్ కింద ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు. ఈ అంశంపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని ఎంపీ తెలిపారు.


సమస్యను మంత్రికి వివరిస్తున్న ఎంపీ వైవీ

కొప్పోలులో 863 మందికి ఎంఆర్ టీకాలు

ఒంగోలు రూరల్ : కొప్పోలు గ్రామ పరిధిలోని 863 మంది విద్యార్థులకు ఎం.ఆర్.టీకాలు వేసినట్లు డాక్టర్ ఎస్.వాణి తెలిపారు. ఆరు పాఠశాలలలో గురువారం ఎంఆర్ టీకాలు వేసే కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సాల్మన్, హెచ్ఈవో బి. నరసింహారావు, సూపర్‌వైజర్లు కొండమ్మ, ఆశాలత, వేణు, ఏఎన్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నెక్స్‌జన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో 401 విద్యార్థులకు టీకాలు వేశారు.

రేపు సరస్వతి విగ్రహావిష్కరణ

గోపాలపురం(అద్దంకి రూరల్): గోపాలపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం సరస్వతి విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వి.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఇద్దరు ఉపాధ్యాయులకు వీడ్కోలు సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలకు ఎంపీపీ కరి అరుణ హాజరవుతారని తెలిపారు.

ఎక్కడి మురుగు అక్కడే

- ప్రధాన రహదారి కంపు...కంపు..
- పూడికతో పనిచేయని కాలువలు
- అసంపూర్తిగా రహదారి వెంబడి డ్రైనేజీ
- కాలువలు తీసి రోడ్డుపైకి మళ్ళింపు


ఆయిల్ మిల్ రోడ్డు వద్ద...


అంబేద్కర్ విగ్రహం ఎదురు రోడ్డుపై మురుగు


ప్రధాన రోడ్డుపైకి మళ్లించేలా తీసిన కాలువ

అద్దంకిటౌన్ : అద్దంకి నగర పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారిపై మురుగు నీరు ప్రవహిస్తూ కంపు కొడుతోంది. రోడ్డు విస్తరణ పనులు సక్రమంగా జరగక ప్రధాన రహదారి వెంబడి కడుతున్న డ్రైనేజీ అసంపూర్తిగా వదిలేశారు. దీంతో వివిధ కాలనీల నుంచి వచ్చే మురుగు ఎక్కడికక్కడే నిలిచి దుర్వాసన వస్తుంది. అద్దంకి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం ఎదురు మురుగునీరు అసంపూర్తిగా వదిలేసిన రోడ్డుపై నిలిచి దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీంతో పక్కనే ఉన్న షాపుల వారు భరించలేక కాలువ చేసి వాటిని ప్రధాన రహదారిపైకి వదులుతున్నారు. దీంతో రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఇక స్థానిక ఆయిల్ మిల్ రోడ్డు నుంచి వచ్చే మురుగునీరు మొత్తం ప్రధాన రహదారి పక్కన ఉన్న పాత డ్రైనేజీ పూడిపోవడంతో ఆ మురుగునీరు రోడ్డుపైకి చేరి దుర్వాసన వస్తూ రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అలాగే బస్టాండ్ అవుట్ గేట్ వద్ద వర్షపు నీరు నిలిచిపోయి ఇబ్బందిగా మారింది. వర్షం వస్తే ఈ సమస్య మరింతగా పెరుగుతుంది. రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా వదిలేయడం, మురుగు కాలువలు సక్రమంగా లేకపోవడంతో ఈ సమస్య తలెత్తుతోంది. సంబంధిత అధికారులు మాత్రం ఇదేమి పట్టించుకోకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మురుగునీటి నిల్వలు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యరక్ష

మేదరమెట్ల: పుట్టిన బిడ్డలకు 24 గంటల్లో ముర్రు పాలు తాపడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సీడీపీవో మల్లేశ్వరి తెలిపారు. గురువారం రావినూతలలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు, తల్లిపాల వారోత్సవాల కార్య క్రమంలో మల్లేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యమైన శిశువులు జన్మిస్తారని తెలిపారు. విటమిన్ లోపం లేకుండా సక్రమమైన ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కె.ఇందిరా, అంగన్‌వాడీ కార్యకర్తలు కె.లక్ష్మి, చైతన్య, పూర్ణావతి, రవీంద్రకుమారి, జి.ఎస్.ఎల్. కుమారి, తబిత, అంగన్‌వాడీ ఆయాలు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

సంతమాగులూరు మండలంలో...

మండలంలోని పాతమాగులూరు, రామిరెడ్డి పాలెం,ఏల్చూరు గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలలో బాగంగా తల్లులకు అవగాహన కార్యక్రమం జరిగింది. అప్పుడే పుట్టిన చంటి బిడ్డలకు తల్లి పాలు తాగించాలని సూచించారు. తల్లి పాలు తాగించటం వలన పిల్లలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శశిదేవి, సంతోషకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల మంజూరుపై విచారణ

కలవకూరు(అద్దంకిరూరల్): ఇళ్ల మంజూరుకు 2016లో నిర్వహించిన ప్రజాసాధికారక సర్వే ప్రకారం గ్రామాలలో విచారణ చేపట్టటం జరుగుతుందని తహసీల్దార్ బ్రహ్మయ్య అన్నారు. గురువారం మండలంలోని కలవకూరు, గుర్రంవారిపాలెం గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. నివాస గృహాలు లేకుండా అద్దెకు ఉంటున్న వారి వివరాలు, పూరిళ్లు, రేకుల ఇళ్లలో నివసించే వారి వివరాలను నమోదు చేసి అటువంటి వారికి పక్కా గృహాలను మంజూరు చేసేందుకు గృహనిర్మాణ శాఖ అధికారులకు తుది జాబితా పంపించటం జరుగుతుందన్నారు. కలవకూరు పంచాయతీ పరిధిలో గృహ వసతి లేని వారిని 240 మందిని గుర్తించటం జరిగిందన్నారు. ప్రజా సాధికారత సర్వేలలో తమ కుటుంబ వివరాలు నమోదు కాని వారు తమ వివరాలతో వెంటనే వినతిపత్రం అందజేసినట్లయితే పరిశీలించి జాబితాలో చేర్చటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కుంచాల గురవయ్య, పంచాయతీ సెక్రటరీ పల్లా నాగేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

పంగులూరు మండలంలో...

ప్రజా సాధికారిక సర్వేలో గుర్తించిన వారికి పక్కాగృహాలు మంజూరు చేయడం జరుగుతుందని మండల తహసీల్దార్ పి.పార్వతి తెలిపారు. కొండమంజులూరు గ్రామంలో గురువారం జరిగిన గ్రామసభలో సాధికారిక సర్వేలో గుర్తించి జాబితాను తహసీల్దార్ పరిశీలించారు. 178 మంది పక్కాగృహాలు లేని వారిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రాజు, ఎఫ్ఐ సుధాకర్, బి.శ్రీనివాసరావు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

సంతమాగులూరు మండలంలో...

సాధికారిత సర్వేలో గుర్తించిన పేదలకు పక్కా ఇళ్లు మంజూరు చేయటం జరుగుతుందని తహశీసీల్దార్ టి.ఎల్.కాంతారావు అన్నారు.గురువారం అడవి పాలెం, వెల్లల చెరువు గ్రామాలలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. నిజమైన లబ్ధిదారులను గుర్తించి అర్హులైన పేదలకు నివేశన సలాలు, పక్కా ఇళ్లు మంజూరు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు నర్సిరెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం

బల్లికురవ: తల్లిపాలు అమృతంతో సమానం అని ఐసీడీఎస్ సంతమాగులూరు ప్రాజెక్టు సీడీపీవో విజయలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని వైదన, బల్లికురవ గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలు పట్టించడం వలన వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగమణి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు కలిసి చేసుకోండి

- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్


బలరాం వర్గీయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

బల్లికురవ: అభివృద్ధి పనుల విషయంలో వర్గాలను పక్కన పెట్టి కలిసి పోవాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కోరారు. గురువారం బల్లికురవ మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యేను బలరాం వర్గానికి చెందిన ఎంపీపీ సారెద్దు పుల్లమ్మ, ఎంపీటీసీలు, పలు గ్రామాలకు చెందిన నాయకులు కలిసి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని ఉద్దేశించి మాట్లాడుతూ అన్ని పంచాయతీలకు మండల తీర్మానాలు ఇస్తే అవసరమైన చోట పంచాయతీ తీర్మానాలు ఇప్పించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. అందరూ కలిసిమెలసి ముందుకెళ్లాలన్నారు. కొందరు తమకు ఇళ్లు, పింఛన్లు అందలేదని ఎమ్మెల్యేకు తెలపగా అర్హుల జాబితాను అందజేస్తే న్యాయం చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అద్దంకి నియోజకవర్గానికి గతంలో ఇచ్చినవే కాక అదనంగా వెయ్యి పక్కాగృహాలు మంజూరు చేశారని తెలిపారు. కొన్ని గ్రామాలలో గ్రూపులతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయన్నారు. సమన్వయంతో ముందుకెళ్లాలని ...మీ సమస్యలు పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటానని వివరించారు.

ఎమ్మెల్యేని కలిసిన వారిలో ఎంపీపీ సారెద్దు పుల్లమ్మ, ఉప్పుమాగులూరు, రాజుపాలెం సర్పంచ్‌లు అమరనేని అంజనాదేవి, గద్దె మురళీ, కొమ్మినేనివారిపాలెం సొసైటీ అధ్యక్షుడు చింతల శ్రీను, డీసీ చైర్మన్ ఏల్చూరి రవీంద్ర తదితరులు ఉన్నారు. వారితో పాటు జిల్లా పీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ చిట్టిపోతు మస్తానయ్య, చెరుకూరి ఆంజనేయులు, వడ్లమూడి అరవింద్, అబ్బారెడ్డి బాలకృష్ణ, ఎంపీడీవో శ్యామ్‌ప్రసాద్, తహసీల్దార్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నగారి సంతలో నేటి కూరగాయల ధరలు

పంగులూరు: పంగులూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం నిర్వహించే అన్నగారి సంతలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. అరటి కాయ ఒకటి రూ.5, సొరకాయ ఒకటి రూ.10, దోసకాయ రూ.15, పొట్లకాయ రూ.15, వంకాయలు రూ.25, గుత్తి వంకాయ రూ.20, టమోటా రూ.50, క్యాబేజి రూ.25, మునగకాయలు రూ.60, బెండకాయలు రూ.20, పందిరి కాకరకాయ రూ.40, దొండకాయలు రూ.20, గోరుచిక్కుడు రూ.25, బీరకాయలు రూ.20, కీరదోసకాయలు రూ.20, మిర్చి రూ.50, క్యాప్సికం రూ.40, బీట్ రూట్ రూ.40, క్యారెట్ రూ.60, ముల్లంగి రూ.20, బంగాళ దుంపలు రూ20, చేమదుంప రూ.30, పెద్ద ఉల్లిపాయలు రూ.30, తోటకూర 3 కట్టలు రూ.10, చుక్కకూర 2 కట్టలు రూ.10, కొయ్య తోటకూర 2 కట్టలు రూ.10, గోంగూర 3 కట్టలు రూ.10, పొన్నగంటి కూర 2 కట్టలు రూ.10, పాలకూర 2 కట్టలు రూ.10, కొతిమీర ఒక కట్ట రూ.20, కోడి గుడ్లు 2 రూ.10.

అనసూయ సేవలు ఆదర్శం

పెద ఉల్లగల్లు (ముండ్లమూరు) : బదిలీపై దర్శి మండలం చలివేంద్రం పాఠశాలకు వెళ్తున్న స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని బి.అనసూయ అంకితభావంతో పనిచేసి ఆదర్శంగా నిలిచారని పెద ఉల్లగల్లు కొత్తూరు ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు షేక్ మస్తాన్‌వలి పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో అనసూయకు సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, షాహినబేగం, ఏవీ నారాయణ, ఎస్‌కే అబ్దుల్లా, అంగన్‌వాడీ కార్యకర్త చైతన్య భారతి పాల్గొన్నారు.

నేడు కొండమంజులూరులో పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ

పంగులూరు: మండలంలోని కొండమంజులూరు గ్రామంలో పోలేరమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ఠా మహోత్సవం శుక్రవారం ఉదయం 9.30 గంటలకు జరుగనుంది. నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం ఉదయం స్వామివారికి జలాదివాసం, పంచామృతాదివాసం, ధాన్యాదివాసం, ఆదివాస హోమంతో పాటు ప్రతిష్ఠా హోమాలు నిర్వహించారు. సాయంత్రం పుష్పాధివాసం, ఆదివాస హోమం నిర్వహించారు. శుక్రవారం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, గర్తన్యాసం, రత్నాన్యాసం, లోహన్యాసం, యంత్ర ప్రతిష్ఠ చేసి అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ చేయనున్నట్లు వేద పండితుడు యనమండ్రు శేషగిరిశర్మ తెలిపారు. కాగా ఆరు వేల మందికి అన్నదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాత్రికి డి.వి.సుబ్బారావు(వేటపాలెం) బృందంచే సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు.

సినిమా గైడ్

అద్దంకి

కళామందిర్ - ఫిదా
శ్రీరామ - నక్షత్రం
మినీ విఎన్ఎస్ - గౌతమ్‌నందా

మేదరమెట్ల

నారాయణ
చిత్రాలయ - నక్షత్రం

భక్తిశ్రద్ధలతో సహస్ర దీపార్చన

చీరాలఅర్బన్ : శ్రావణ శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని ఆర్టీసీ ప్రాంగణంలోని లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి మందిరంలో గురువారం రాత్రి 1008 దీపాలను వెలిగించి సహస్ర దీపార్చన, 1008 తులసీదళాలతో ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధుల పర్యవేక్షణలో అర్చకులు భువనేశ్వరశర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రత్యేక పూజలలో పెద్దసంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీకాల కార్యక్రమం

చీరాల రూరల్ : మండల పరిధిలోని ఈపూరుపాలెం తేజా హైస్కూల్ విద్యార్థులకు గురువారం ఎం.ఆర్ వ్యాధి నిరోధక వ్యాక్సిన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీహెచ్‌వో వరలక్ష్మి మాట్లాడుతూ 15 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఎం.ఆర్ వ్యాక్సిన్‌లు తప్పకుండా వేయించాలన్నారు. ఈపూరుపాలెం పంచాయతీ పరిధిలోని బాలబాలికలకే కాకుండా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వ్యాక్సిన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీ.హెచ్.శ్రీనివాసరావు వ్యాక్సిన్ పంపిణీ చేసిన వైద్యసిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ దీనాకుమారి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, పాఠశాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

8 నుంచి ఎంబీఏ, ఎంసీఏ తరగతుల ప్రారంభం

చీరాల : సెయింట్‌ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని ఎంబీఏ, ఎంసీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఈ నెల 8వ తేదీ నుంచి తరగతులను ప్రారంభిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు గురువారం తెలిపారు. గురువారం కళాశాలలో ఆయన మాట్లాడారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ముందస్తుగా మోటివేషన్ క్లాసులు నిర్వహించి అనంతరం పూర్తిస్థాయిలో ప్రణాళికాబద్ధంగా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి ఇమ్మానియేల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కారు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

చీరాలటౌన్ : రోడ్డు పక్కన నిలబడి బస్సు కోసం వేచి ఉన్న వ్యక్తిని కారు ఢీకొన్న ఘటన చినగంజాం తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం మధ్యాహ్నం జరిగింది.

సంతరావూరుకు చెందిన మరకా శేషయ్య పనిమీద చినగంజాం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి తిరిగి వెళ్లడానికి రహదారి పక్కన నిలబడి ఉన్నాడు. ఈ లోపు గుర్తుతెలియని కారు వేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్రగాయాల య్యాయి. శేషయ్యను చికిత్సనిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించగా పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

చీరాలలో సినిమాలు

థియేటర్	సినిమా
మోహన్	- ఫిదా
సంగం	- గౌతమ్‌నందా
సాయిప్యాలెస్	- నక్షత్రం
శాంతి	- దర్శకుడు

చిల్లచెట్ల మాటున ప్రమాదాలు


దండుబాట - స్వర్ణరోడ్డులో ఇరువైపులా పెరిగిన చిల్లచెట్లు

☛ దండుబాటు-స్వర్ణ రోడ్డులో ఇక్కట్లు

చీరాలఅర్బన్ : చీరాల దండుబాట నుంచి స్వర్ణ వెళ్లే రోడ్డులో రోడ్డుకిరువైపులా చిల్లచెట్లు ఏపుగా పెరగటంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎదురుగా వచ్చే వాహనచోదకుడు హారన్ కొడితే తప్ప గమనించటం కుదరక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిసార్లు వాహనచోదకులు మధ్య ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. దీనికి తోడు స్వర్ణ రైల్వే గేటు రోడ్డు నుంచి దండుబాట వైపు మలుపు తిరిగే ప్రాంతంలో రోడ్డు గుంతలమయమై అధ్వానంగా మారింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు వర్షపునీరు నిలబడి పోవటంతో అవస్థలు తప్పటం లేదు. అధికారులు తక్షణం స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించటంతో పాటు చిల్లచెట్లు తొలగించి మలుపులలో సూచికలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లు ప్రమాదకరంగా మారాయి

జి.శ్రీనివాసరావు, వాహనచోదకుడు

రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చిల్లచెట్లు ప్రమాదకరంగా మారాయి. చిల్లచెట్లు మలుపుల్లోనే ఎక్కువగా ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. చిల్లచెట్లు తొలగించి రోడ్డు మరమ్మతులు చేయించాలి.

మలుపుల్లో సూచికలు ఏర్పాటు చేయాలి



బి.నాగరాజు, వాహనచోదకుడు

మలుపులలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. చిల్లచెట్లు తొలగించటంతో పాటు ముఖ్యంగా మలుపులలో సూచికలు ఏర్పాటు చేస్తే ప్రమాదాలను నివారించే అవకాశం ఉంది.

మహిళపై బంధువుల దాడి

చీరాలటౌన్ : డబ్బుల విషయమై ఒక మహిళపై సమీప బంధువులు కర్రలతో దాడి చేసి గాయపరిచిన సంఘటన చీరాల విఠల్‌నగర్‌లో గురువారం సాయంత్రం జరిగింది. విఠల్‌నగర్‌లో నివసించే సాతపాటి విజయలక్ష్మి తండ్రి ఇటీవలే మరణించాడు. ఆయన చీరాల ఐఎల్‌టీడీ కంపెనీలో పని చేస్తుండగా కంపెనీ నుంచి వచ్చే డబ్బుల విషయమై విజయలక్ష్మి, ఆమె చెల్లెలు కుమారులు మున్నా, చందూల మధ్య వివాదం తలెత్తింది దీంతో వారిద్దరూ విజయలక్ష్మిపై కర్రలతో దాడి చేసి గాయపరిచారు. క్షతగాత్రురాలు చీరాల ఏరియా వైద్యశాలలో చేరగా అవుట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

గ్రామసభలో పాల్గొనాలి

చీరాలరూరల్ : గ్రామసభలకు గ్రామస్థులు విధిగా పాల్గొని తమ సమస్యలను తెలియపరచాలని ఈఓఆర్‌డీ వి.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పిట్టువారిపాలెంలో జరిగిన గ్రామసభలో ఈఓఆర్‌డీ మాట్లాడుతూ సమస్యలను తెలిపి పరిష్కార మార్గాలకు సహకరించాలని కోరారు. గతంలో చేసిన ప్రజాసాధికార సర్వేలో ఇల్లు లేవని నమోదు అయిన వారి వివరాలు తిరిగి పరిశీలించి వాటిలో ఉన్న అభ్యంతరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఇమ్రాన్‌ఖాన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ధర్నా



ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

చీరాలఅర్బన్ : మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాల యం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.వీరాంజనేయులు, ఎస్‌టీయూ రాష్ట్ర కౌన్సిలర్ వి.ప్రభాకర్‌రావు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గవిని నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాల ల్లో ఖాళీలు భర్తీ చేయాలని, తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలన్నారు. సర్వీస్‌రూల్స్ ఇంకా అమలులోకి రానందున పాత పద్ధతిలోనే ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలని, హెచ్‌ఎంలకు గెజిటెడ్ హోదా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ జిల్లా కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాద్, యూటీఎఫ్, ఎస్‌టీయూ పట్టణ శాఖల ప్రధానకార్యదర్శులు షేక్ జానీబాషా, ఎన్.రమణారావు, ఏపీటీఎఫ్ పట్టణ శాఖ అధ్యక్షుడు ఎన్.వర్ధనరావు, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు కుర్రా శ్రీనివాసరావు, కె.సుబ్బారావు, సాల్మన్‌రాజు, సీ.హెచ్.సుబ్బారెడ్డి, రమేష్, సుశీల, మాధవి, పల్లవి, లలితప్రియ, సుశీల, ప్రసన్నకుమారి, జయసుధ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

చీరాల : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని చీరాల ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త కార్యదర్శి తేళ్ళ అశోక్‌కుమార్ అన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా సీఈసీ ఎన్‌ఎస్‌ఎస్ విభాగ విద్యార్థులు గురువారం చీరాల పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక జీవనంలో కాలుష్య నియంత్రణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు ఆక్సిజన్ పూర్తిస్థాయిలో అందించే మొక్కల పెంపకం, సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్‌కమాలుద్దీన్, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ కో ఆర్డినేటర్ సురేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న సీఈసీ విద్యార్థులు, అధ్యాపకులు

పంగులూరులో కల్యాణ మండప శోభ


విశాలమైన వేదికతో రూపుదిద్దుకున్న హాలు

పంగులూరు: పట్టణంలో రూ.90 లక్షల వ్యయంతో టీటీడీ కల్యాణ మండపం నిర్మాణ పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. శోభాయమానంగా రూపుదిద్దుకున్న మండపాన్ని శ్రీనివాసుని కల్యాణ మహోత్సవంతో ప్రారంభించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. మండపం నిర్మాణం కోసం గ్రామస్తులు ఎకరా 20 సెంట్ల స్థలంతో పాటు రూ.90 లక్షలకు పైగా విరాళాల ద్వారా ఇవ్వగా టీటీడీ బోర్డు నిర్మాణానికి నాలుగేళ్ల క్రితం అనుమతిస్తూ మంజూరు ఉత్తర్వులు విడుదల చేసిం ది. 2013 మే 4న పనులు మొదలయ్యాయి. కాంట్రాక్టర్ నిర్లిప్తతతో పనులు నత్తనడకన సాగుతూ వచ్చాయి. దానిని పూర్తిచేసేందుకు బాచిన పూర్ణచంద్రరావుతో పాటు చుండూరి నరసింహారావు, ఐ.సుబ్బారావు మరికొందరు ముందుకు రాగా టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణలో కొద్దినెలల క్రితం పనులు వేగవంతం చేసి ఎట్టకేలకు శోభాయమానంగా తీర్చిదిద్దారు. మండపంలో విశాలమైన వివాహ వేదిక రూపుదిద్దుకున్నాయి. హాలుకు దక్షిణం వైపు విశాలమైన భోజ న శాల నిర్మితమైంది. పంగులూరు నుంచి ఇంకొల్లు వైపు వెళ్లే ప్రధాన రహదారికి దక్షిణంగా భీమలింగేశ్వర స్వామి ఆలయానికి ఉత్తరంగా నిర్మితమైన కల్యాణ మండపం ఊరికే శోభాయమానంగా నిలిచింది.

త్వరలో కల్యాణ మహోత్సవం

గ్రామస్తుల సమష్టి కృషి, టీటీడీ బోర్డు సహకారంతో నిర్మితమైన కల్యాణ మండపాన్ని శ్రీనివాసుని కల్యాణ మహోత్సవంతో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పనులు చేపట్టిన బాచిన పూర్ణచంద్రరావు, చుండూరి నరసింహారావులు తెలిపారు.

శతాధిక వృద్ధురాలు మృతి

తాళ్లూరు : తాళ్లూరు ఎస్సీ కాలనీకి చెందిన శతాధిక వృద్ధురాలు అనపర్తి లింగమ్మ (105) గురువారం మృతి చెందింది. రెండు నెలల క్రితం వరకు ఆరోగ్యంగా ఉన్న ఆమె మరుగుదొడ్డిలో జారిపడి కాలువిరిగి మంచం పట్టింది. చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచింది. కాలనీ వాసులు ఆమె మృతదేశాన్ని సందర్శించి నివాలులు అర్పించారు.

కాసులు కురిపించే చెత్త

ఘన వ్యర్థాల నిర్వహణకు ముండ్లమూరులో
19 గ్రామ పంచాయతీల ఎంపిక
పనులు ప్రారంభించేలా ఆదేశాలు

ముండ్లమూరు : గ్రామాల్లో పారిశుధ్యంతో పాటు పంచాయతీలకు ఆదాయం పెంచాలన్నా విధానంతో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుంది. అందులో భాగంగా ఇప్పటివరకు మండల కేంద్రాలకే పరిమితమైన ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను పల్లెలోనూ ఏర్పాటు చేయాలని కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

ఈ నేపథ్యంలో కలెక్టర్, ఎంపీడీవోలు, ఈవోపీఆర్‌డీలతో సమావేశం నిర్వహించి మండలంలోని అన్ని పంచాయతీల్లో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది. ముండ్లమూరు మండలంలో 19 గ్రామ పంచాయతీలను కేంద్రాల నిర్వహణకు ఎంపిక చేశారు. అంతేకాదు చెత్త నిర్వహణ కేంద్రాల ఏర్పాటుకు గతంలో ఉన్న నిబంధనలను కొన్ని సడలించారు. పునాదులను కాంక్రీటుతోను షెడ్‌పై కప్పును జీఐ రేకులతో వేయవచ్చని సూచించారు. ఆయా గ్రామాల జనాభాను బట్టి షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నారు.

షెడ్ల నిర్మాణం ఇలా..

రెండు వేల పైబడి జనాభా గల గ్రామాల్లో చెత్త నిర్వహణ ఏర్పాటుకు రూ. 3.75 లక్షలు కేటాయించారు. వీటితో 20 మీటర్ల వెడల్పు, 30 మీటర్ల పొడవు, ఒక మీటర్ ఎత్తుతో ఆరు ఫిట్లను నిర్మించాలి. వాటిపై నేల మట్టం నుంచి 10 అడుగుల ఎత్తు కాంక్రీటు పునాదులతో షెడ్డు వేయాలి. పైకప్పు ఎంఎస్ పైపులు, జీఐ సీట్లు కప్పాలి. 2 వేల నుంచి 5 జనాభా ఉన్న గ్రామాల్లో షెడ్డు ఏర్పాటుకు రూ.4 నుంచి రూ.6 లక్షలు కేటాయించారు. ఇక్కడ 20 మీటర్ల వెడల్పు, 50 మీటర్ల పొడవు మీటరు ఎత్తుతో 12 పిట్లు నిర్మించి షెడ్డు వేయాలి. 7 వేల నుంచి 9 వేల జనాభా ఉన్న చోట చెత్త నిర్వహణ కేంద్రాలకు రూ. 7 నుంచి రూ. 8 లక్షల వరకు నిధులు వినియోగించవచ్చు. ఇక్కడ 40 మీటర్ల వెడల్పు, 50 మీటర్ల పొడవు, మీటరు ఎత్తుతో 24 ఫిట్లు నిర్మించి షెడ్డు వేయాలి. 9 వేలపై బడిన జనాభా ఉన్న గ్రామాల్లో రూ. 8 లక్షల 9 లక్షలు కేటాయించారు. ఇక్కడ 40 మీటర్లు వెడల్పు, 60 మీటర్ల పొడవు, మీటరు ఎత్తుతో 36 పిట్లను ఏర్పాటు చేయాలి.

దానిపై షెడ్ నిర్మించాలి. అంతేకాకుండా చెత్తను తరలించడానికి ప్రతి వెయ్యి మందికి ఒక పారిశుధ్య కార్మికుడిని నియమించాలి. 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఒక ట్రై సైకిల్ కొనుగోలు చేసుకోవచ్చు. గతంలో కాంక్రీటు పునాదులు లేకుండా పై కప్పు తాటి ఆకులతో పూరి పాక వేయాలని ఆదేశాలు రావడంతో దీనికి ఆయా పంచాయతీలు ముందుకు రాలేదు. దీంతో మండల కేంద్రంలో మాత్రమే చెత్త నిర్వహణ కేంద్రంతో సరిపెట్టుకున్నారు.

ఆదాయం పెంపే లక్ష్యం

గ్రామంలోని పొడిచెత్త, తడిచెత్తను వేరుచేసి వేరువేరు తొట్లలో వేయాలి. రబ్బరు, పాలిథీన్ తదితర పొడిచెత్తను ముక్కలుగా చేసే కిలో రూ.6 నుంచి రూ.7లు చొప్పున అమ్ముకోవచ్చు. తడిచెత్తను తొట్టిలో వేసి వరుసగా ఆరు రకాల తొట్లలోనికి మార్చి సేంద్రియ ఎరువుగా మార్చడం జరుగుతుంది.

దీ న్ని మార్క్‌ఫెడ్ సంస్థ కిలో రూ. 15 చొప్పున కొనుగోలు చేస్తుం ది. తద్వారా పంచాయతీలకు ఆదాయం పెంచాలని భావిస్తున్నారు. అధికారులు అనుకున్నట్లుగా చెత్త నిర్వహణ కేంద్రాలు అమల్లోకి వస్తే పంచాయతీలకు ఆదాయం సమకూరడంతో పాటు, పారిశుధ్యం మెరుగుపడుతుంది.

పర్యవేక్షణ మెరుగైతేనే

ఇప్పటి వరకు ఘన వ్యర్థాల నిర్వహణ కోసం మండల కేంద్రం ముండ్లమూరులోనే షెడ్డు నిర్మించారు. మిగిలిన గ్రామ పంచాయతీల్లో ఏ వీధిలో చూసిన చెత్తచెదారంతో దుర్గంధం వెదజల్లుతుంది. పర్యవేక్షణ అధికారులు బాధ్యత తీసుకొని ప్రతి పంచాయతీలో డంపింగ్ యార్డులు నిర్మిస్తేనే ఫలితం కనబడుతుంది.

నిధులు కొరత లేదు..

మండల కేంద్రంలో నిర్మించిన డంపింగ్ యార్డుకు రూ.3 లక్షలు విడుదల చేశాం. మిగత గ్రామాల్లో కూడా డంపింగ్ యార్డులు నిర్మించేందుకు సర్పంచ్‌లు ముందుకు వస్తే సిద్ధంగా ఉన్నాం. నిధులు కొరత లేదు.

కె.నాగేశ్వరరావు, ఏపీవో, ముండ్లమూరు

ఇంటర్వ్యూ

రూ. 100 కోట్ల టర్నోవర్ లక్ష్యం



యు.ఉమామహేశ్వరరావు, మేనేజర్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, ముండ్లమూరు

ప్రశ్న: 2017-18 సంవత్సరానికి సంబంధించి ఎంతమందికి రుణాలు మంజూరు చేశారు.

జవాబు: 2,866 మందికి రూ.37 కోట్లు ఇచ్చాం. 1557 మందికి బంగారు రుణాలు అందజేశారు. 10,572 మంది ఖతాదారుల నుంచి రూ. 16 కోట్ల డిపాజిట్లు సేకరించాం.

ప్ర: బ్యాంక్ పరిధిలో ఎన్ని పొదుపు సంఘాలకు రుణాలు అందజేశారు?

జ: 302 పొదుపు సంఘాలు ఉండగా 276 సంఘాలకు రూ.5 కోట్లు కల్పించాం.

ప్ర: మొండి బకాయిల పరిస్థితి ఏమిటి?

జ: గత ఏడాది వరకు కోటి రూపాయిలు బకాయిలు ఉండేవి. ఈ ఏడాది రూ.20 లక్షలకు చేరుకున్నాయి.

ప్ర: మొత్తం బ్యాంకు టర్నోవర్ ఎంత పెరిగింది?

జ: రూ.52 కోట్లతో లావాదేవీలు జరుగుతున్నాయి. దీనిని రూ.100 కోట్లు పెంచేందుకు ప్రయత్నిస్తున్నాం.

ప్ర: తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తున్నారా?

జ: ఖాతాదారులు రూ. లక్ష లోపు రుణం తీసుకుంటే తక్కువ వడ్డీ ఉంటుంది. ఎలాంటి భూమి తనఖా అవసరం లేకుండా రూ.2 లక్షల పంట రుణాలు ఇస్తున్నాం.

ప్ర: ఖాతాదారులు ప్రమాదశావత్తు మరణిస్తే వారి కుటుంబాలకు ఎలాంటి సహాయం అందుతుంది.

జ: లక్ష రూపాయలు ప్రమాద బీమా చెల్లిస్తున్నాం.

- ముండ్లమూరు

సమస్యలు లేవనెత్తని సభ్యులు

- సాదాసీదాగా సర్వభ్య సమావేశం



సమావేశలో మాట్లాడుతున్న ఎంపీపీ రత్నమ్మ

కురిచేడు : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సభ్యులెవరూ ఎటువంటి సమస్యలు లేవనెత్తలేదు. అధికారులు తమ శాఖల పనితీరు వివరించి నివేదికలు చదివారు. దీంతో సమావేశం ముగిసింది. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ గడ్డం వెంకట రత్నమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. శాఖల వారీగా అధికారులు నివేదికలు చదివారు. తమ శాఖల పనితీరును వివరించారు. చివరగా ఎంపీపీ గడ్డం వెంకట రత్నమ్మ మాట్లాడారు. విద్యాశాఖ పనితీరు బాగుండాలని కోరారు. చాలా మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లినందున కొత్తవారు విధుల్లో చేరుతున్నారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తమ కేంద్రాల్లో చిన్న పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలన్నారు. కేంద్రాల్లో ఇంగ్లీషు మీడియం తరగతులు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గృహాలు మంజూరు అయిన వారు వెంటనే నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశానికి గైర్హాజరు అయిన అధికారులకు నోటీసులు ఇవ్వనున్నట్టు ఎంపీడీవో శ్రీనివాస రావు తెలిపారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఏఈ ఆర్‌వీ సుబ్బయ్య, ఈవోఆర్డీ కోటేశ్వర రావు, ఏవో జ్యోత్నదేవి, వైద్యాధికారి ప్రవీణ్, పశువైద్యాధికారి సాంబశివరావు, ఎక్సైజ్ ఎస్సై అంజయ్య, అంగన్‌వాడీ సూప్‌వైజర్లు, అటవీశాఖ గార్డు గంగాధర రావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

690 మందికి ఎంఆర్ వ్యాక్సిన్లు

తాళ్లూరు : వైద్యశాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక శ్రీ ఏబీసీస్కూల్‌లో 690 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లను వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వరావు, డైరెక్టర్లు తూము శ్రీనివాసరెడ్డి, కాలేషాబాబు, ఏఎన్‌ఎం రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాగంబొట్లపాలెంలో జ్వరాల విజృంభన

- లక్కవరంలోనూ జ్వరపీడితులు
- వైద్య శిబిరాలు నిర్వహించాలని ప్రజల వినతి

తాళ్లూరు : మండలంలోని నాగంబొట్లపాలెం గ్రామంలో జ్వరాలు మళ్లీ విజృంభించాయి. 15 రోజుల క్రితం జ్వరాలు తీవ్రంగా ఉండటంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమై వైద్యశిబిరాలు ఏర్పాటు చేయగా కొంత మేర తగ్గుముఖం పట్టాయి. రెండురోజులుగా మళ్లీ పరిస్థితి తిరగబడింది. జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయి. 50 మందికి పైగా జ్వరాల బారిన పడి చికిత్సలు పొందుతున్నారు. గ్రామంలో మంచినీరు లేదని, మినరల్ వాటర్ ప్లాంట్ నీటినే సేవిస్తున్నామని, ఆ నీటి వల్లే ఆనారోగ్యంపాలవుతూ జ్వరాలు వస్తున్నాయని కొందరు ఆరోపిస్తున్నారు. వాటర్ ప్లాంట్ నీటిని పరీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

లక్కవరంలో ఇంటింటికీ జ్వరాలు

మండలంలోని లక్కవరం గ్రామంలో కూడా జ్వరాలు తీవ్రంగా ఉన్నాయి. ఇంటికి ఇద్దరు చొప్పున జ్వరపీడితులు ఉన్నారు. గ్రామంలో మంచినీరు సరిగాలేక పోవడం వల్ల బోరు నీటిని సేవిస్తూ అనారోగ్యం పాలవుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. ఇక్కడ కూడా సుమారు 50 జ్వరాల బారిన పడ్డారు. దళిత వాడలో జ్వరపీడితులు ఎక్కువగా ఉన్నారు. వీరంతా కీళ్లు, కాళ్లు, చేతులు నొప్పులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ఆర్‌ఎంపీల వద్ద వైద్యం చేయించుకున్నా నయం కావకపోవడంతో చీమకుర్తి, ఒంగోలు వెళ్లి చికిత్సల కోసం వేలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి వైద్యశిబిరం ఏర్పాటు చేసి జ్వరాలు తగ్గుముఖం పట్టే వరకు చికిత్సలు జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

భవిత కేంద్రం ఆకస్మిక తనిఖీ

కురిచేడు : జిల్లా ఇన్‌క్లూజివ్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ రాచపూడి జగన్నాథరావు స్థానిక భవిత కేంద్రాన్ని గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, బోదనా పద్ధతులను పరిశీలించారు. ఓ విద్యార్థిని బ్రెయిలీ లిపిలో రాసే విధానాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు పట్టీ, రికార్డులను తనిఖీ చేశారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లలు భవిత కేంద్రానికి రాకమందు ఎలా ఉన్నారు వచ్చాక ఏమైనా మార్పులు వచ్చాయా అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఐఈఆర్ ఉపాధ్యాయులు గురవారెడ్డి, చెన్నకేశవులు, ఉమాదేవి ఉన్నారు.



వివరాలు తెలసుకుంటున్న అసిస్టెంట్ కోఆర్డినేటర్ జగన్నాథరావు



సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న బాలింతలు, గర్భిణులు

సామూహిక సీమంతాలు

తాళ్లూరు : తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని నాగబొట్లపాలెం గ్రామంలో గురువారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పుట్టగానే బిడ్డకు ముర్రుపాలు పడితే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కా ర్యకర్తలు సీహెచ్ వాణి, కె.జయలక్ష్మి, వి.విజయమ్మ, వి.కోమలి తదితరులు పాల్గొన్నారు.

'అనసూయ' సేవలు ఆదర్శం

పెద ఉల్లగల్లు (ముండ్లమూరు) : బదిలీపై దర్శి మండలం చలివేంద్రం పాఠశాలకు వెళ్తున్న స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని బి.అనసూయ అంకితభావంతో పనిచేసి ఆదర్శంగా నిలిచారని పెద ఉల్లగల్లు కొత్తూరు ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు షేక్ మస్తాన్‌వలి పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో అనసూయకు సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, షాహినబేగం, ఏవీ నారాయణ, ఎస్‌కే అబ్దుల్లా, అంగన్‌వాడీ కార్యకర్త చైతన్య భారతి పాల్గొన్నారు.

సినిమాలు

దర్శి

వెంకటేశ్వర	ఫిదా
శ్రీనివాస	దండుపాళ్యం-2
శివశంకర్	గౌతమ్‌నంద
భాస్కర్	డిజె



మంచి నీటి చెరువులో మేత మేస్తున్న గొర్రెలు

గొంతెండుతోంది

ఎడారిలా మంచినీటి చెరువు

వారం రోజులుగా నీటి సరఫరా బంద్

పట్టించుకోని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

కురిచేడు : మండలంలోని దాహం తీవ్రతరమైంది. 15 గ్రామ పంచాయతీలు, 32 గ్రామాలు ఉండగా 14 గ్రామాలకు రక్షిత నీటిని అందించే మంచినీటి చెరువు ఎండిపోయింది. దీంతో వారం రోజులుగా నీటిసరఫరా బంద్ అయిన గ్రామీణ నీటి సరఫరా అధికారులకు చీమకుట్టినట్లయిన లేదు. ప్రజలు గొంతు ఎండి విలవిల్లాడుతున్నారు. రక్షితనీరు లేక మినరల్ వాటర్ కొనుగోలు చేయలేక పేద వర్గాలు అందుబాటులోని ఫ్లోరిన్ నీటినే తాగుతున్నారు.

మండలంలో 14 గ్రామాలకు రక్షిత నీటిని అందించేందుకు నెదర్లాండ్ ప్రభుత్వం సహకారంతో ఆవులమంద రోడ్డులో కొండ పక్కనే ఎస్‌ఎపీ స్కీము ఏర్పాటు చేశారు. దానికి సాగర్ కాలువ పక్కనే అట్లపల్లి రిజర్వాయర్‌ను నిర్మించారు. రిజర్వాయర్ నీటిసామర్థ్యం 245 మిలియన్ లీటర్లు.



నీరు లేక నెర్రలు బారిన చెరువు

సాగరు కాలువలకు నీటి విడుదల కావడంతో చె రువులో నీరు ఖాళీ అయింది. ఉన్న కొద్దిపాటి నీటిలో ఉన్న చేపల కోసం కొద్దిమంది చెరువులోనికి దిగి నీటిని బురదమయం చేశారు. దీంతో ఆ నీరు తాగడానికి పనికి రాకుండా పోయింది.



ఎండిపోయిన ఫిల్టర్ బెడ్లు

చెరువులో నీరు ఎండుతుందని గ్రహించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల్లో చలనం లేదు. ప్రజల దాహార్తి తీర్చడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించలేదు. ఈ విషయమై వారిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత వేసవిలో చెరువులో నీరు ఎండిపోయిన ఫిల్టర్ బెడ్ల చుట్టూ బోరు వేసి వాటి ద్వారా నీటిని గ్రామంలోనికి పంపిణీ చేశారు. ఈ సంవత్సరం ఆ దిశగా అధికారులు ఆలోచించకపోవడం ఏమిటని ప్రజలు విమర్శిస్తున్నారు. రక్షితనీరు సరఫరా కాకపోవడంతో మినరల్ వాటర్ వ్యాపారుస్థుల పరిస్థితి మూడు పువ్వులు ఆరు కాయలుగా మారింది. మినరల్ వాటర్‌ను కొనుగోలు చేయలేక ప్రజలు అందుబాటులో ఉన్న ఫ్లోరిన్ నీటినే తాగి లేని రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. కనీసం ట్యాంకర్ల ద్వారా అయిన నీటిని సరఫరా చేయాలని వారు కోరుతున్నారు.

అర్హులందరికీ పక్కా గృహాలు

పసుపుగల్లు (ముండ్లమూరు) : ప్రజాసాధికార సర్వే ఆధారంగా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం పక్కాగృహాలు మంజూరు చేస్తుందని తహసీల్దార్ బి.గంగాధరరావు తెలిపారు. గురువారం మండలంలోని పసుపుగల్లు దళితవాడలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఇందూరి పిచ్చిరెడ్డి అధ్యక్షత వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ మంజూరైన గృహాలకు నిర్మాణం కోసం రూ.1.50 లక్షలు చొప్పున ఇవ్వనున్నట్టు చెప్పారు. కెల్లంపల్లిలో జరిగిన గ్రామసభలో హౌసింగ్ ఏఈ రవిశంకర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహాలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు వి.పౌలు, వీఆర్‌వోలు హనుమంతరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరని వీధి దీపాలు

- **పగటి పూటా వెలుగులే..**
- **విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం**



పట్టపగలే వెలుగుతున్న లైట్

దొనకొండ : విద్యుత్‌ను పొదుపుగా వాడాలని ప్రభుత్వాలు ప్రకటిస్తున్నా దొనకొండలో వీధిలైట్లు పగలు, రాత్రి తేడాలేకుండా వెలుగుతున్నాయి. వీవీపురం, యర్రబాలెంలలో వీధి లైట్లు నిత్యం వెలుగుతూ ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. తాము లైట్లను ఆపాలనుకున్నా ఫీజు బాక్సుల్లో వైర్లను చూసి సాహసం చేయలేకపోతున్నామని స్థానికులు చెబుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలుగజేసుకుని పగటి పూట లైట్లు వెలుగకుండా చర్యలు తీసుకునేలా విద్యుత్ సిబ్బందిని ఆదేశించాలని వారు కోరుతున్నారు.

సిండికేట్ బ్యాంక్ ఖాతాదారులకు ఆన్‌లైన్ కష్టాలు



బ్యాంకులో ఆన్‌లైన్ పనిచేయక రద్దీగా ఉన్న దృశ్యం

దొనకొండ : మండల కేంద్రమైన దొనకొండలోని ఒకే ఒక్క సిండికేట్ బ్యాంకులో రెండు రోజులుగా ఆన్‌లైన్ సేవలు పనిచే యక ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకు పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు, పెన్షనర్లు, రైతులు, పొదుపు గ్రూపుల మహిళలు, విద్యార్థులకు చెందిన వేలసంఖ్యలో ఖాతాలు ఉన్నాయి. ప్రతిరోజు ఖాతాదారులతో బ్యాంకు రద్దీగా ఉంటుంది. లావాదేవీలు జరుపుకోవాలంటే గంటల తరబడి నిరీక్షించాల్సిందే.

ఈ నేపథ్యంలో ఆన్‌సేవలు నిలిచిపోయాయి. దీంతో ఇటీవల ప్రభుత్వం రైతులకు అందించిన పంటనష్ట పరిహారం పొందేందుకు రైతులు, పెన్షన్లు, జీతాలు, ఉపాధి వేతనాలు కోసం అంతా పడిగాపులు కాస్తున్నారు. రుణాలు కోసం పొదుపు గ్రూపుల మహిళలు, కార్పొరేషన్ రుణాల నిమిత్తం వస్తున్న నిరుద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దొనకొండలో మరో బ్యాంకును ఏర్పాటు చేస్తే కష్టాలు తీరుతాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

త్వరితగతిన నిర్మించుకుంటే బిల్లులు చెల్లిస్తాం

పెద ఉల్లగల్లు (ముండ్లమూరు) : ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింది మంజూరైన ఇళ్లను త్వరితగతిన నిర్మించుకుంటే వెంటనే బిల్లులు చెల్లిస్తామని గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ పి.రవిశంకర్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మండలంలోని పెద ఉల్లగల్లు, జమ్మలమడక గ్రామాల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట చావా బ్రహ్మయ్య, నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షుడు వాతల వెంకటసుబ్బారెడ్డి ఉన్నారు.



గృహాలను పరిశీలిస్తున్న హౌసింగ్ ఏఈ రవిశంకర్ శ్రీనివాసరావు

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



మాట్లాడుతున్న దళితసేన అధ్యక్షుడు మార్కు

దర్శి : ఎస్సీ వర్గీకరణ బిల్లుకు వెంటనే చట్టబద్ధత కల్పించాలని రాష్ట్ర దళితసేన అధ్యక్షుడు కె.మార్కు డిమాండ్ చేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ దర్శి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగల న్యాయమైన కోరికను తీర్చకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. టీడీపీ, బీజేపీలు గతంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఎ, బి, సి, డి వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలన్నారు. మాదిగల న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించకపోతే పాలకులు తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమార్పీఎస్ దర్శి మండల శాఖ అధ్యక్షుడు గండి మోషే, దళితసేన ప్రధానకార్యదర్శి జి.ప్రేమ్‌కుమార్, నాయకులు ఎన్.నరసయ్య, యిర్మీయా, జి.సామ్యేల్, ఆర్.కోటయ్య, ఎన్.బాబురావు, ఇ.దానియేలు తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలతో వ్యాధి నిరోధక శక్తి

శంకరాపురం, మారెళ్ళ (ముండ్లమూరు) : బిడ్డకు ముర్రుపాలు పడితే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు బి.ఇందిరమ్మ, కుసుమకుమారి అన్నారు. గురువారం మండలంలోని శంకరాపురం, మారెళ్ళలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలింతలు పౌష్టికాహారంతో పాటు ఆకుకూరలు, పాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. శంకరాపురంలో సర్పంచ్ కూరపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు గరటమ్మ, రమణకుమారి, అజిత, మెర్సీగ్రేస్ పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న సర్పంచ్ శ్రీనివాసరావు

మంత్రి శిద్దాకు రుణపడి ఉంటా



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న మంత్రి శిద్దా

వేంపాడు (ముండ్లమూరు) : మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన పద్మనాబుని రామకృష్ణ కాలేయ వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స కోసం భారీగా డబ్బులు అవసరం కావడంతో స్థోమత లేక ఇంటి వద్దే కాలం వెల్లదీస్తున్నాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక మంత్రి శిద్దా రాఘవరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి పరిస్థితి వివరించి సీఎం సహాయనిధి నుంచి రూ. 10 లక్షలు మంజూరు చేయించారు. చెక్కును మంత్రి శిద్దా చేతుల మీదుగా గురువారం బాధితుడి మామయ్య సుబ్బారావు అందుకున్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ మేదరమెట్ల వెంకట్రావు, డీసీ ఛైర్మన్ గంగినేని శేషగిరిరావు, శిఖాకొల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. బాధితుడు రామకృష్ణ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ జీవితాంతం మంత్రి శిద్దాకు తమ కుటుంబం రుణపడి ఉంటుందన్నారు.

ఆర్టీసీ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

కందుకూరు : ఆర్టీసీ బస్‌లలో ఐదేళ్ల లోపు చిన్నారులకు ఉచిత ప్రయాణం, 12 సంవత్సరాల లోపు చిన్నారులకు రాయితీ కల్పిస్తున్నందున ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డీఎం శ్రీనివాసశర్మ తెలిపారు. ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ ప్రయాణం పూర్తిగా ఉచితం కాగా 12 సంవత్సరాల లోపు వారికి ఏసీ సర్వీసులలో 25 శాతం, మిగిలిన సర్వీసులలో 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. వయస్సు ధృవీకరణకు ఆధార్ కార్డు, పుట్టినతేది సర్టిఫికేటు, రేషన్‌కార్డు, బస్సుపాస్‌లలో ఏదైనా చూపించవలెనని డీఎం తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



కిమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం

కిమ్స్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

కందుకూరు : మండలంలోని కోవూరు గ్రామంలో ఒంగోలు కిమ్స్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. కోవూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ వైద్యశిబిరానికి 200 మంది హాజరు కాగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు షుగరు, బిపి, ఇసిజి లాంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పటల్స్ వైద్యులు డా. నందకిషోర్, డా. సుధీర్‌బాబు, పారా మెడికల్ సిబ్బంది , క్యాంపు నిర్వాహకులు అర్థాకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న టీచరుకు ఘన సన్మానం

కాకర్లపాలెం(వలేటివారిపాలెం): ఉద్యోగులకు బదిలీలు సహజమని సర్పంచ్ డొక్కా అచ్చమ్మ తెలిపారు. మండలంలోని కాకర్లపాలెం ఎంపిపి స్కూలులో టీచరుగా పనిచేసి సిఎస్‌పురం బదిలీ అయిన టీచరును గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దచౌడి బోయిన యానాది మాట్లాడుతూ విద్యార్థులకు టీచరు శ్రీనివాసరావు క్రమశిక్షణతో కూడిన విద్యనందించినట్లు తెలిపారు. అంతేగాక శ్రీ నివాసరావు పాఠశాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. అనంతరం టీచరు శ్రీనివాసరావును పలువురు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చౌడిబోయిన సుబ్బాయమ్మ, బంగారుస్వామి, పెయ్యిల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సైడు కాలువలు లేక నిలిచిన వర్షపునీరు

వలేటివారిపాలెం: మండలంలోని పోకూరు గ్రామంలోని సిమెంటు రోడ్డుకు సైడు కాలువలు లేక వర్షపునీరు నిలిచిపో యింది. గతంలో సిమెంటు రోడ్లు నిర్మించిన కాంట్రాక్టరు వర్షపునీరు ఊరి బయటకు వెళ్లేందుకు సైడుకాలువలు నిర్మించలేదు. దీంతో వర్షపు నీరంతా నిల్వ ఉండి చిన్నపాటి కుంటను తలపిస్తున్నాయి. వర్షపు నీరు ఎటూపోయే అవకాశం లేదు. సిమెంటు రోడ్డుపైనే నిలబడిపోయాయి. ఆ నీరంతా నిల్వ ఉండి మురుగునీరుగా మారే అవకాశం ఉంది. ఆ మురుగునీటిలో దోమలు వృద్ధి చెంది ఆ ప్రాంతవాసులకు వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. దీనికి తోడు సిమెంటు రోడ్డు రెండు వైపులా ఇళ్లు నిర్మించుకున్నవారు ఎత్తు ప్రదేశంలో నిర్మించుకోవడంలో ఆ ప్రాంతంలో పడిన వర్షం నీరంతా పల్లంగా ఉన్న సిమెంట్ రోడ్డుపై చేరి నిలిచిపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

నిరుద్యోగ భృతి కోసం చలో కలెక్టరేట్

గుడ్లూరు: నిరుద్యోగ భృతి సాధన కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆగస్టు 7న నిర్వహించనున్న చలో కలెక్టరేట్ కార్యక్రమం జయప్రదం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా మెయిన్ ప్రాథమిక పాఠశాలలో డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. జాబు కావాలంటే బాబు రావాలన్నారు. బాబు వచ్చి మూడేళ్లు గడిచినా జాబు ఎవరికీ రాలేదని వెంకటేశ్వర్లు విమర్శించారు. మోడీ జమానాలో ఉన్న ఉద్యోగాలు ఊడిపోతున్నాయని, లక్షలాది ఉద్యోగులు ఖాళీగా ఉండి ఒక్క రైల్వేలోనే 2.35ల క్షలు ఉద్యోగాలు ఉండగా భర్తీ చేయలేదని వెంకటేశ్వర్లు విమర్శించారు. మరోవైపు అరుణ్‌జైట్లీ రాజ్యసభకు రాతపూర్వకంగా రాసిచ్చిన సమాచారం ప్రకారం దేశంలో లక్ష నలభైవేలు పరిశ్రమలు మూతపడ్డాయి. ఇప్పటికైనా నిరుద్యోగ సమ స్య పట్టిపడీస్తుంటే పరిశ్రమల మూతపడ్డ కారణంగా నిరుద్యోగ సమస్య తీవ్ర రూపం దాల్చిందని సిపిఎం మండల కార్యదర్శి జాలయ్య విమర్శించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు కె.వెంకయ్య, మల్లిఖార్జున, రామచంద్రయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జిలతో ఇక్కట్లు

- రోగులకు అందని వైద్యసేవలు
- డాక్టరు కోసం రోగులు ఎదరు చూపులు
- పర్మినెంట్ డాక్టరును నియమించాలని వినతులు

వలేటివారిపాలెం: వలేటివారిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పూర్తిస్థాయిలో వైద్యం అందడం లేదు. దీంతో రోగులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. గత రెండు నెలల నుండి రోగులకు వారానికి మూడురోజులు మాత్రమే వైద్యం అందుతుంది. దీనికి కారణం పిహెచ్‌సికి ఇన్‌చార్జ్ వైద్యాధికారిని నియమించడమే. గత రెండు నెలల క్రితం ఉన్నటువంటి డాక్టరును వేరే పిహెచ్‌సికి బదిలీ చేశారు. అయితే అప్పటి నుండి ఆయన స్థానంలో డాక్టరును నియమించలేదు. పొన్నలూరు పిహెచ్‌సి డాక్టరు ఆంజనేయులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఆయన వారంలో మూడు రోజులు పొన్నలూరు పిహెచ్‌సిలో మరో మూడు రోజులు వలేటివారిపాలెం పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్నాడు. వారంలో రోగులకు మూడురో జులు వైద్యసేవలు చేస్తే మిగిలిన మూడు రోజులు ఎవరు వైద్యసేవలు అందిస్తారో ఉన్నతాధికారులకే తెలియాలి. ఉన్నతాధికారుల నిర్ణయాల వలన పొన్నలూరు, వలేటివారిపాలెం మండలాల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుంది. రెండు మండలాల ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందడం లేదు. అంతేగాక డాక్టరు ఏరోజు ఏపిహెచ్‌సిలో ఉంటాడో తెలియక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. డాక్టరు కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజారో గ్యంపై ఉన్నతాధికారులు అంత నిర్లక్ష్యం మంచిదికాదని ప్రజలు చెబుతున్నారు. వలేటివారి పాలెం పిహెచ్‌సికి పూర్తిస్థాయి వైద్యాధికారిని నియ మిస్తే రోగులకు పూర్తిస్థాయి వైద్యం అందుతుందని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి ఇన్‌ఛార్జ్‌ల స్థానంలో పూర్తిస్థాయి వైద్యసేవలు అందించేందుకు రెగ్యులర్ డాక్టర్లను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.



వలేటివారిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

15ఏళ్ల లోపు పిల్లలందరికీ ఎంఆర్ టీకాలు తప్పనిసరిగా వేయాలి

లింగసముద్రం: 15 ఏళ్లలోపు పిల్లలందరూ మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్‌లు వేయించుకొని ప్రాణాంతక వ్యాధుల బారీ నుండి రక్షణ పొందాలని లింగసముద్రం పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వంకాయలపాటి మాల్యాద్రి పేర్కొన్నారు. గురువారం ఆయన లింగసముద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జరిగిన మీజిల్స్-రూబెల్లా టీకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం న్నారులకు 9 నెలల నుంచి 15 సంవత్స రాలలోపు పిల్లలకు ఒకే టీకాతో రెండు వ్యాధులను నయం చేసేందుకు ఎంఆర్ టీకాను ప్రవేశపెట్టిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖాధి కారులు, సిబ్బంది మండలంలోని 15 సంవత్సరాలలోపు పిల్లలందరికి ఈ టీకాలను వేయాలని చెప్పారు. ఈ సందర్భంగా లింగసముద్రం పంచాయతీలోని వాకమళ్ళవారిపాలెం, జంపాలవారిపాలెం, వివిపాలెం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో, లింగసముద్రంలోని శ్రీసాయిశ్రీనివాస, మధర్ థెరిస్సా, గోమతి ప్రవేటు పాఠశాలల విద్యార్థులకు పిహెచ్‌సి వైద్యాధికారి డా. కె.సునీల్‌గవాస్కర్ ఈ టీకాలను వేయించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుధాకర్, సూపర్‌వైజర్ కృష్ణంరాజు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినులకు టీకాలు వేస్తున్న దృశ్యం

ఆక్రమణలు తొలగించాలని తహసీల్దార్‌కు విజ్ఞప్తి

లింగసముద్రం: మండలంలోని యర్రారెడ్డిపాలెం గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలంలో ఆక్రమణలను తొలగించాలని మాజి సర్పంచ్ వెన్నపూస చెంచురెడ్డి, గ్రామస్థులు వెన్నపూస కొండారెడ్డి, ఎస్ మాల్యాద్రి, నాగిరెడ్డి, బత్తల మాల్యాద్రి తదితరులు తహసీల్దార్ టి వెంకటేశ్వరరావుకు విజ్ఞప్తి చేశారు. గురువారం వారు లింగసముద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ టి.వెంకటేశ్వరరావును కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. గతంలో గ్రామ సర్వే నెంబర్ 101/2 4సెంట్ల స్థలాన్ని అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించారని చెప్పారు. అయితే కొన్ని కారణాల వలన ఈ స్థలంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్మించలేదన్నారు. ఇటీవల ఇన్‌ఛార్జ్ తహసీల్దార్‌గా పనిచేసిన ఎస్‌వి సుబ్బారావు ఈ స్థలాన్ని పరిశీలించి అంగన్‌వాడీ కేంద్రం నిర్మించేందుకు అనువైనదిగా చెప్పారు. అయితే ఈ స్థలాన్ని ఎస్సీ కాలనీకి చెందిన కొందరు ఆక్రమించి రేకుల షెడ్డు వేశారని వారు చెప్పారు. ఈ స్థలంలో ఆక్రమణలు తొలగించి అంగన్‌వాడీ కేంద్రం భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తాను రికార్డులో స్థలాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని చెప్పారు.

జీవో నెం.40ను రద్దు చేయాలి : సీపీఎం

గుడ్లూరు: సోమశిల ప్రాజెక్టు నుండి రాళ్ళపాడు రిజర్వాయర్‌కు నీళ్లు తరలించే పథకం ఒక్క అడుగు కూడా ముందుకు కదల్లేదుగానీ రాళ్ళపాడు ప్రాజెక్టు నుండి 1.5 టిఎంసీల నీరు కామదేను పశుక్షేత్రానికి తరలించే జీవో నెం.40ను మాత్రం ఆగమేఘాల మీద తీసుకురావడాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి వెంకటేశ్వర్లు తీవ్రంగా విమర్శించారు. గత నాలుగు సంవత్సరాల నుండి వర్షాలు లేక రాళ్ళపాడు ప్రాజెక్టు కింద పంటలు పండక రైతులు, కూలీలు అల్లాడుతుంటే రాళ్ళపాడు నుంచి నీటిని తరలించడం అన్యాయమని ఆయన అన్నారు. వెంటనే జీవో నెంబర్ 40ను రద్దు చేయాలని లేకుంటే రాళ్ళపాడు రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రేషన్ బియ్యం తీసుకెళ్తూ గుండెపోటుతో మృతి

గరుకుపాలెం (వలేటివారి పాలెం): మండలంలోని పోలినేని చెరువు పంచాయతీలోని గరుకుపాలెంలో మద్దు చెన్నమ్మ(50) పోలినేని చెరువు వెళ్ళి రేషన్ బియ్యం తీసుకొని తిరిగి గరుకుపాలెం వెళ్తుండగా గుండెపోటుతో మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. చెన్నమకు భర్త ఐదుగురు పిల్లలు ఉన్నారు. చెన్నమ్మ మృ తితో కుటుంబసభ్యులు బోరున విలపిస్తున్నారు.

మోపాడులో తల్లిపాల వారోత్సవాలు

కందుకూరు : మండలంలోని మోపాడు గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మోపాడు గ్రామ పంచాయితీ పరిధిలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు సంయుక్తంగా తల్లిపాల విశిష్టతను తెలియజేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో సర్పంచ్ శ్యామల ముఖ్య అతిథిగా పాల్గొని తల్లిపాల విశిష్టతను తెలిపారు. బిడ్డ పుట్టాక అరగంటలోగా ముర్రుపాలు పట్టిస్తే బిడ్డకు రోగనిరోధక శక్తి పెరిగి అనేక టీకాలకన్నా శక్తివంతంగా బిడ్డ ఆరోగ్యాన్ని రక్షిస్తుందని తెలిపారు. అదేవిధంగా కనీసం బిడ్డకు ఆరునెలల వయస్సు వచ్చేవరకు తల్లిపాలు పట్టించటం తల్లీ బిడ్డలకు ఎంతో శ్రేయస్క రమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు పి.లలితాలక్ష్మి, కె. సుభాషిణి, ఎన్.కనకదుర్గ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



మోపాడులో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

● సినిమాలు

కందుకూరు

రాజ్	- మాయామాల్
యువరాజ్	- నిన్నుకోరి
ప్రశాంతి	- రారండోయ్..
కోటేశ్వర	- దండుపాళ్యం2
రాఘవ స్క్రీన్-1	- ఫిదా
రాఘవ స్క్రీన్-2	- గౌతమ్‌నంద

నేడు గుడ్లూరు మండలంలో ఎమ్మెల్యే పోతుల పర్యటన

గుడ్లూరు : మండలంలోని చేవూరు, పాజర్ల, చిమిడితపాడు గ్రామాలలో ఎమ్మెల్యే పోతుల రామారావు శుక్రవారం పర్యటిస్తారని ఎంపిడిఓ ।నివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాలలో సమస్యలపై ప్రజలతో నేరుగా మాట్లాడటం, గ్రామాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఎమ్మెల్యే చర్చిస్తారని ఆయన తెలిపారు. వివిధ శాఖల అధికారులంతా సంబంధిత పూర్తిస్థాయి సమాచారంతో హాజరు కావాలని ఆయన కోరారు.

కరేడులో సమస్యల పరిశీలన, అభివృద్ధి కార్యక్రమాలు

● **పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు**

ఉలవపాడు(కందుకూరు):గ్రామాల పర్యటనల్లో భాగంగా కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు గురువారం మండలంలోని కరేడులో పర్యటించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పర్యటిస్తూ ప్రజల నుండి నేరుగా సమస్యలు తెలుసుకోవటం ద్వారా అవకాశం ఉన్నవాటిని అక్క డికక్కడే ఇతరత్రా కార్యక్రమాలకు ప్రయాణికలు సిద్ధం చేసుకోవటం లక్ష్యంగా ఎమ్మెల్యే రామారావు చేస్తున్న పర్యటనలో కరేడులో చేపట్టిన కార్యక్ర మానికి ప్రజలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కరేడులో పలుఅభివృద్ధి పనులకు శంఖు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయగా పోతుల రామారావుకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికా రు. కరేడులో 6.50లక్షల రూపాయలతో, 5లక్షల రూపాయలతో టెంకాయచెట్లపాలెంలలో నూతన ంగా నిర్మించిన రెండు సిమెంటు రోడ్లను ప్రారం భించారు. ఈ సందర్భంగా మత్స్యకారులకు వలలు పంపిణీ చేశారు. రామకృష్ణాపురంలో నిర్మించతలపెట్టిన చెక్‌డ్యాంకు భూమిపూజ చేశారు. ఆకుతోట సంఘం దగ్గర నూతనంగా మంచినీటి పైపులైన్ వేసిన బోరును ప్రారంభించారు. పెదపల్లిపాలెం, అలగాయపాలెం రెడ్డిపాలెం, కరేడులోని ఓరగంటి రెడ్డిపాలెంలలో 15లక్షల రూపాయలతో నిర్మిస్తున్న మూడు సిమెంటు రోడ్లకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన 13 పక్కా గృహాలకు శంఖుస్థాపన చేశారు.


మత్సకారులకు వలలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పోతుల

టెంకాయచెట్లపాలెంలో మత్స్యకారులకు ప్రభుత్వం మంజూరు చేసిన సబ్సిడీపైబోటు, ఆటోను పంపిణీ చేశారు.అనంతరం బద్దిపూడి గ్రామంలో ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం మంజూరు చేసిన 20 వలలు, ఒక ఆటోను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాలలో ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే తగిన శాఖ అధికారుల ద్వారా సమస్యలను పరిష్క రిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆయా గ్రామాలలోని ప్రజలు సిమెంటు రోడ్లు, పించన్లు మంజూరు చేయించాలని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కసు కుర్తి ఆదెన్న, జడ్పీటీసి మల్లవరపు పద్మావతి, ఎం పిపి చిన్నమ్మి, మండల తెదేపా అధ్యక్షులు సుబ్బా రావు, సర్పంచ్ కోటేశ్వరమ్మ, మక్కేనారాయణ, స్వర్ణ పరంధామరెడ్డి, పి.శ్రీనివాసులు, కె.కోటిలింగం, డి.వెంకట్రావు, ఎం.రాంబాబు, బంగారురెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మరమ్మతులను పర్యవేక్షిస్తున్న ఏఈ పద్మజ తదితరులు

పెద్దబజారులో మంచినీటి పైప్‌లైను లీకేజీకి మరమ్మతులు

కందుకూరు : పట్టణం లోని శివాలయం సమీపం లో పెద్ద బజారులోని ప్రధాన పైపులైనుకి లీకేజి ఏర్పడి తాగునీరు వృథాగా పోతుండగా గురువారం మున్సిపల్ అధికారులు పైపులైను లీకేజికి మరమ్మ తులు చేయించారు. ఏఈ పద్మజ ఆధ్వర్యంలో మున్సి పల్ సిబ్బంది ప్రధాన పైప్‌లైను లీకేజి ప్రాంతంలో తవ్వకాలు చేసి లీకేజికి మరమ్మతులు చేయించి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు.

ఎస్సీ కార్పొరేషన్ రద్దు తగదని నిరసన

కందుకూరు : ఎస్సీ కార్పొరేషన్‌ని రద్దు చేయాలన్న ఆలోచన తగదని, తక్షణం ఆ ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ కందుకూరు నియోజకవర్గ టిడిపి ఎస్సి సెల్ నాయకులు పలువురు బుధవారం సాయంత్రం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పలువురు ఎస్సి సెల్ నాయ కులు మాట్లాడుతూ కార్పోరేషన్‌ని విలీనం చేసి గ్రామీణాభివృద్ధి శాఖలో విలీనం చేయాలని ఆలోచిస్తున్నారన్న వార్తతో రాష్ట్రంలోని దళితులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీకౌన్సిలర్ చదలవాడ కొండయ్య, మట్టి గుంటశ్రీను, పట్టణ ఎస్సి సెల్ అధ్య క్షుడు జక్కుల మల్లిఖార్జున, చనమాల శ్రీధర్, కలవకూరి యానాది, నూకతోటి కోటేశ్వరరావు, పాలేటి కోటేశ్వరరావు, కె.శ్రీనివాసులు, ఎన్.మధు, బండి అశోక్, పల్నాటి చెన్నయ్య, కె.నాగభూషణం, లింగాబత్తిన మాల్యాద్రి, జక్కుల కేశవ, బొట్లగుంట శ్రీనివాసులు, ఏపూరి సుబ్బారావు, అండ్రా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న దళిత సంఘాల నాయకులు

పాఠశాలలను పరిశీలించిన ఎస్ఎస్ఏ ఎఎంఓ

కందుకూరు: మండలంలోని కొండముడుసుపాలెం ప్రాథమికోన్నత పాఠశాలను, పట్టణంలోని సింహాద్రినగర్ ప్రాథమిక పాఠశాలను సర్వశిక్షాభియాన్ అకడమిక్ మానిటరింగ్ అధికారి టి. హనుమంతరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా ఆయన పాఠశాలల రికార్డులు, రిజిష్టర్లను తనిఖీ చేయ టంతో పాటు విద్యార్థుల సామర్థ్యాలపై పరిశీలన జరిపారు. విద్య లో వెనుకబడిన విద్యార్థినీ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపటం ద్వారా విద్యాసంవత్సరం ప్రథమార్థం పూర్తయ్యేనాటికి వారు కూడా మెరుగైన విద్యార్థులుగా మారేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ముఖ్యంగా బి, సి గ్రేడ్‌ల విద్యా ర్థులకు మధ్యాహ్నం తర్వాత సవరణాత్మక బోధన అందించాలని సూచించారు. అనం తరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి హెచ్‌ఎంలకు సూచనలు చేశారు. ఆయన వెంట సిఆర్‌పి రమణారెడ్డి, హెచ్‌ఎంలు ఆనంద్, కె.విజయమ్మ తదితరులున్నారు.


విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఎఎంఓ

తెలుగు భాషా పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం కట్టాలి

కందుకూరు : తెలుగు భాష అంతరించిన నాడు తెలుగు సంస్కృతి కూడా కనుమరుగవుతుందని, మహోన్నతమైన మన సంస్కృతిని, భాషను కాపాడుకోవటానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీవారి సేవాసమితి ఉపాధ్యక్షుడు, సింగరాయకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు జి.వి.రాఘవరావు పేర్కొన్నారు. ఈనెల 27న తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని చేప ట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించేందుకు గురువారం స్థానిక జనార్ధన స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీవారి సేవాసమితి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సేవాసమితి ప్రతినిధులు, పలువురు తెలుగు పండితులు మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని, తెలుగు భాష తన ప్రాభవాన్ని కోల్పోయే పరిస్థితులపై చర్చించారు. ఏ భాషలో ప్రావీణ్యం సంపాదించినా మాతృభాషపై పట్టు ఉండటం ఎంతో అవసరమని, తల్లిదండ్రులు కూడా ఈ విషయాన్ని గుర్తించి తమ బిడ్డలకు తెలుగు భాషపై పూర్తి అజమాయిషీ ఉండేలా చూసుకోవాల్సిన ఉందని అభిప్రాయపడ్డారు. గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ఈనెల 27న తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా ఇంటర్మీడియట్‌లో తెలుగు సబ్జెక్టుని ఎంచుకుని 90 శాతంకు పైగా మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు ఇవ్వాలని తీర్మానించారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలకు సంబంధించి అర్హత ఉన్న విద్యార్థులు ఈనెల 12లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ।వారి సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎవిఆర్ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ।వారి సేవా సమితి ప్రతినిధులు ఇనకొల్లు మస్తానయ్య, పోట్లూరి వెంకటరావు, శీతాళం విప్రనారాయణ, అవనిగడ్డ నివాసరావు, పిగిలి కృష్ణయ్య, కొమరగిరి నారాయణ, తాతా శివకృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జివి రాఘవరావు

ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి కష్టాలు

● **పట్టించుకోని అధికారులు**

● **విద్యార్థులకు రోగాలు ప్రబలే ప్రమాదం**

వలేటివారిపాలెం: ప్రభుత్వ పాఠశాలలో సదుపాయాలు కల్పిస్తున్నామని పాలకులు, అధికారులు చెబుతున్న మాటలు కేవలం ప్రచారానికే పరిమితమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు విద్యార్థులను వేధిస్తున్నప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. వలేటివారిపాలెం మండలంలోని 41 ప్రాథమిక, 5 ప్రాథమికోన్నత, 4 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. అన్ని పాఠశాలల్లో సుమారు 3వేల మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. అయితే అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలవుతున్నప్పటికి విద్యార్థులకు శుద్ధజలాలను అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. విద్యార్థులకు శుద్ధిజలాలను అందించకపోవడంలో అడుగంటిన బోర్లలోని కలుషితనీరు తాగుతున్నారు. విద్యార్థులు ఫ్లోరిన్‌నీరు తాగి చిన్న వయస్సులోనే దీర్ఘకాలిక వ్యాధుల బారీనపడే అవకాశం ఉంది. మధ్యాహ్న భోజన సమయంలో తాగునీటి కోసం విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పలు పాఠశాలలో ఉపాధ్యాయులే ప్రత్యేక చొరవ తీసుకొని శుద్ధజలాలను సమకూర్చగా అనేక పాఠశాలలో శుద్ధజలాలు కరువై చేతిపంపులలోని ఫ్లోరిన్ నీటిని తాగుతున్నారు. అసలే సీజనల్ వ్యాధులు పొంచి ఉన్నాయి. వర్షాకాలంలో ఏ నీళ్లుబడితే ఆ నీళ్ల తాగడం వల్ల రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో శుద్ధజలాలను అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గృహ నిర్మాణాల లబ్ధిదారుల ఎంపికకు రేపటినుంచి ప్రత్యేక మేళా

కందుకూరు : కందుకూరు పట్టణంలో స్వంత గృహాలు లేని నిరుపేదలందరికీ పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న జి ప్లస్ 3 గృహ సముదాయాలకు లబ్దిదారులను ఎంపిక చేసేందుకు ఈనెల 5 నుండి 7వ తేది వరకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక మేళా నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జ్ కమీషనర్ సిహెచ్ శ్రీనివాసన్ తెలిపారు. జి ప్లస్ 3 అపార్ట్‌మెంట్లను 300 చదరపు అడుగులు, 365 చదరపు అడుగులు, 430 చదరపు అడుగుల కేటగిరిలలో నిర్మిస్తున్నందున లబ్దిదారులు తమకు ఏ కేటగిరి గృహం కావాలో నిర్ణయించుకునేందుకు మున్సిపల్ కార్యాలయంలో స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రత్యేక మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో వివిధ సందర్భాలలో స్వంత ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నవారు 3490 మంది ఉన్నారని వారంతా తమ రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంటు జిరాక్స్ కాపీలతో ఈ మేళాకు హాజరై తాము ఏ కేటగిరి ఇంటిని కోరుకుంటున్నారో నిర్ణయించుకోవాలని కమీషనర్ తెలిపారు. ఎన్టీఆర్ నగర్ పేరుతో స్థానిక ఎస్ఎస్ ట్యాంకు సమీపంలో నిర్మిస్తున్న ఈ గృహాల సముదాయంలో 300 చదరపు అడుగుల కేటగిరి గృహం రూ. 6.40 లక్షలు, 365 చ.అడుగుల కేటగిరి గృహం 7.60 లక్షలు, 430 చదరపు అడుగుల కేటగిరి యూనిట్ ధర రూ. 8.70 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. యూనిట్ విలువలో 3 లక్షల రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీగా సమకూరుస్తాయని లబ్దిదారులు తమ వాటాగా 300 అడుగుల కేటగిరికి రూ.500, 365 అడుగుల కేటగిరిలో రూ. 50వేలు, 430 అడుగుల కేటగిరిలో లక్ష రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని ఇన్‌ఛార్జ్ కమీషనర్ తెలిపారు. మిగిలిన మొత్తం బ్యాంకు రుణంగా సమకూరు స్తుందని రుణం మొత్తానికి నెల వారీగా నిర్ణయించే కంతులను గృహ కేటాయింపు అనంతరం లబ్దిదా రులు చెల్లించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. లబ్దిదారులు మేళాలో పాల్గొని తమకు కావాల్సిన కేటగిరిని నిర్ణయించుకోవాలని కమీషనర్ తెలిపారు.


నిర్మాణంలో ఉన్న సాయిబాబా ఆలయం

అభివృద్ధి కోసం అంతా ఒక్కటై

- శిథిల దేవాలయాల స్థానే కొత్త నిర్మాణాలు
- ముందుకొచ్చిన స్థల దాతలు
- స్వచ్ఛందంగా విరాళాలు
- ఆదర్శంగా నిలుస్తున్న చిరికూరపాడు


వినాయకస్వామి ఆలయం

గుడి, బడి గ్రామానికి నిండుదనాన్ని తెస్తాయి. శిథిలావస్థకు గురైన దేవస్థానాలు కాలగర్భంలో కలసిపోకుండా గ్రామస్తులంతా ముందుకొచ్చారు. భావితరాల వారికి అధ్యాత్మిక పరిమళాలు అందివ్వాలని నిర్ణయించుకున్నారు. విరాళాలు సేకరిస్తూ సాయిబాబా ఆలయం, శ్రీ అయ్యప్పదేవాలయం, వినాయకస్వామి దేవస్థానంతోపాటు కోదండ రామాలయం నిర్మించేందుకు ముందుకు వచ్చి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

జరుగుమల్లి : మండలం చిరికూరపాడు గ్రామం అంటే తెలియని వారుండరు గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంది. అభివృద్ధిలో ఆ గ్రామం ఎప్పుడు ముందే. ఇక్కడ దేవాలయాల నిర్మాణానికి గ్రామస్తులంతా కంకణం కట్టుకుని అందరు ముందుకు రావడంతో రూ.కోటి వరకు విరాళాలు సేకరించారు.

దీం తో గ్రామంలో దేవాలయాల నిర్మాణానికి ముందుకు వచ్చారు. 2015లో దేవస్థానాలు నిర్మించాలని నిర్ణయించుకున్న వెంటనే పను లు ప్రారంభించారు. స్థలాలు ఇచ్చేందుకు, విరాళాలు ఇచ్చేందుకు భక్తులు ముందుకు రావడంతో పనులు చకచకా జరుగుతున్నాయి. ఒక్కో ఆలయానికి ఒక్కో కమిటీ వేసుకుని గ్రామస్తులందరూ ముందుకు రావడంతో ఆలయాల నిర్మాణం సులభతరంగా మారింది. గ్రామంలో పురాతన ఆలయం కోదండ రామాలయం శిథిలావస్థ కు రావడంతో దానిని కూల్చివేసి తిరిగి నిర్మిస్తున్నారు. దేవస్థానం జీర్ణోద్ధారణకు దరఖాస్తు చేశారు. మి గిలిన సాయిబాబా, అయ్యప్ప స్వామి, వినాయకస్వామి ఆలయాలు నిర్మాణాలు రూపుదిద్దుకుంటున్నాయి. బాబా ఆలయంలో విగ్రహాన్ని రూ.3 లక్షలతో రాజస్థాన్ పరిసరప్రాంతం నుంచి కొనుగోలు చేశారు. దేవాలయంలో త్వరలో విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నారు. దీంతో పాటు ఆలయాన్ని పూర్తి హంగులతో తీర్చిదిద్దేందుకు కమిటీ సభ్యులు దృష్టి సారించారు.

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలు ప్రారంభం

మూలగుంటపాడు(సింగరాయకొండ): స్థానిక అమృత డిగ్రీ కళాశాలలో ని ర్వహిస్తున్న ఏపీ ఓపెన్ స్కూల్ నందు పదవ తరగతి, ఇంటర్ మీడియట్ లలో ప్రవేశాలకు దరకాస్తులు స్వీకరిస్తున్నట్లు ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ కోఆర్డినర్ వడ్లమూడి వెంకట ప్రసాద్ తెలిపారు. దరకాస్తుకు ఈ నెల తేది 31 చివరి తేది అన్నారు. పూర్తి వివిరాలకు 846491 6884, 8886780405 లను సంప్రదిం చాలన్నారు.

ఆర్‌టీసీ బస్టాండ్ పరిసరాల్లో అడ్డంకుల తొలగింపు

టంగుటూరు: స్థానిక ఆర్‌టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ కూడలిలో ప్రజలకు అడ్డంకిగా ఉన్న చిరు వ్యాపారుల బళ్లను గురువారం సాయంత్రం ఎస్సై సీహెచ్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు దాడి జరిపి అక్కడి నుండి తొల గించారు. ప్రధానంగా బస్టాండ్ పక్కనే నూతనంగా బ్రాందీషాపు పెట్టారు. ఇక్కడ మద్యం కొనుగోలు చేస్తున్న మం దుబాబులు షాపు బయటనే మద్యం సేవిస్తున్నారు.

మందుబాబుల కోసం చికిన్‌పకోడి, ఇతర తినుబండారాల బండి రోడ్డు ప్రక్కనే ఉంది.అలాగే మం దుబాబులు మోటారు సైకిళ్లను రోడ్డుపై అడ్డంగా పెడుతున్నారు. ఈఇబ్బం దులపై పోలీసులకు పిర్యాదులు రావడంతో ఎస్సై తన సిబ్బందితో వెళ్లి హడావుడి చేశారు. రోడ్డుపై ఉన్న చికెన్ పకోడి బండిని అక్కడి నుండి తొల గించారు. షాపు పరిసరాల్లోనే మద్యం సేవిస్తున్న మందుబాబులను అక్కడి నుండి పంపించారు.బ్రాందీషాపు సమీ పాన ఉన్న బావి వద్ద ఉన్న వారిని అక్కడ నుంచి తరిమేశారు. బ్రాందీ షాపు లోపల మినహా ఆ పక్కనే రోడ్డుమీద తాగేవారిని ఉపేక్షించేది లేదని, బడ్డీ దుకాణాలను లోపలే ఏ ర్పాటు చేసుకోవాలని బ్రాందీషాపు వా రికి ఎస్సై సూచించారు.వాహనాలను రోడ్డు మీద పెట్టవద్దని హెచ్చ రించారు. ఇది నిత్యం జనం తిరిగే ప్రాంతం కనుక మద్యం బాబుల వ్యవహారం అంతా బ్రాందీ షాపు లోపల పరిసరంలోనే జరగాలని,రోడ్డెక్కితే కుదరదని ఆయన తేల్చిచెప్పారు.


అంగడి బళ్లను తొలగిస్తున్న పోలీసులు

తల్లిపాలపై అవగాహన పెరగాలి


మాట్లాడుతున్న సర్పంచ్ సుందరరావు

పసుకుదురు(టంగుటూరు) : తల్లిపాల ఆవశ్యకతపై ప్రతి ఒక్కరిలో అవగాహన పెరగాలని అనంతవరం సర్పంచ్ కసుకుర్తి సుందరరావు అన్నారు. అనంతవరం పంచాయితీ శివారు పసుకుదురులో గురువారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ బిడ్డ పెట్టగానే లభ్యమయ్యే ముర్రుపాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని, బిడ్డ పుట్టిన అరగంటకు ముర్రుపాలు పట్టించడం వలన బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డకు ఆరు నెలల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు విధిగా పట్టించాలి, పోతపాలు బిడ్డకు ఆరునెలల వయస్సు వరకు వాడకూడదు. బిడ్డను ఏటవాలుగా పడుకోబెట్టి తల్లిపాలివ్వాలని, బిడ్డ పాలు తాగే ప్రాతం తల్లి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.బిడ్డకు ఆరు నెలల వయస్సు వచ్చాక అదనపు ఆహారం అలవాటు చేయాలని, మన ఇంటి వద్ద పోషకాలతో కూడిన ఆహారం తయారు చేసి గుజ్జు రూపంలో అందివ్వాలన్నారు. వీటిపై తల్లులకు ఆరోగ్య కార్యకర్తలు, ఆంగనవాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. తొలిసారిగా బిడ్డలను కనే తల్లులకు అవగాహన కల్పించి చైతన్య వంతులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ పరిధిలోని అంగన్ వాడీ కార్యకర్తలు అనంతవరం నుండి కసుకుర్తి లలితకుమారి,మిడసల ప్రస్సన్న కుమారి, తాళ్లపాలెం నుండి మరమాల హనుమాయమ్మ, తేటుపురం నుండి జె శాంతి, పసుకుదురు రమాదేవి,కేసుపాలెం రమాదేవీ పాల్గొన్నారు.

లక్ష్మమ్మ కుటుంబానికి మలినేని విద్యార్థుల సాయం

సింగరాయకొండ రూరల్: మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు కొండికందుకూరులో గురువారం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. గత కొద్ది రోజుల క్రితం కొండికందుకూరులోని మాలపల్లిలో మెండా ముసలయ్య అనారోగ్య కారణాల వలన మరణించారు. ఇప్పుడు ఆ కుటుంబం దయనీయ ప రిస్థితులలో ఉంది. ముసలయ్యకు ఇద్దరు కుమార్తెలు, భార్య ఉన్నారు. వీరు ఒక్క రోజు కూడా ఆహారం తీసుకోలేని పరిస్థితుల్లో ఉండగా ఈ విష యం మలినేని విద్యార్థుల దృష్టికి రాగా 10 వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకొచ్చారు. అలాగే ఈ విషయాన్ని విద్యార్థినీ, విద్యార్థులు ప్రిన్సి పాల్ డా. టి క్రిష్ణయ్య దృష్టికి తీసుకెళ్లగా ఆ యన ఆర్థిక సహాయం చేసేందుకు ముం దుకొచ్చారు. తోటి విద్యార్థులను అడిగి, మిగతా వనరుల నుంచి మరింత ఆర్థిక సహాయం అందేలా చూడాలని ప్రిన్సిపాల్ ఆదేశించారు. విద్యార్థులను ప్రత్యేకంగా అభినం దించడమే గాక మా విద్యార్థులు సమాజ శ్రేయస్సుతో పాటు చదువు లలోనూ బంగారు పతకాలు, ఉద్యోగాలు సాధిస్తూ నేటి సమాజంలో ముం దుండటం సంతోష దాయకని ఆనందం వ్యక్తం చేశారు. కాలేజీ యాజమాన్యం, విద్యార్థినీ, విద్యార్థులకు ముసలయ్య భార్య లక్ష్మమ్మ కుటుంబం ఆ నందం వ్యక్తం చేసి అభినం దించారు.

ఈ కార్య క్రమంలో అధ్యాపక సిబ్బంది విద్యా ర్థులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసిన హెచ్‌ఎం పిచ్చమ్మ


పిచ్చమ్మను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఇలవర (కొండపి): డిపెప్ స్కూల్ హెచ్ఎంగా అంకితభావంతో పనిచేసి, స్కూల్ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంలో, హాజరు పెంచడంలో పిచ్చమ్మ చేసిన కృషి శ్లాఘనీయమని ఇలవర జడ్పీ స్కూల్ హెచ్ఎం అనుపమ అన్నారు. గురువారం డిపెప్ స్కూల్ హెచ్ఎం పిచ్చమ్మ మిట్టపాలెం హెచ్‌పి స్కూల్‌కు బదిలీ అయిన సందర్భంగా గ్రామస్తులు, హైస్కూల్ ఉపాధ్యాయులు, డిపెప్ స్కూల్ ఉపాధ్యాయుడు వెంకట్రావు పిచ్చమ్మను ఘనంగా సన్మానించారు. పిచ్చమ్మ మాట్లాడుతూ స్కూల్ అభివృద్ధికి, స్థానికుల సహకారం మరువలేనిదన్నారు. అందరి సహకారంతో తన బాధ్యతలు నిర్వర్తించానన్నారు.

మండలంలోని మిట్టపాలెం గ్రామంలోని జనరల్ స్కూల్ నుంచి బదిలీ అయిన ఉపాధ్యా యులు చందలూరి లక్ష్మీ నారాయణ, వెంకటేశ్వ ర్లును గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 'హెల్పింగ్ హ్యాండ్స్' సంస్థ అందజేసిన 40 బ్యాగులు, పుస్త కాలను గ్రామ టీడీ పీ నాయకుడు చిన్నం వీరాస్వామి, ఎంఈవో సుచరిత అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు సుధాకర్, గ్రామ ఉపసర్పంచ్ కోట్లింగం, ఎస్ఎంసీ చైర్మన్ గడ్డం ఆదాము పాల్గొన్నారు.

మద్యం మత్తులో పడ్డ మోటార్ సైక్లిస్టు

పెరిదేపి (కొండపి): పెరిదేపి గ్రామానికి చెందిన లక్కిపోగు మహేష్ అనే యువకుడు తన మోటార్ సైకిల్‌పై వెళ్తూ కట్టావారిపాలెం గ్రామం వద్ద మలుపులో గురువారం మధ్యాహ్నం పడ్డాడు. దీంతో బాధితుడి తలకు గాయం కాగా, కొండపి సీహెచ్‌సీలో వైద్యశాల సిబ్బంది తలకు కుట్లు వేసి వైద్యం చేశారు.

అందరినీ కలుపుకొనిపోతా

సింగరాయకొండ : గ్రామ పెద్దలందరినీ కలుపుకుని అభివృద్ధి సాధిస్తామని మూల గుంటపాడు సర్పంచ్ చుక్కా కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. పంచాయతీ పాలకవర్గం ఎన్నికై నాలుగు వసంతాలు పూర్తి చేసుకుని ఐదవ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్రస్థాయిలో ఉత్తమపంచాయతీగా మూల గుంటపాడు ఎంపిక కావడానికి కృషి చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 14 వ ఆరిక సంఘం, మ్యాచింగ్ గ్రాంట్ రూ1,96 లక్షలు మంజూరు అయ్యాయని ,వాటితో సీసీ రోడ్లు , అండర్ గ్రౌండ్ డ్రైనేజిల నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఆశోన తెలిపారు.ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకానికి ఇప్పటికే గ్రామంలో 54 మంది ఎంపిక అయ్యారన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ7,49,000లతో చెత్త నుంచి సంపద తయారు కేంద్రం నిర్మాణ పనులు జరుగుచున్నాయన్నారు.దీపం పథకం ద్వారా గ్రామంలో 89 మంది గ్యాస్ కనెక్షన్లు అందించామన్నారు.పసుపు-కుంకుమ పథకం 83 గ్రూపులకు రూ.23,31,000 మంజూరు అయ్యాయన్నారు.గ్రామంలో వివిధ రకాల రాయితీ రుణాల రూపంలో 65 మందికి రూ 60,81,000లు అందాయన్నారు. గ్రామంలో 380 మందికి ఎన్టీఆర్ భరోసా ద్వారా రూ.3,90,500లు అందజేస్తున్నామన్నారు. 138 మందికి నూతన రేషన్ కార్డులు , 60 మందికి ఈ- పాస్ పుస్తకాలు అందించామన్నారు. ఈసందర్భంగా పాలకవర్గ సభ్యులతో కలసి కేక్ చేసి అందికివంచి పెట్టారు.అనంతరం పాలక వర్గసభ్యులు సర్పంచ్ కిరణ్‌కుమార్‌కు , వైస్ సర్పంచ్ మూళ్లపూడి సత్యనారాయణలకు పూల మాలలు వేసి శాలువాకప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎల్ బ్రహ్మయ్య,గ్రామ పెద్దలు కంచర్ల జాన్‌బాగ్స్ , వార్డుసభ్యులు లక్కంరాజు వర్మ,చెరుగుకూరి శ్రీనివాసరావు,రామయ్య, పంచాయతీ సిబ్బంది, పారిశుధ్యసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



కేక్ ను కట్ చేస్తున్న సర్పంచ్ ,పాలకవర్గ సభ్యులు

తల్లిపాలతో బిడ్డల్లో వ్యాధినిరోధకశక్తి

కొండపి-1 సెక్టార్ సూపర్‌వైజర్ సుశీల



సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ సుశీల

పెరిదేపి (కొండపి): తల్లులు తమ బిడ్డలకు పాలు ఇవ్వడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ ప్రాజెక్ట్‌లోని కొండపి సెక్టార్-1 సూపర్‌వైజర్ సుశీల అన్నారు. పెరిదేపి గ్రామంలోని జనరల్ స్కూల్ ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వా రోత్సవాల సందర్భంగా గురువారం జరిగిన తల్లులు అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తల్లిపాలతో బిడ్డల్లో తెలివి తేటలు, అవగాహన, మేథాశక్తి, చురుకుదనం పెరుగుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో కొండపి సహకార సంఘం డైరెక్టర్ రావిపాటి వెంకట్రావు, గ్రామ మాజీ సర్పంచ్ గుమ్మళ్ల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యుడు జి.కొండయ్య, కార్యకర్తలు సుబ్బరత్నం, సరళ, సరస్వతి, తల్లులు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికీ టీకా వేయించాలి

సింగరాయకొండ : విద్యా ర్థులందరూ విధిగా ఎంఆర్ వాక్సిన్లు వేయించుకోవాలని స్థానిక ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా క్టర్ క్రాంతి కిరణ్ పేర్కొన్నారు. ఏఆర్‌సి జీవీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఈ సం దర్భంగా వాక్సిన్లు వేయించుకోవల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో శివన్నారాయణ, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శ్రీనివాసులరెడ్డి, ఆరోగ్య ప ర్యవేక్షకులు సయ్యద్ మసూద్‌అలీ, గోపాల్, విజలక్ష్మీ, రాజమ్మ, సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులు

వైభవంగా కళశాల పున:ప్రతిష్ఠ

టంగుటూరు : పట్టణంలోని శ్రీగంగా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానంలో రాజగోపురం శిఖర కలశాల పునః ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. దేవాదాయశాఖ పర్యవేక్షణలో దేవస్థానం పాలకవర్గం మూడు రోజులుగా ఈ క్రతువును కొనసాగిస్తుంది. రెండు దేవుడి కలశాలను మక్కెన పద్మ, సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు కుటుంబాలవారు ప్రతిష్ఠించారు. ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ కుటుంబం శిఖరాల వద్ద యంత్ర ప్రతిష్ఠ చేపట్టింది. జ్యేష్ఠా నక్షత్రయుక్త కన్యాలగ్నమున కలశ ప్రతిష్ఠ, యంత్ర ప్రతిష్ఠ చేపట్టారు. నాడీ సంధాన పూర్వక కళ హోమాలు, జయాది ప్రాయశ్చిత్తం మహాపూర్ణాహుతి, శివాచార్యపూజ, జీవన్యాసం, మహాకుం భాభిషేకం, మహానైవేద్యం, అగ్ని ఉద్వాసన, మహాదాశీర్వచనం, కంకణ విసర్జనం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శాంతి కల్యాణం ఘనంగా జరిగింది. దేవస్థానం పాలకవర్గ చైర్మన్ మండవ వాసుదేవ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలను కార్యనిర్వాహణాధికారి నాగ మునేశ్వరరావు పర్యవేక్షించారు.



కలశములను శిఖరానికి చేర్చేందుకు సిద్ధపడిన భక్తులతో ఎంపీపీ చదలవాడ

6 హైస్కూళ్ల ఆట స్థలాల అభివృద్ధికి నిధులు

ఆటల కోర్టులు మంజూరు

గ్రామస్తుల, ఉపాధ్యాయుల చొరవతో

ఇప్పటికే ఆటలకు అనువుగా మారిన ప్లేగ్రౌండ్స్



జీహెచ్ఎస్ ఆటస్థలం

కొండపి: జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ప్రతిపాదించిన మండలంలోని ఆరు హైస్కూళ్ల ఆట స్థలాల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే ఆయా స్కూళ్ల క్రీడా మైదానాలను ఉపాధి హామీ పథకం, ఇతర ప్రభుత్వ పథకాల్లో అభివృద్ధి పరిచారు.

మైదా నాలకు మెరక తోలడం, పిచ్చిచెట్లు తొలగించే కార్యక్రమాలు దాదాపు అన్ని స్కూళ్ల క్రీడా మైదానాల్లో స్కూల్ ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల ప్రజలు నిర్వహించారు. తాజాగా ఉపాధి హామీ పథకం నిధులు ఒక్కొక్క స్కూల్‌కు 4 లక్షల 66 వేల రూపాయలు నిధులు మంజూ రయ్యాయి. మెటీరియల్, కూలీల పని దినాలతో కలిపి మంజూరైన నిధులతో ఆయా స్కూళ్లలో ఆట స్థలాల అభివృద్ధి, వివిధ ఆటలకు సంబంధించిన కోర్టులు ఏర్పాటు చేస్తారు. మండలంలోని కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కె. ఉప్పలపాడు, వెన్నూరు, ముప్పవరం, పెట్లూరు, పెద కండ్లగుంట ఉన్నత పాఠశాలలకు నిధులు మంజూరయ్యాయి. క్రీడా మైదానాల్లో 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్, వాలీబాల్ కోర్టు, కబడ్డీ, ఖోఖో కోర్టు, వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తారు. నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం కోర్టులను రూపొందించడంలో ఆయా స్కూళ్ల పీఈటీలు పర్యవేక్షించాల్సి ఉంటుంది. పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో రేవు ధనుంజయవర్మ తెలిపారు.

18 నుంచి యోగా శిక్షణ

గిద్దలూరు టౌన్ : ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు ఆనందోత్సవం యోగా శిక్షణ కార్యక్రమాన్ని కాశీనాయన ఆశ్రమంలో నిర్వహించడం జరుగుతుందని శిక్షకులు పాలుగుళ్ల పురుషోత్తంరెడ్డి, బి.ఎస్.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హులందరికీ ఇళ్లు

పామూరు : తెల్లరేషన్ కార్డు కలిగిన అర్హులందరికీ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు చే స్తామని ఏఎంసీ చైర్మన్ దారవనేని చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని ఇనిమెర్లలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద మంజూరైన పత్రాలను లబ్ధిదారులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రా ష్ట్రంలో పేదరికం లేని సమాజం కోసం సీఎం కష్టపడుతున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా లబ్ధిదారులందరూ త్వరితగతిన ఇళ్ల నిర్మాణం చేపట్టి గృహ ప్రవేశాలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ డీ ఈ పి.బాలకృష్ణ, సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, వీఆర్వో చెన్నకేశవులు, కార్యదర్శి చాంద్‌బాషా, హౌసింగ్ సిబ్బంది మనోహర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు

పొన్నలూరు: మాదిగలకిచ్చిన మాట ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు చుండి మార్కు ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు మాదిగలు చేపట్టిన రెండవ రోజు రిలే నిరాహారదీక్షలో కందుకూరు మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు ఉప్పులూరి సుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని అన్నారు. చంద్రబాబు వర్గీకరణ విషయంలో మోసపూరితంగా వ్యవహరిస్తూ ఎంఆర్‌పిఎస్ ఉద్యమాన్ని పోలీసులు అండతో అణగ దొక్కుతున్నారని ఆయన అన్నారు. శాంతియుతంగా రిజర్వేషన్లకు చట్ట బద్ధత కల్పించేంత వరకు పోరాటం చేస్తామన్నారు.

ఈ శిబిరంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పంది ప్రభుదాసు, గంధం నరసయ్య లతో పాటు చౌటపాలెం, పెదవెంకన్నపాలెం, చెరుకూరు గ్రామాల మాదిగలు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడికి గాయాలు

పీసీపల్లి : ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడు గాయడిన సంఘటన గురువారం వెంగళాపురం వద్ద జరిగింది. గ్రామానికి చెందిన బత్తుల హరి తన ద్విచక్రవాహనాన్ని ఇంట్లోకి తీసుకెళ్తుండగా అదుపుతప్పి రోడ్డుపై పడ్డాడు. ఈ ఘటనలో హరి కాళ్లకు, చేతులకు గాయాలయ్యాయి.



కాలువను దాటేందుకు ఎవరికి వారే నిర్మించుకున్న సిమెంట్ బాటలు



చెక్క బల్లలే రాకపోకలకు ఆధారం

అదుపు తప్పితే అంతే..!

కాలువలపై కానరాని వంతెనలు

దాటేందుకు స్థానికుల అవస్థలు

సిమెంట్, చెక్క బల్లలపై ఆధారం

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

కనిగిరి : నగర పంచాయతీ పాలకులు, అధికారులు డ్రైనేజీ కాలువల నిర్మాణానికి 13, 14 ఆర్థిక సంఘం నిధులు ఖర్చుపెడుతున్నామని చెప్పడమే కానీ ఆచరణలో ఫలితాలు కనిపించడం లేదు.

పట్టణంలో అసౌకర్యంగా ఉన్న కాలువలతో ప్రజల ఇబ్బందులు తీరడం లేదు. చిన్నపాటి కాలువలను దాటేందుకు నానా అగచాట్లు పడుతున్నారు. కొత్తపేట, కాశీనాయన గుడి, శివనగర్‌కాలనీ ప్రాంతాల్లో పేద వర్గాలు అధికంగా నివసిస్తుంటారు. మురుగు కాలువల గుండా వీరి నివాసాలు ఉన్నాయి. ఇళ్లల్లో నుంచి రోడ్డుకి రావాలంటే కాలువలపై చెక్కబల్లలు, సిమెంట్ బల్లలు వేసుకోవాల్సింది. ఇప్పటికే స్థానికులు ఈ ఏర్పాట్లు చేసుకుని నెట్టుకొస్తున్నారు. రాత్రి సమయంలో వి ద్యుత్ సరఫరా లేనప్పుడు రోడ్డుపైకి రావాలంటే మహిళలు, పిల్లలు, వృద్ధులు సాహసం చేయాల్సిందే.

కాశినాయన ఆశ్రమం ప్రాంతంలో 300 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఇక్కడ కాలువలకు రెండు వైపులా నివాసాలు ఉన్నాయి. పట్టణంలోని డ్రైనేజీ కాలువల నుంచి మురుగు మొత్తం ఈ ప్రాంతం గుండా వెళ్తుంది. కాలువలపై మూతలు లేకపోవడం, వెడల్పుగా ఉండటంతో నివాసాల వారు సిమెంట్, చెక్కబల్లలు వేసుకుని దాటుతున్నారు. ఈ క్రమంలో ఏమాత్రం అదుపు తప్పినా మురుగులో పడతారు. ఇప్పటికే ముగ్గురు మహిళలు, వృద్ధులు పడి గాయాలపాలయ్యారు.

కాలువల నుంచి దుర్వాసన..

మురుగు కాలువలపై వంతెనలు నిర్మించేందుకు ప్రతిపాదనలు చేసి పంపామని అధికారులు చెతున్నారే తప్ప తుదిపరి చర్యలేవీ కనిపించడం లేదు. ఓపెన్ డ్రైనేజీ కావడం, మురుగు మందంగా పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వెలువడుంది. దీంతో దోమలు ఉధృతి పెరిగి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో కాశీనాయన ఆశ్రమం ఉండటం, పట్టణం విస్తరించడంతో రాకపోకలు అధికంగా సాగుతుంటాయి.

మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను మెరుపర్చాలని, కాలువలపై వంతెనలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇంటర్వ్యూ •

శరవేగంగా 30 పడకల వైద్యశాల నిర్మాణం



టి.అహమ్మద్ ఉస్మాన్, హెచ్‌డీఎస్ కమిటీ చైర్మన్, పామూరు

ప్రశ్న: వైద్యశాల అభివృద్ధికి కమిటీ ఎటువంటి చర్యలు తీసుకుంటుంది?

జవాబు: ఎమ్మెల్యే కదిరి బాబూరావు తోపాటు దాతల సహాకారంతో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నాం.

ప్ర: వైద్యశాలకు వైద్యులు సకాలంలో వస్తున్నారా?

జ: గతంలో జవాబుదారీ తనం లేకపోవటం వల్ల కొంత నిర్లక్ష్యం ఉండేది. ప్రస్తుతం బయోమెట్రిక్ విధానం ఏర్పాటులో సమయపాలన పాటిస్తున్నారు.

ప్ర: సౌకర్యాలు లేక రోగుల సంఖ్య తగ్గుతుంది కదా?

జ: సౌకర్యాలు లేకపోవటం వాస్తవమే. అందుకు తగిన సిబ్బంది లేకపోవటంతో కొన్ని విలువైన సేవలు రోగులకు అందించలేకపోతున్నాం.

ప్ర: 30 పడకల వైద్యశాల నిర్మాణ పనులు ఏ దశకు వచ్చాయి?

జ: శరవేగంగా సాగుతున్నాయి. ప్రస్తుతం స్లాబ్ పనులు పూర్తయ్యాయి.

ప్ర: వైద్యశాలలో కాన్పులు చేయించుకున్నవారికి ఎటువంటి సేవలు అందిస్తున్నారు?

జ: రూ.1000లు ప్రోత్సాహకం, చంద్రన్న బేబీ కిట్, బర్త్‌సర్టిఫికెట్ అందిస్తున్నాం. తల్లీ బిడ్డను క్షేమంగా ఇంటికి చేరవేస్తున్నాం.

- పామూరు

ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం

• మున్సిపల్ చైర్మన్ షేక్ చినమస్తాన్



ఎంఆర్ టీకాలు వేయిస్తున్న చైర్మన్ చినమస్తాన్

కనిగిరి టౌన్ : మీజిల్స్ - రుబెల్లా వ్యాక్సిన్ వేయించుకుంటే వ్యాధులు దూరమవుతాయని నగర పంచాయతీ చైర్మన్ షేక్ చిన మస్తాన్ పేర్కొన్నారు. పట్టణంలోని మదర్ కాన్సెప్ట్ స్కూల్‌లో గురువారం విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రకాల ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి బావితరాలను కాపాడేందుకు ప్రభుత్వం ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు తల్లిదండ్రులు విధిగా టీకాను వేయించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్.నాగరాజ్యలక్ష్మి, ఎంవీ భాస్కర్, కోఅప్షన్ పీర్ల మస్తాన్‌వలి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో ఆరోగ్య సిబ్బంది నర్సరీ నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేశారు. వ్యాక్సిన్ ప్రాముఖ్యతను వైద్యసిబ్బంది విద్యార్థులకు, స్కూల్ యాజమాన్యానికి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షీయాజ్, డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

18 నుంచి యోగా శిక్షణ

గిద్దలూరు టౌన్ : ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు ఆనందోత్సవం యోగా శిక్షణ కార్యక్రమాన్ని కాశీనాయన ఆశ్రమంలో నిర్వహించడం జరుగుతుందని శిక్షకులు పాలుగుళ్ళ పురుషోత్తంరెడ్డి, బి.ఎస్.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హులందరికీ ఇళ్లు

పామూరు : తెల్లరేషన్ కార్డు కలిగిన అర్హులందరికీ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు చేస్తామని ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని ఇనిమెర్లలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద మంజూరైన పత్రాలను లబ్ధిదారులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికం లేని సమాజం కోసం సీఎం కష్టపడుతున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా లబ్ధిదారులందరూ త్వరితగతిన ఇళ్ల నిర్మాణం చేపట్టి గృహ ప్రవేశాలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ పి.బాలకృష్ణ, సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, వీఆర్వో చెన్నకేశవులు, కార్యదర్శి చాంద్‌బాషా, హౌసింగ్ సిబ్బంది మనోహర్ పాల్గొన్నారు.



ఎన్టీఆర్ గృహ పత్రాలు అందిస్తున్న ఏఎంసీ చైర్మన్ దారపనేని

మండుటెండలో స్వయం సహాయ సంఘాల సభ్యులు

• స్త్రీశక్తి భవనంలో ఆశ్రయమివ్వని అధికారులు



ఐకేపీ కార్యాలయం బయట అవస్థలు పడుతున్న సంఘాల సభ్యులు

కనిగిరి టౌన్ : గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆర్థిక పరిపుష్టికై, పురోగతికై ఏర్పడిన డీఆర్‌డీఏ, వెలుగు కార్యాలయాలు స్వయం సహాయక సంఘాల సభ్యులతో కనిగిరిలో నిత్యం రద్దీ ఏర్పడుతుంది. అయితే గురువారం వివిధ పనుల నిమిత్తం గ్రూపు రుణాల మంజూరుకై వచ్చిన మహిళలు మండుటెండలో నాపరాళ్లపై కుర్చోలేక నానా అవస్థలు పడ్డారు. మహిళా సాధికారత పేరు చెప్పుకొనే ఆయా శాఖ ఉన్నతాధికారులు సిబ్బంది రైతుసంఘాల వారికి మాత్రమే కార్యాలయంలో కుర్చొనిచ్చారు. సిబ్బంది నిర్లక్ష్యం ఈ దుస్థితికి దర్పణంగా మారింది. కనిగిరిలో స్వయం సహాయక రుణాల మంజూరులో అకౌంటెంట్ నుంచి సంబంధిత విభాగాల సిబ్బంది వరకు కమీషన్ పుచ్చుకుంటున్నారని ఆరోపణలు. అయితే కమీషన్లపై ఉన్న శ్రద్ధ మహిళా సభ్యులపై లేకపోవడం ఆశాఖకే సిగ్గుచేటు. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన స్త్రీశక్తిభవనంలో స్త్రీలకు నిలువ నీడలేకపోవడం శోచనీయం. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి స్త్రీశక్తి భవనాన్ని పూర్తిస్థాయిలో తమకు అప్పజెప్పాలని మహిళా సంఘాలు కోరుతున్నారు.

వరుస దొంగతనాలతో బెంబేలు

బేస్తవారపేట: బేస్తవారపేటలో వరుస దొంగతనాలతో పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రివేళ పోలీసుల గస్తీ మరింత పెంచాలని కోరుతున్నారు. మంగళవారం రాత్రి ఇస్లాంపేటలో షేక్ మాబువలి, కంటే ఖాశిం ఇంటిలోకి వెనుక తలుపులు పగలగొట్టి ఇంటిలోకి ప్రవేశించి 12 తులాల బంగారు ఆబరణాలు, రూ.25 వేల నగదు దోచుకెళ్లిన విషయం తెలిసిందే. రెండో రోజు బుధవారం పక్క వీధిలోని లలితాంబ గుడి సమీపంలో కాల్వ వసుంధర ఇంటిలోకి ప్రవేశించి రూ.5 వేలు అపహరించారు. ఆ సమయంలో శబ్దం రావడంతో నిద్ర లో నుంచి లేచిన ఆమె కేకలు వేయడంతో ఇద్దరు దొంగలు పరారయ్యారని తెలిపారు.

ఎంఆర్ టీకాలు విధిగా వేయించాలి

పామూరు : పిల్లల్లో ప్రణాంతకమైన వ్యాధులు ధరిచేరకుండా ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న ఎంఆర్ టీకాలను తల్లిదండ్రులు తమ పిల్లలకు విధిగా వేయించాలని హెచ్ఎం కృష్ణారావు సూచించారు. మండలంలోని నుచ్చుపొద ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



టీకాలు వేస్తున్న దృశ్యం

సినిమాలు •

కనిగిరి

శ్రీనివాస	- ఫిదా
సుదర్శన్	- గౌతమ్‌నంద

త్రిప్పుల ట్రిక్కులు



నీటిని సరఫరా చేస్తున్న ట్యాంకర్లు

నీటి ట్యాంకర్ల బిల్లుల చెల్లింపుల్లో మాయ

రూ. 45 లక్షలు రావాలంటున్న కాంట్రాక్టర్లు

రూ. 25 లక్షలే అంటున్న అధికారులు

కనిగిరి : బోర్లు బోరు మంటున్నాయి..చేతి పంపులు చేవ లేకుండా పడి ఉన్నాయి.. రక్షిత నీటి పథకాలు పడకేశాయి.. వర్షాభావంతో చుక్క నీరు కావాలన్నా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాల్సింది. కనిగిరి నగర పంచాయతీలో ట్యాంకర్ల ద్వారా నీటి రవాణానే ఇప్పుడు ఆధారం. అందుకు తగ్గట్టు నీటి రవాణా జోరుగా సాగుతోంది.

ఈ అవసరం కొందరికి అక్రమార్జనగా మారింది. తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా ఉన్నా నగర పంచాయతీలో ట్యాంకర్లు నీటి రవాణాలో ఎవరి వాటాలు వారికి ఉంటాయి. బిల్లులు మంజూరులో ట్రిప్పుల లెక్కలకు సంబంధించి కాంట్రాక్టర్లు, అధికారులు మధ్య అంతర్‌యుద్ధం సాగుతోంది. దీంతో కాంట్రాక్టర్లు తరచూ బిల్లులు ఇవ్వడం లేదని నీటి సరఫరాను నిలిపివేస్తున్నారు.

పట్టణంలో ప్రజలు తెల్లారేసరికి నీటి ట్యాంకర్లు కోసం వీధుల్లో ఎదురు చూసే పరిస్థితి. నగర పంచాయతీలో 20 వార్డులు ఉండగా 45 వేల జనాభా, 12 వేల నివాసగృహాలు ఉన్నాయి. నివాస గృహాల్లోని 6 వేల బోర్లు నిలువునా ఎండిపోయాయి. నగర పంచాయతీ ట్యాంకర్ల ద్వారా అందించే నీరు దిక్కు అయింది. ప్రజలకు ట్యాంకర్లు ద్వారా నీరు ఇస్తున్నా ట్రిప్పుల లెక్కల్లో కొంత మతలబు ఉంటుందనే విమర్శలు ఉన్నాయి. అయితే బిల్లులు మంజూరుకు సంబంధించి కాంట్రాక్టర్లు 25 శాతం దాకా కమీషన్లు ముట్టజెప్పాల్సి ఉంటుంది. నగర పంచాయతీలో 13 ట్రాక్టర్లు, 26 నీటి ట్యాంకర్లు ఉండగా ప్రతి రోజు 200 నుంచి 230 దాకా ట్రిప్పులు నీటిని తోలుతుంటారు. అయితే గత వారం, పది రోజులుగా బిల్లులు మంజూరు జాప్యంలో ట్యాంకర్లను తగ్గించారు. గత నాలుగు నెలల కాలంలో ఒకసారి రూ. 10 లక్షలు, రెండో సారి రూ. 35 లక్షలతో నీటి టెండర్లకు పిలిపిచారు. నీటి రవాణా బాద్యతలను కొందరు కౌన్సిలర్లు తీసుకున్నారు. ఇంతవరకు బాగానే ఉంది.

జీయో ట్యాగింగ్‌లేకనే ట్రిప్పుల చిక్కులు..

నగర పంచాయతీలో గత మూడు నెలల కాలంలో ట్యాంకర్ల ద్వారా అందించిన నీటి ట్రిప్పుల లెక్కలపై కాంట్రాక్టర్లు, అధికారుల మధ్య వివాదం తలెత్తింది. నగర పంచాయితీ ఏర్పడిన నాటి నుంచి పూర్తిస్థాయి ఏఈ లేకుండా ఇన్‌చార్జి ఏఈ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నీటి ట్యాంకర్ల రవాణా, జీయో ట్యాగింగ్, బిల్లులు మంజూరు ప్రాథమికంగా ఏఈ బాధ్యతగా ఉంటుంది. గత నెల మొదటి వారం నుంచి ఇన్‌చార్జి ఏఈ కూడా లేకపోవడంతో డీఈనే బాధ్యతలు చూస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరిగిన గత మూడునెలల కాలంలో కొద్ది రోజులు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు జీయో ట్యాగింగ్ అమలు చేయగా, అవి మరమ్మతులకు వచ్చాయనే కారణంతో మాన్యువల్ పద్ధతిలోనే ట్యాంకర్ల ద్వారా సరఫరా కొంత కాలం జరిగింది. ఈ లెక్కలను అధికారులు సరిగ్గా పట్టించుకున్న పరిస్థితి లేదు. తీరా బిల్లులు మంజూరుకు వచ్చేసరికి ట్యాంకర్ల లెక్కల్లో తేడాలు వచ్చాయి.

ఎవరి వాదన వారిది..

నగర పంచాయతీలో ట్యాంకర్ల నీటి సరఫరాకు సంబంధించి రూ.45 లక్షల దాకా బిల్లులు రావాలని కాంట్రాక్టర్లు చెబుతుండగా జీయో ట్యాగింగ్ లెక్కల ప్రకారం రూ. 21 లక్షలు అని అధికారులు అంటున్నారు. జీయో ట్యాగింగ్ యంత్రాలు పనిచేయకపోతే తామేమి చేస్తామని కాంట్రాక్టర్లు, కొందరు కౌన్సిలర్లు అంటుండగా దాంతో మాకు సంబంధం లేదని జీయో ట్యాగింగ్ జరిగిన ప్రకారమే బిల్లులు మంజూరుచేస్తామని నగర పంచాయతీ డీఈ తేల్చి చెప్పారు.దీంతో ఇటీవల కౌన్సిలర్లు, డీఈల మధ్య వాదోపవాదాలు జరిగాయి. డీఈపై బిల్లులు మంజూరుకు సంబంధించి కొందరు కౌన్సిలర్లు ఒత్తిడి చేయడంతో ఆయన సెలవుపై వెళ్లారు. నీటి రవాణాకు సంబంధించి రూ. 10 లక్షల బిల్లును నగర పంచాయతీ మంజూరుకు సిద్ధం చేయగా డీఈ కవరింగ్ లేటర్ లేనిదే బిల్లు మంజూర య్యే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో గత 15 రోజుల క్రితం ఒకసారి కాంట్రాక్టర్లు బిల్లులు మంజూరుచేయలేదని ట్యాంకర్ల నీటి సరఫరా నిలిపివేయగా అప్పట్లో సర్దిచెప్పారు. తిరిగి మళ్లీ బుధవారం నుంచి కాంట్రాక్టర్లు బిల్లులు ఇచ్చేదాకా కదలినేచ్చిలేదని నీటి సరఫరా నిలిపివేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే కదిరి బాబూరావు జోక్యం చేసుకొని సరఫరా నిలిపివేయడం మంచి పద్ధతి కాదని, సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించడంతో తిరిగి ప్రారంభించారు. మరి ఈ బిల్లుల పంచాయితీ ఎప్పుడూ తెలుతుందో.. కాంట్రాక్టర్లు ఎప్పుడు ట్యాంకర్లపే నిలిపివేస్తారనని ప్రజలు అయోమయంలో ఉన్నారు.

డీఈ వచ్చాక బిల్లులు మంజూరు..

నగర పంచాయతీ డీఈ ప్రస్తుతం సెలవులో ఉన్నారు. ఆయన వచ్చిన వెంటనే బిల్లులు మంజూరు చేస్తాం. నీటి ట్యాంకర్ల రవాణా బిల్లులకు సంబంధించి అధికారులు, కాంట్రాక్టర్ల మధ్య కొంత తేడా ఉన్నది వాస్తవమే. నిబంధనల మేరకు సమస్యను పరిష్కరిస్తాం.

- కేవీ పద్మావతి, నగర పంచాయతీ కమిషనర్, కనిగిరి.

తల్లిపాలు అమృతం



పౌష్టికాహారం అందిస్తున్న సూపర్‌వైజర్ దేవకృపావరం

పామూరు : బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమని, పుట్టిన అరగంటలోపే ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ దేవకృపారం అన్నారు. పామూరు మేజర్ పంచాయతీ పరిధిలోని ఒకవ వార్డు మెయిన్, మినీ అంగన్‌వాడీ, గోపాలపురం ఎస్సీకాలనీ, మెయిన్ అంగన్‌వాడీతోపాటు విరాట్ నగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు గురువారం నిర్వహించారు. గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించారు.కార్యక్రమంలో కార్యకర్తలు పి.పార్వతి, షేక్ కౌసర్, డి.ఝాన్సీలక్ష్మీబాయ్, ఎ.ధనలక్ష్మి, కె.పద్మ, బి. మాధవి, పాల్గొన్నారు.

వైభవంగా పూర్ణాహుతి వేడుకలు

కనిగిరి : పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో గురువారం దత్తకారుణ్యా ట్రస్టు శ్రీ రామ్‌రతన్ బాబా ఆధ్వర్యంలో అఖండ జ్యోతి ప్రజ్వలన చేసి 49 రోజులు అయిన సందర్భంగా పూర్ణాహుతి హోమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమాలు చేపట్టి, బాబాకు స్వామిజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, ముక్కు శ్రీనివాసరెడ్డి, దేవిరెడ్డి నరసింహారెడ్డి, ఇలపావులూరి రమేష్‌బాబు, నివాస గృహాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచనం, ప్రసాద వినియోగం జరిగింది. కార్యక్రమంలో కేటీఆర్ టెక్నోస్కూల్ అధినేత కుందురు తిరుపతిరెడ్డి,దేవకి సుబ్రహ్మణ్యం,పులి శ్రీనివాసులురెడ్డి, బజాజ్ ఓబులురెడ్డి పాల్గొన్నారు.



పూర్ణాహుతి హోమంలో రామ్‌రతన్‌బాబా

నీటి కష్టాలు తీవ్రం

పామూరులో పట్టణంలో ప్రజల అవస్థలు

పామూరు : పట్టణంలో రోజురోజుకీ నీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చుతుంది. మంచినీటి పథకాలు సక్రమంగా పనిచేయకపోవడంతో పట్టణ ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదు. వరుసగా ఐదో ఏడాది కూడా వర్షాభావ పరిస్థితులతో వాగులు వంకలు, చెరువులు పూర్తిగా ఎండిపోయాయి. దీంతో భూగర్భజలాల పడిపోయి 500 నుంచి 700 అడుగుల మేర బోర్లు వేసినా నీటి చెమ్మ కానరావటం లేదు.

పట్టణ జనాభా సుమారుగా 25 వేలకు చేరింది. ఎప్పుడో 30 ఏళ్ల క్రితం నిర్మించిన పంచాయతీ ఓవర్‌హెడ్ ట్యాంకులు నీటి అవసరాలను తీర్చలేక వెలవెలబోతున్నాయి. గతంలో పంచాయతీ పాలకవర్గం రెండు నెలల పాటు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేసి ప్రజల అవసరాలను తీర్చారు. పలుచోట్ల డీప్‌బోర్ల సాయంతో వీధి కుళాయిలు ఏర్పాటుచేసి కొంతమేర నీటి ఎద్దడికి నివారణ చర్యలు చేపట్టారు. ప్రస్తుతం డీప్‌బోర్‌ల పరిస్థితి కూడా ఆశాజనకంగా లేకపోవడంతో వీధి కొళాయిల ద్వారా సరఫరా చేసే నీరు ఎటుకీ సరి పోవడం లేదు.

ప్రధానమైన నెల్లూరు రోడ్డు, ఎన్జీవో కాలనీ, ఇరువూరు రోడ్డు, నేతాజీ నగర్, వైఎస్సాఆర్ రోడ్డు, కందుకూరురోడ్డు తదితర ప్రాంతాల్లో వీధి కొళాయిలు పూర్తి స్థాయిలో లేకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు నీటి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

మూడురోజులకు ఒకసారి వచ్చే రామతీర్థం నీరు కొన్ని ప్రాంతాలకే సరఫరా అవుతోంది. పట్టణంలోని పలు చేదుడు బావులు పూర్తిగా అడుగంటి పోయాయి. తాగేందుకు మినరల్ వాటర్‌ను కొనుగోలు చేసుకుంటూనే రోజువారి అవసరాలకు సైతం ట్రాక్టర్ ట్యాంకర్ నీటిని రూ. 500కు కొనుక్కొని పొదుపుగా వాడుకుంటున్నారు. ఆగష్టు నెల ప్రారంభం అయినా ఇప్పటివరకు సరైన వర్షాలు లేకపోవడంతో పరిస్థితులు జఠిలంగా మారే అవకాశం ఉందని, ఇలాగే ఉంటే ట్యాంకర్ల ద్వారానే నీటి సరఫరా చేయాల్సి వస్తుందని పంచాయతీ పాలకులు వాపోతున్నారు. నీటి కరువు ఉన్న ప్రాంతాల్లో అద్దెకు ఉన్న ప్రజలు ఇళ్లను ఖాళీ చేసి నీటి లభ్యత ఉన్న చోట ఇళ్లల్లో చేరుతుండటంతో బాడుగలు అమాంతం పెరిగిపోతున్నారు.

నెలకు నీటి కోసం రూ. 30 వేల ఖర్చు..

అపార్ట్‌మెంట్‌లో ఉన్న బోరుకు నీరు అందకపోవడంతో అంతా ప్రతిరోజు నాలుగు ట్యాంకర్ల మేర నీటిని కొనుగోలు చేసుకొని అవసరాలు తీర్చుకుంటున్నారు. దీనికి నెలకు రూ. 30 వేలు వెచ్చించాల్సి వస్తుంది.

షేక్ ఖాజీపీర్, డీవి అపార్ట్‌మెంట్, పామూరు



ట్రాక్టర్ ట్యాంకర్ నుంచి ఇంటిపైకి ట్యాంక్‌కు నీటిని నింపుతున్న దృశ్యం

మరో బోరు వేసుకొనే అవకాశం లేదు

ప్రస్తుతం ఉన్న బోరు ఒట్టిపోవడంతో మరో బోరు వేసుకొనే అవకాశం మాకు లేదు. రోజువారి అవసరాల కోసం రెండు రోజులకోసారి నీటి ట్యాంకర్‌ని కొనుగోలు చేసుకొని పొదుపుగా వాడుకుంటున్నాం.

- జి.సుబ్బారావు, వ్యాపారి, పామూరు

డీప్ బోర్ వేసి నీటిని అందిస్తాం.

ఇప్పటికే పట్టణంలో 22 డీప్ బోర్ల ద్వారా నీటిని అందిస్తున్నాం. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో మరిన్ని డీప్‌బోర్లను వేసి పంపిణీ చేస్తాం.

- డీవి మనోహర్, సర్పంచ్, పామూరు

తాగునీటి పథకానికి పంపుసెట్ బహూకరణ

కనిగిరి : వెలిగండ్ల మండలంలోని ఇమ్మడి చెరువు గ్రామంలో తాగునీటి పథకం డీప్‌బోర్‌కు రూ. 50 వేలు విలువ గల పంప్‌సెట్‌ను కనిగిరి టెక్సోమో డీలర్ చిట్టబత్తుని మధుసూదన్‌రెడ్డి గురువారం కనిగిరిలో ఎంపీపీ ముక్కు జయరామిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వర్షాభావం రోజురోజుకు పెరుగుతుందని, నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బోర్లు స్వచ్ఛందంగా ఏర్పాటుచేసినా పంప్‌సెట్లు అవసరమన్నారు. ఇమ్మడిచెరువులో ఏర్పాటు చేసిన బోరుకు మధుసూదన్‌రెడ్డి పంప్‌సెట్‌ను అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ముక్కు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



పంప్‌సెట్‌ను అందిస్తున్న టెక్సోమో డీలర్ మధుసూదన్‌రెడ్డి

9, 10 తేదీల్లో ఉపాధ్యాయులకు శిక్షణ

యద్దనపూడి : ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా తెలుగు, గణితంపై ఒక రోజు ఈ నెల 9, 10 తేదీలలో ఉంటుందని ఎంఈవో సుబ్రహ్మణ్యేశ్వరరావు గురువారం ప్రకటనలో తెలిపారు. బదిలీలలో కొంతమంది ఉపాధ్యాయులు యద్దనపూడి వచ్చారని, ఇక్కడ నుంచి ఇతర మండలాలకు కొంతమంది వెళ్ళారని, మూడుచోట్ల బ్లాక్‌లో ఉంచారని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు కాన్ఫరెన్స్‌కు హాజరుకావాలని ఆయన కోరారు.

పర్చూరు బస్టాండ్‌కు మోక్షం

- ఎమ్మెల్యే ఏలూరి చొరవ
- రూ.13.62లక్షల మంజూరు

పర్చూరు: అధ్వానంగా పర్చూరు ఆర్టీసీ బస్టాండ్‌కు ఎట్టకేలకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో మోక్షం లభించనుంది. దశాబ్దాల కాలంగా పేరుకు బస్టాండ్ ఉన్నా పర్చూరు నియోజకవర్గ కేంద్రమైన, వసతుల లేమితో ప్రయాణికులు నానా అగచాట్లు పడ్డారు. ఈ విషయమై ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనం మేరకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి, ఆర్టీసీ ఎండీ మాలకొండయ్యతో సమీక్షించారు. సత్వరమే ఆయన జిల్లా అధికారులతో కలిసి స్వయంగా ఇక్కడి బస్టాండ్‌ను పరిశీలించటం, ఎమ్మెల్యే ఏలూరి పాలనను అభినందిస్తూ బస్టాండ్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకొంటానని హామీ ఇవ్వటం జరిగింది. ఈక్రమంలో పర్చూరు బస్టాండ్ అభివృద్ధికి రూ.13.62లక్షలు మంజూరు చేస్తూ నిధులు కేటాయిస్తూ ఎండీ ఉత్తర్వులు జారీచేశారు. ఎన్నో ఏళ్లుగా పార్టీలు మారినా, పాలకులు మారినా అధ్వానంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌ను పట్టించుకున్న వారే లేరని, కేవలం ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక చొరవతోనే ఇది సాధ్య పడిందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధిలో భాగంగా గుంతలు పడిన బస్టాండ్ ఆవరణను పటిష్టమైన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మించటంతో పాటు మౌలిక వసతులను కల్పించేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. దీంతోపాటు ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఆర్టీసీ అధికారులు నివేదికను సిద్ధం చేస్తున్నారు. కొద్ది కాలంలోనే ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా మెరుగైన వసతులతో బస్టాండ్ సుందరంగా తీర్చి దిద్దేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు.



పర్చూరు ఆర్టీసీ బస్టాండ్



ఏలూరి చొరవతోనే సాధ్యపడింది

ఎన్నో ఏళ్లుగా బస్టాండ్ అధ్వానంగా ఎవరూ పట్టించుకోలేదు. కేవలం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రయాణికుల కష్టాలను అర్థం చేసుకొని ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి, ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడటం వల్లే బస్టాండ్ అభివృద్ధికి శ్రీకారం చుట్టనుంది.

- కోటా భాస్కర్, స్థానికుడు

బస్టాండ్ బాగుపడుతుందని ఊహించలేదు

దశాబ్దాల కాలం నుంచి అధ్వానంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ మారుతుందని ఊహించలేదు. ఎమ్మెల్యే ఏలూరి చూపిన చొరవతో బస్టాండ్ అభివృద్ధికి నిధులు మంజూరు కావటం హర్షణీయం. ఈ నిధులతో మెరుగైన వసతులు కల్పించాలి.

- గడ్డిపాటి శ్రీనివాసరావు, రోటేరియన్



6న రాష్ట్రస్థాయి సదస్సు

పర్చూరు: రాష్టంలో దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య, అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 6న పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెంలో రాష్ట్రస్థాయి సదస్సు జరుగుతుందని ఆయా సంఘాల రాష్ట్రకార్యవర్గ సభ్యులు వి.నరసింహారావు, పి.మల్లిక, కొంగర నరసింహం గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొలని వారు కోరారు.

ఉద్యానవన శాఖ కార్యాలయం ఏర్పాటు

పర్చూరు: పర్చూరులోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన సమీపంలో గురువారం ఉద్యావన శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు హెచ్.వో. శ్రీలక్ష్మి ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు స్థానిక ఏఎంసీ ప్రాగణంలో ఏర్పాటు చేసి ఉండగా ప్రస్తుతం రైతుల సౌలభ్యం కోసం ప్రత్యేకంగా కార్యాలయాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

రాయితీపై మినుములు

ఇంకొల్లు : మండలంలోని రైతులకు 33శాతం రాయితీపై కేజీ రూ.65ల చొప్పున మినుములు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి వీరగంధం కిరణ్‌కుమార్ గురువారం తెలిపారు. రైతులు పట్టాదారుపాసుపుస్తకం జిరాక్స్‌తో ఒక ఎకరాకు 8కేజీల చొప్పున మినుములు పొందవచ్చన్నారు. త్వరలో మొక్కజొన్న విత్తనాలు కూడా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.

అర్హులను గుర్తించటానికే గ్రామసభలు : ఏఈ

పర్చూరు: ప్రజాసాధికార సర్వే కార్యక్రమంలో భాగంగా ఇంటి నిర్మాణం కోసం అర్జీలు దాఖలు చేసుకొన్న వారిలో అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయటానికే గ్రామ సభలను ఏర్పాటు చేయటం జరిగిందని గృహనిర్మాణశాఖ ఏఈ షేక్.ఖాదర్‌వలి అన్నారు. మండలంలోని ఏదుబాడు, నూతలపాడు, అడుసుమల్లి గ్రామాల్లో గురువారం ప్రజాసాధికార సర్వేకి సంబంధించిన గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ప్రభుత్వం గృహాలు లేని నిరుపేదలకు ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా పక్కా గృహాలను నిర్మాణం చేయటానికి కార్యాచరణ రూపొందించిందన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రమీలాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.నాగార్జున, గ్రామాల కార్యదర్శులు శరత్‌బాబు, మస్తాన్‌రావు, వీఆర్వోలు మోహన్‌రావు, రాఘవయ్య, హుస్సేన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వందశాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలి

చినగంజాం : 9నెలల బిడ్డ నుంచి 15సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఎం.ఆర్ .వ్యాక్సిన్ వేసి వందశాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని యుఎన్ఐసీఈఎఫ్ సూపర్‌వైజర్ షావుద్దీన్ అన్నారు. చినగంజాం గ్రామపంచాయతీ పరిధిలోని మసీదుపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో మున్నంవారిపాలెం ప్రాథమిక పాఠశాలలో వేస్తున్న ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. వ్యాక్సిన్‌పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి గ్రామాల్లో కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించాలని షావుద్దీన్ వైద్యసిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి వైద్యసిబ్బంది పలు సూచనలు అందజేశారు. చినగంజాం ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి చదువుతున్న 115 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో చినగంజాం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.వీరాంజనేయులు, పీహెచ్ఎన్ ఝాన్సీరాణి, హెల్త్‌సూపర్‌వైజర్ అరుణశాస్త్రి, హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్.హరిప్రసాద్; హెల్త్ అసిస్టెంట్ ఎన్.మురళి, ఎస్ఎంసీ ఛైర్మన్ మాచవరపు రామాంజనేయులు, హెచ్ఎంలు వసంతరావు, పాపారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వలపర్లలో ఆరుగురు జూదరుల అరెస్ట్

మార్టూరు: వలపర్ల గ్రామ శివారు పొలాల్లో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు మార్టూరు ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు గురువారం సాయంత్రం పొలాల్లో పేకాట ఆడుతున్నవారి స్థలం వద్దకు ఎస్ఐ ఆకస్మికంగా దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 4,170 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు.



పేకాట శిబిరంపై దాడి చేసి అదుపులోకి తీసుకున్న ఎస్ఐ నాగమల్లేశ్వరరావు

వృద్ధురాలి ఆత్మహత్యాయత్నం

మార్టూరు: మార్టూరులోని విజయనగర్‌కాలనీకి చెందిన తుమ్మల సుబ్బులమ్మ అనే వృద్ధురాలు గురువారం మధ్యాహ్నం ఇంటిలోని చీమల మందు తిని అస్వస్థతకు గురయ్యింది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆమె ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలిసింది. బాధితురాలిని 108వాహనంలో మార్టూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం చిలకలూరిపేటకు తరలించారు.

గర్భిణులు జాగ్రత్తలు పాటించాలి

యద్దనపూడి : గర్భిణులు ఆరోగ్యవిషయంలో జాగ్రత్తగా ఉండి వైద్యుల సలహాలు పాటించాలని ఉపసర్పంచ్ సాంబశివరావు అన్నారు. గురువారం యద్దనపూడి పంచాయతీ కార్యాలయంలో 15మంది గర్భిణులకు సీమంతాలు జరిగాయి. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రమీలారాణి, కార్యదర్శి మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత బస్‌పాస్‌ల అందజేత

ఇంకొల్లు : ఇంకొల్లు మండలంలోని ఇడుపులపాడు, పూసపాడు పాఠశాలల విద్యార్థులకు గురువారం ఆలా అనీల్‌కుమార్ 150మందికి పైగా ఉచిత బస్‌పాస్‌లను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పి.పేరిరెడ్డి ఆర్టీసీ ప్రతినిధులు రాంబాబు, శ్రీనివాసరావు, అమర్‌నాథ్, సిబ్బంది హైమావతి, ఫిరోజ్, పావని పాల్గొన్నారు.

విద్యార్థులకు టీకాలు

ఇంకొల్లు : గంగవరం వలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాలలో గురువారం హెచ్ఎం కమలేశ్వరరావు ఆధ్వర్యంలో 102మంది విద్యార్థులకు ఎం.ఆర్ వ్యాక్సిన్ వేశారు. దుద్దుకూరు వైద్యాధికారి సుభాషిణి ప్రాథమిక పాఠశాలలో మరో 25 మందికి టీకాలు వేశారు. టీచర్లు సమత, వీరాంజనేయులు, సుమలత, జయశంకర్, ఆరోగ్యకార్యకర్తలు రత్నకుమారి, దుర్గారావు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ కేంద్రాన్ని పరిశీలించిన డీఎంహెచ్‌వో

మార్టూరు: మార్టూరులో జడ్పీహైస్కూల్, రాయల్ హైస్కూల్, శ్రీనివాస, వాసవి స్కూల్స్‌లో గురువారం ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో యాస్మిన్ రాయల్ హైస్కూల్‌లో ఆరోగ్య సిబ్బంది వేస్తున్న వ్యాక్సిన్‌ను పరిశీలించారు. మార్టూరు క్లస్టర్ సూపర్‌వైజర్, యద్దనపూడి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు పాపారావు ఆధ్వర్యంలో వ్యాక్సిన్ వేశారు. 3 వేల మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేసినట్లు వైద్యసిబ్బంది తెలిపారు.



వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో యాస్మిన్

వాహనాలు ఢీకొని ఇరువురికి గాయాలు

చినగంజాం : ఎదురెదురుగా వాహనాలు ఢీకొని ఇద్దరు వ్యక్తులు గాయపడిన సంఘటన చినగంజాం మండలం మున్నంవారిపాలెం డొంక మలుపులో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరవది గ్రామానికి చెందిన శింగంశెట్టి శ్రీనివాసరావు ట్రాక్టరులో కరవది నుంచి ఇటుక రాయిని తెచ్చి మున్నంవారిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని సత్తాయిపాలెం గ్రామంలో అన్‌లోడ్ చేసి తిరుగుప్రయాణమయ్యాడు. బొమ్మవరం గ్రామానికి చెందిన నార్నె శ్రీనివాసరావు, కోయి వెంకటేశ్వర్లు ద్విచక్రవాహనంపై మున్నంవారిపాలెం గ్రామానికి వస్తుండగా డొంక మలుపులో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొనడంతో కోయి వెంకటేశ్వర్లు, నార్నె శ్రీనివాసరావులు తీవ్ర గాయాలపాలయ్యారు. సంఘటనాస్థలాన్ని పరిశీలించిన చినగంజాం పోలీసులు క్షతగాత్రులను 108వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

హామీతో ఇచ్చే పెన్షన్‌లు 2శాతానికి మించకుండా ఉండాలి

చినగంజాం : పెన్షన్‌పంపిణీ అధికారి హామీతో ఇచ్చే పెన్షన్‌ల సంఖ్య రెండు శాతానికి మించకుండా ఉండాలని డీఆర్‌డీఏ వెలుగు ప్రాజెక్ట్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి(పెన్షన్స్) జీ.వీ.వరప్రసాద్ అన్నారు. మండలంలోని చినగంజాం, మున్నంవారిపాలెం, కడవకుదురు గ్రామాల్లో పెన్షన్‌ల కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. లబ్ధిదారుల వేలిముద్రలు అన్ని పరిశీలించిన తరువాత అప్పటికీ పడని పక్షంలో పెన్షన్ పంపిణీ అధికారి హామీతో పెన్షన్ పంపిణీ చేయాలని చెప్పారు. మంచంలో ఉన్న పింఛన్‌దారులకు వారి ఇంటి దగ్గరనే పెన్షన్ అందజేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీ ఆన్‌లైన్ మండల కో ఆర్డినేటర్ పి.హనుమంతరావు, గ్రామకార్యదర్శులు టి.వెంకటేశ్వరరావు, సురేష్‌బాబు, పి.శ్రీనివాసరావు, జన్మభూమి కమిటీ సభ్యులు సందు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్ పంపిణీని పరిశీలిస్తున్న ఏపీవో వరప్రసాద్

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

మద్దిపాడు : మద్దిపాడులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని గ్రామసర్పంచ్ యు.నాగేశ్వరరావు తెలిపారు. గురువారం పంచాయతీ పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచినీటి సరఫరా , కరెంటు, పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. మద్దిపాడు సాలిడ్ వేస్టు కేంద్రానికి రాష్ట్రంలోనే గుర్తింపు లభించిందన్నారు. పంచాయతీ భవనం, కళాకేంద్రం పనులను త్వరిత గతిన పూర్తి చేస్తామన్నారు. జడ్పీటీసీ చిన్నరామయ్య, రమణయ్య, శ్రీరాములు , రఘు, అంకమ్మ, అనసూర్యమ్మ, మెహర్ ప్రసాదు పాల్గొన్నారు.


ఈదుమూడిలో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

ఈదుమూడి(నాగులుప్పలపాడు): ప్రతి పేదకు నివాస గృహం ఏర్పాటు చేసేందుకు గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని ఈఓఆర్‌డీ బి.వి. సుబ్బారావు తెలిపారు. గురువారం ఈదుమూడిలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సాధికారత సర్వే ద్వారా పేర్లు నమోదు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామన్నారు. గ్రామంలో లేని వారు, అనర్హులు ఉంటే సభ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. తొలుత సర్వే జాబితాను చదివి వినిపించారు. అనంతరం ముప్పాళ్ళ గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల ఎంపికపై తీసుకోవాల్సిన చర్యలగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కొండ్రగుంట రంగారావు, గృహనిర్మాణశాఖ ఏఈ చలమయ్య, సర్పంచ్‌లు , కూనం సత్యవాణి వెంకట్రావు, మండవ లక్ష్మీకుమారి , జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


భూమి పూజలో పాల్గొన్న మద్దిపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రావు

ఫిజికల్ లిటరసీకి ప్రభుత్వం కృషి

చీమకుర్తి: ఫిజికల్ లిటరసీని పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పమిడి వెంకట్రావు ఆన్నారు. ఆర్.ఎల్. పురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో క్రీడా మైదానాన్ని అభివృద్ధికి భూమి పూజ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆట స్థలాల అభివృద్ధికి నిధు లు మంజూరు చేయడం విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. స్వప్నరాజు, స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ కె.రామాంజనేయులు, పీఈటీలు కె.హనుమంతరావు, ఎన్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు నాగయ్య, శ్రీధర్ ,బాలూనాయక్ , రమణయ్య , తిరుపతిరావు, సీతారామ శర్మ గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాలు వేయించుకోవాలి

చీమకుర్తి : 15 సంవత్సరాల పిల్లలందరూ ఎంఆర్ టీకాలు విధిగా వేయించుకోవాలని మెడికల్ ఆఫీసర్ వీవీ స్వాతి కోరారు. కొత్తపేట బజారులోని ప్రగతి మోడల్ స్కూల్లో గురువారం ప్రత్యేక క్యాంపెన్ నిర్వహించారు. కరస్పాండెంట్ చాంద్‌బాషా , ప్రిన్సిపాల్ కొండలరావు, వి.వెంకటేశ్వర్లు , శ్రీను పార్వతి తదితరులు పాల్గొన్నారు.

పేకాడుతున్న ఆరుగురి ఆరెస్టు

సంతనూతలపాడు: పేకాడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 30,380 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఖాదర్‌భాషా తెలిపారు. మంగమూరు పొలాల్లో పేకాడుతున్న సమాచారం రావడంతో సిబ్బందితో దాడి చేసి జూదరులను అరెస్టు చేసినట్లు వివరించారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

మండల సమావేశంలో ఎంపీపీ అనిత

సంతనూతలపాడు: గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ మాదాల అనిత పిలుపునిచ్చారు. స్థానిక మండల ఆభివృద్ధి కార్యాలయంలో జరిగిన సమావేశంలో అన్ని శాఖలపై సమగ్రంగా చర్చజరిపారు. సంతనూతలపాడులో మంచి నీటి సరఫరాపై జడ్పీటీసీ సభ్యుడు తన్నీరు శ్రీనివాసరావు, ఎంపీపీ మాదాల అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్షిత మంచినీటిపథకం ద్వారా 20 రోజుల కొకసారి నీటి సరఫరా చేయడం ఏమిటని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై మండిపడ్డారు. రోజూ 25 ట్యాంకర్లు మంచినీరు సరఫరా చేస్తూ ప్రభుత్వ ధనం వృథా చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మూడు రోజుల కొకసారి నీటి సరఫరా చేసే అవకాశంఉన్నప్పటికి అధికారులు అవైపు దృష్టి సారించకుండా ట్యాంకర్ల ద్వారా ఎందుకు సరఫరా చేస్తున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా మండలంలో 90 ఎకరాలలో పశుగ్రాసం పెంచేందుకు ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంపీపీ అనిత తెలిపారు. ఎక్సైజ్ ఎస్సై విలియం బాబు మాట్లాడుతూ గ్రామాలలో మద్యం బెల్టు షాపులు పూర్తిగా నివారించామని ఎక్కడైనా అక్రమంగా మద్యం విక్రయిస్తుంటే ప్రజాప్రతినిధులు తమదృష్టికి తేవాలని కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ఖాజాశ్రీనివాసరెడ్డి ,ఎంపీడీవో కె.మాలకొండయ్య, మండల విద్యాశాఖాధికారి ఎ.దయానందం , సీడీపీవో సీహెచ్ భారతి, సర్పంచ్‌లు , ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.


మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మాదాల అనిత

పెన్షన్ల పంపిణీలో అక్రమాలు జరగకుండా చూడాలి

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు): పెన్షన్ల పంపిణీలో ఎటువంటి అక్రమాలు జరగకుండా చూడాలని, ఇబ్బందులు కలగజేయకుండా ప్రతి ఒక్కరికి పింఛన్లు అందించాలని డీఆర్‌డీఏ ఏపీవో జి.వి. ప్రసాద్ తెలిపారు. గురువారం ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీలో జరుగుతున్న పింఛన్ల పంపిణీని ఆయన పరిశీలించారు. పంపిణీ సక్రమంగా చేస్తున్నారా లేదా అని పలువురు వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. వేలిముద్రలు సరిపడక ఇబ్బందులు పడితే దాని నివారణకు సంబంధిత అధికారి వేలిముద్ర ద్వారా పెన్షన్లు అందించేలా చర్యలు చేపట్టామన్నారు. ఒక వేలిముద్ర సరిపడకుంటే మిగిలిన వేలిముద్రలు అన్నింటిని పరిశీలన చేసి పింఛన్ అందించాలని కోరారు. అదేవిధంగా ఆధార్ కార్డు యాక్టివేషన్ లేని కారణంగా కొంత మందికి పెన్షన్లు నిలిచి పోతున్నాయని, ఆపెన్షన్లదారులు ఆధార్ సెంటర్‌కు వెళ్లి తమ ఆధార్ నెంబరును యాక్టివేట్ చేయించుకోవాలన్నారు. పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో 6,674 మందికి గాను ఇప్పటి వరకు 4వేల మందికి పైగా పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. సర్వర్లు అంతరాయంగా మోరాయిస్తే సంబంధిత కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి సమస్యను నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా యంత్రాల పనితీరు పరిశీలించి ఆయన ఇరువురికి పింఛన్ నగదును అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం.పెద్దాబ్బాయి, కార్యదర్శి మాగులూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


పింఛన్లు అందజేస్తున్న డీఆర్‌డీఏ ఏపీవో వర ప్రసాద్

విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగాలి

మద్దిపాడు : విద్యార్థులు చదువుతో పాటు ఆన్నిరంగాల్లో రాణించి ఉన్నత స్థితి ఎదగాలని ఎంపీపీ నారా విజయలక్ష్మి ఆన్నారు. గురువారం పెద్దకొత్తపల్లి ఉన్నత పాఠశాలలో ఆట స్థలంకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో ప్రావీణ్యత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరుతేవాలని ఆమె ఆకాంక్షించారు. ఎంఈవో అంజనేయులు మాట్లాడుతూ పెదకొత్తపల్లి ఆట స్థలంను రూ. 4.5 లక్షలతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాలల ఆభివృద్ధికి మండల నిధులు కేటాయించాలని ఎంపీపీని కోరారు. మాజీ సర్పంచ్ పోతినేని బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి పాఠశాల విద్యార్థులు అధిక మార్కులు సాధించి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ, జడ్‌పీటీసీ సభ్యురాలు చినవీరాంజమ్మ, గార్లపాడు మాజీ సర్పంచ్ మొనపాటి రామకృష్ణ, పోతినేని శ్రీనివాసరావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రూ. 1200తో రెండు లక్షల ఆరోగ్య బీమా

మద్దిపాడు : రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ. 1200 ప్రీమియంతో రెండు లక్షల వరకు వ్యక్తిగత ఆరోగ్య రక్ష పథకాన్ని అమలు చేస్తోందని మద్దిపాడు ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ చంద్రశేఖర్ బాబు తెలిపారు. పీహెచ్‌సీలో గురువారం ఆరోగ్య మిత్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డిసెంబరు 31 నాటికి రూ. 1200 చెల్లించి బీమా సౌకర్యాన్ని పొందవచ్చని తెలిపారు. కార్పొరేట్ వైద్యం కోసం ప్రవేశపెట్టిన ఎన్‌టీఆర్ వైద్యసేవలు ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ పథకం. పాత్రికేయులు ఆరోగ్య సంరక్షణ పథకాలలో లబ్ధిపొందలేనివారు ఆరోగ్య రక్షణ పథకంద్వారా బీమా పొందే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు.

ఈ పథకం కింద సంవత్సరానికి కుటుంబ సభ్యులు ఒక్కొక్కరికి రూ. 1200 చెల్లించి హెల్త్ కార్డులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీవాణి, ఆరోగ్యమిత్ర ఆంజనేయులు , వైద్యశిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాస రాయితీలను రైతులు వినియోగించుకోవాలి

మద్దిపాడు : రైతులు పశుగ్రాసం పెంచుకునేందుకు ప్రభుత్వం రాయితీలు కల్పిస్తున్నదని పశు వైద్యాధికారి మల్లేశ్వరి తెలిపారు. గురువారం వెలుగు కార్యాలయంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశ్వరి మాట్లాడు తూ గ్రామాలలో పనులు గుర్తింపు, నిర్వహణ బిల్లుల చెల్లింపు వంటివి వెలుగు ద్వారానే జరగాలన్నారు. రైతులకు నీటి వసతి తప్పనిసరిగా ఉంటేనే పశుగ్రాస కేంద్రాలకు ఆర్జీపెట్టుకోవాలన్నారు. దొడ్డవరప్పాడు పశువైద్యాధికారి డాక్టర్ విజయమాధవి మాట్లాడుతూ పశుగ్రాస పెంపకాలకు ప్రభుత్వం రూ. 25వేలు సబ్సిడీ అందజేస్తుందని, పశుగ్రాసాన్ని కిలో రూపాయి వంతున రైతులకు అమ్ముకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ వెంకటసుబ్బయ్య, వెంకట్, మరియమ్మ, పశువైద్యసిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రేపు జాబ్‌మేళా

చీమకుర్తి: ఐటీసీ,ప్రథమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జాబ్‌మేళాను నిర్వహించనున్నారు. ఆటోమోటివ్ కోర్సు, ఎలక్ట్రీషియన్ , బ్యూటీషియన్ ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సుగల యువతీ ,యువకులు ఉదయం 10 నుంచి 2గంటలవరకు బి.ఎస్.ఆర్ కల్యాణ మండపంలో జరిగే మేళాకు తగిన అర్హత పత్రాలతో హాజరు కావాలని వారు కోరారు.

హరిహర క్షేత్రంలో నేడు వరలక్ష్మీవ్రత పూజలు

వరలక్ష్మీవ్రతపూజలు పురస్కరించుకొని పట్టణంలోని హరిహరక్షేత్రం ఆవరణలో శుక్రవారం సామూహిక కుంకుమార్చన, ప్రత్యేక పూజలు జరుగుతాయని శిద్దా వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బమ్మ ట్రస్టు సభ్యులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

ఒంగోలు వ్యవసాయం : నగరంలోని విద్యుత్‌శాఖ పరిధిలోని డీ1 సెక్షన్, డీ2 సెక్షన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 4వ తేదీ ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నగర ఏడీఈ వరప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్దలగుంట, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీసుస్టేషన్ రాంనగర్, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఒంగోలులో 'అన్న' క్యాంటిన్‌లు

- చౌక ధరలకే అల్పాహారం, భోజనం
- తొలి విడతగా ఆరు ప్రాంతాల్లో
- సెప్టెంబరు మొదటి వారంలో ప్రారంభం
- తెలంగాణా, తమిళనాడులో కమిషనర్లు అధ్యాయనం



ఎన్‌టీఆర్ క్యాంటిన్ నమూనా


చెన్నైలో క్యాంటిన్‌ను పరిశీలిస్తున్న కమిషనరు వెంకటకృష్ణ

ఒంగోలు కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయాలని భావిస్తున్న అన్నక్యాంటిన్‌లు నగరంలోనూ ఏర్పాటు కానున్నాయి. తొలి విడత ఎంపికైన నగరాలలో ఒంగోలుకు చోటుదక్కింది. ప్రస్తుతం రాష్ట్రంలో 200 క్యాంటిన్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తుండగా, ఒంగోలులో ఆరుచోట్ల ఏర్పాటు చేసేందుకు నగరపాలక సంస్థ అధికారులు చర్యలు చేపట్టారు. ఇందుకు సంబంధించి తమిళనాడులోని 'అమ్మ', హైదరాబాదులోని 'అన్నపూర్ణ' క్యాంటిన్‌లను సందర్శించారు. అక్కడ నిర్వహణ తీరు, వ్యయం, ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టి, ప్రభుత్వానికి నివేదించనున్నారు. ఒంగోలులో తొలిసారిగా అన్న ఈ క్యాంటిన్‌లు ఏర్పాటు చేయనుండగా, 35 వేల నుంచి 50 వేల మంది జనాభా కలిగిన పట్టణ ప్రాంతాల్లోనూ ఏర్పాటుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోంది. మొదటగా ఒంగోలుకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడంతో అందుకు సంబంధించి చర్యలు వేగవంతమయ్యాయి.

గ్రామీణ ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం, అదేవిధంగా ఆసుపత్రిలో రోగులు, వారి పర్యవేక్షులు, చాలీచాలని కూలీతో రోజంతా పనిచేసే కార్మికులకు ఈ క్యాంటిన్లు వరంగా భావిస్తున్నారు. ప్రస్తుతం పలు హోటళ్లలో రెండు ఇడ్లీ రూ.10 నుంచి 20రూపాయల వరకు ఉండగా దోస రూ.10 నుంచి రూ.25 వరకు పూరీ, పొంగల్ ఇలా ఏది తినాలన్నా రూ.25కు తక్కువ ధరలో లభించే పరిస్థితి లేదు. ఇకపోతే మధ్యాహ్నం వేళలో భోజనం చేయాలంటే కనీసం రూ. 65 నుంచి రూ. 90 వరకు చెల్లించాల్సిందే. కాదంటే మినీ మీల్స్‌తో సరిపెట్టుకుందామనుకునే వారు కనీసం రూ. 40 చెల్లించకుండా కడుపు నిండే పరిస్థితి లేదు. రోజువారీ కూలీ రూ. 300 వస్తున్న కార్మికులకు టీ. టిఫిన్, భోజనంతో సాయంత్రం అయ్యే సరికి సుమారు రూ.150 వరకు ఖర్చు అవుతోంది.

ఒంగోలులో ఆరు ప్రాంతాల్లో

నగరంలో ఆరు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. రిమ్స్ ఆసుపత్రి ఆవరణ, ఊరచెరువులోని దామోదర సంజీవయ్య కూరగాయల మార్కెట్, కర్నూలు రోడ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద, వివిధ కూలీ పనుల కార్మికులు నిమిత్తం నిత్యం ఉండే మస్తాన్ దర్గా సెంటర్, కొత్తపట్నం బస్టాండ్ వద్ద రైతు బజార్, వీటిని ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. కాగా మరొకటి తెలుగుదేశం పార్టీ కార్యాలయం సమీపంలో గానీ, స్థల సేకరణ ఇబ్బందులు ఎదురైతే గోరంట్ల మల్టీప్లెక్స్ వద్ద ఏర్పాటు చేయనున్నట్లు కమిషనరు తెలిపారు.

సెప్టెంబరు మొదటి వారంలో ప్రారంభం

కుకింగ్ నిర్వహణ అంతా అక్షయ పాత్ర, ఇస్కాన్‌లకు చెరి సమానంగా కేటాయించారు. ఒక్కో క్యాంటిన్ ఏర్పాటుకు రూ. 25లక్షలపైనే ఖర్చు అవుతుండగా, భారీ సబ్సిడీతో అన్న క్యాంటిన్‌లు నిర్వహించేవారికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది. వివిధ వర్గాల వారి నుంచి వచ్చే విరాళాలు, ఈ ఫౌండేషన్ తీసుకుంటుంది. రోజులో ఒక్కో క్యాంటిన్‌లో 350మందికి సరిపడేలా భోజనం అందించేందుకు అంతా సిద్ధం చేస్తున్నారు. వీటిని సెప్టెంబరు మొదటి వారానికి ప్రారంభించి, మిగిలిన మునిసిపాలిటీలలో గాంధీ జయంతి నాటికి రాష్ట్రంలోని అన్నీ ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం ఆదేశించింది.

క్యాంటిన్లో ధరలు ఇలా..

క్యాంటిన్లో అందించనున్న పదార్థాలు, ధరలు	
ఇడ్లీ (ఒక్కటి)	రూ.1
పొంగల్	రూ.5
సాంబారు అన్నం	రూ.5
పెరుగన్నం	రూ.3
పులిహోర	రూ.5

రూ. 5కే అల్పాహారం, భోజనం

ఎన్నికల ముందు పాదయాత్రలో చంద్రబాబు నాయుడు పేదల అకలి సమస్యలను దగ్గరగా గమనించారు. అధికారంలోకి రాగానే పేదవారికి అతి తక్కువ ధరకే ఆకలి తీరుస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే 2014 సెప్టెంబరులో అన్న క్యాంటిన్‌లకు శ్రీకారం పలికారు. తొలుత కొంత జాప్యం జరగ్గా, అన్న క్యాంటిన్‌ల ఏర్పాటుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రంలో 200 అన్న క్యాంటిన్‌లు ప్రారంభించేందుకు పనులను వేగవంతం చేస్తోంది. తొలి విడతలో ఏర్పాటు చేసే అన్న క్యాంటిన్‌లో ఆహార పదార్థాల ధరలు ఈవిధంగా ఉండొచ్చు. అల్పాహారం కింద, ఇడ్లీ, ఉప్మా, పొంగలి వీటిలో ఏదైనా ఒకటి రూ. 5లకే విక్రయించాలనీ, అదేవిధంగా మధ్యాహ్న భోజనం కింద రూ.5 లకే 450 గ్రాముల అన్నం, పప్పు, కూర, అవసరాన్ని బట్టి గ్లాసు మజ్జిగ కూడా ఇవ్వనున్నారు. టిఫిన్‌గా తొలి విడత రూ. 5లకు 3, రూ.5కు పొంగలి, రూ. 5లకు ఉప్మా అందిస్తామని నగర కమిషనరు సంకురాత్రి వెంకటకృష్ణ తెలిపారు. పేద ప్రజల ఆకలి కష్టాలను తీర్చేందుకు తీసుకున్న నిర్ణయంతో ఒక్కో వ్యక్తికి రూ. 23.25పైసలు ఖర్చు అవుతుండగా, అయ్యే ఖర్చులో రూ. 40 సబ్సిడీ భరించాలని ప్రభుత్వం భావిస్తుంది. కాగా అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీటి నిర్వహణ బాధ్యతలు చేపట్టి, ఇతర ఖర్చును భరించనున్నట్లుగా తెలిసింది.

నగరంలో ఈ వారం

రేపు మహాభారత ఉద్యోగపర్వంపై సమీక్ష

ఒంగోలు కల్చరల్ : మహాభారతంలోని ఉద్యోగ పర్వంపై శనివారం సాయంత్రం సమీక్షపూర్వక ఉపన్యాసం ఏర్పాటు చేసినట్లు ఎర్రన సాహిత్య పరిషత్ కన్వీనరు మైనంపాటి సాయికుమార్ తెలిపారు. ఎర్రన సాహిత్య పరిషత్, నీలంరాజు ధర్మ సంస్థ సంయుక్త నిర్వహణలో లాయరుపేట సాయిబాబ మందిరంలో సాయంత్రం 6 గంటలకు ఉపన్యాసం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఉపన్యాసకులు రాజేశ్వరరావు మహాభారతంలోని ఉద్యోగపర్వం విశిష్టతను విశ్లేషి స్తూ ఉపన్యసిస్తారని, ఆధ్యాత్మికవేత్తలు, సాహితీ ప్రియులు పాల్గొనాలని కోరారు.

రేపు మృతవీరుల సంస్మరణ సభ

ఒంగోలు కలెక్టరేట్ : కారంచేడు, చుండూరు మృతవీరుల సంస్మరణ సభ ఈనెల 5వ తేదీన స్థానిక అంబేద్కర్ భవన్‌లో జరుగుతుందని బహుజన రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నక్కల వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసీంలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజనులు పాల్గొనాలని కోరారు.

6న జిల్లా స్థాయి పెన్సింగ్ చాంపియన్ షిప్ పోటీలు

ఒంగోలు కలెక్టరేట్ : మంగమూరు రోడ్డులోని శ్రీ నందన స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన జిల్లా స్థాయిలో అన్ని కేటగిరీల్లో పెన్సింగ్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డి. దశరథ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభ చూపిన క్రీడాకారులకు ఈ నెల 11వ తేదీ నుంచి మూడురోజుల పాటు రాష్ట్ర స్థాయిలో జరిగే మినీ సబ్‌జూనియర్, సబ్ జూనియర్ క్యాడెట్ పెన్సింగ్ చాంపియన్ షిప్ 2017-18కు ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు 9182366146 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఒంగోలు కలెక్టరేట్ : విద్యుత్ సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరినట్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి టంగా సాంబశివరావు చెప్పారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన యూనియన్-327 ఒంగోలు డివిజన్ కార్యవర్గ సమావేశానికి కేవీ రవి అధ్యక్షత వహించారు. సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక నాయకులు డాక్టర్ జి. సంజీవ రెడ్డి, సెక్రటరీ జనరల్ ఆర్. సాయిబాబాల ఆధ్వర్యంలో సీఎంను కలిసి సమస్యలను వివరించామన్నారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు ఆరేళ్ల నుంచి పెంచకపోవడంతో చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారిందన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ సురేష్, జిల్లా కార్యదర్శి టి.ఎస్.ఎస్. రామకృష్ణ, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు, ఒంగోలు డివిజన్ కార్యదర్శి పి. వెంకటరావు, వై. పున్నారెడ్డి, పి. లక్ష్మీనారాయణ, కె. దుర్గాప్రసాద్, కె. మోహన్‌రావు, ఎస్ సురేష్, రామాంజనేయులు, సుందరరావు, రంగమన్నార్, డి. వెంకటేశ్వర్లు, కె. రాధాకృష్ణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సాంబశివరావు

సినిమా గైడ్

థియేటర్	సినిమా
సత్యం	ఫిదా
రత్నమహల్	ఫిదా
గోపి	శమంతకమణి
సాయిసరోజ్	వైశాఖం
తులసీరాం	దండుపాళ్యం-2
జయరాం	రారండోయ్ వేడుకచూద్దాం

గోరంట్ల సినిమాస్ స్క్రీన్స్‌లలో----
వాసుకి, గౌతమ్‌నంద, నిన్నుకోరి

డయాగ్నోస్టిక్ సెంటర్‌కు ఫోరం వడ్డింపు

ఒంగోలులీగల్ : రక్త పరీక్షలు సరిగా చేయకుండా తప్పుడు రిపోర్టులు ఇచ్చిన డయోగ్నస్టిక్ సెంటర్ వారు బాధితునికి నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశిస్తూ జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు ఎస్.వి. చలపతి, సభ్యుడు ప్రభాకర్ గుప్తా తీర్పు చెప్పారు. స్థానిక మెడాల్ డయాగ్నోస్టిక్ సెంటర్ వారు ఇచ్చిన రూ. 1599లకే 40 రకాల రక్త పరీక్షలతో టోటల్ బాడీ చెకప్ అనే ప్రకటన చూసి బండ్లమిట్టకు చెందిన షేక్ రషీద్ 2016 అక్టోబర్ 5న పరీక్షలు చేయించుకున్నాడు. మరుసటి రోజు రిపోర్టులు తీసుకొని మెడాల్ డయాగ్నోస్టిక్ సెంటర్‌లోని డాక్టర్ బి.వి. రమణారెడ్డిని కలువగా ఆయన ఆ రిపోర్టులు చూసి థైరాయిడ్ ఉందని చెప్పి మందులు ఇచ్చాడు. ఇంట్లోని కుటుంబ సభ్యులకు తెలపడంతో అందరూ ఆందోళన చెందారు. 10 రోజుల తర్వాత లైఫ్‌లైన్ ల్యాబ్‌లో మళ్లీ థైరాయిడ్ పరీక్ష చేయించుకున్నాడు. అక్కడ ఆ వ్యాధి లేదని రిపోర్టు వచ్చింది. మరుసటిరోజు మళ్లీ మెడాల్ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో పరీక్ష చేయించగా థైరాయిడ్ లేదని వచ్చింది. అనంతరం డాక్టర్‌ను కలిసి వివరించగా సరైన సమాధానం చెప్పలేదు. దీంతో అతను జిల్లా వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించాడు. నిర్లక్ష్యంగా రక్తపరీక్షలు చేసిన బయోకెమిస్ట్రీ శ్రీనివాసులు, వ్యాధి లక్షణాలు అడుగకుండా వ్యాధి నిర్ధారణ చేసిన డాక్టర్ బి. రమణారెడ్డి, మెడాల్ డయాగ్నోస్టిక్ సెంటర్ వారు సంయుక్తంగా తనను, తన కుటుంబ సభ్యులను మానసిక వేదనకు గురిచేసినందుకు రూ.20లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఫోరాన్ని కోరారు. విచారించిన ఫోరం అధ్యక్షుడు ఎస్.వి. చలపతిరావుపై ప్రతివాదులందరూ కలిసి బాధితునికి రూ.20వేలు నష్టపరిహారం, కోర్టు ఖర్చులకు రూ.5వేలు, 30 రోజుల్లోపు చెల్లించాలని లేనిపక్షంలో 9శాతం వడ్డీతో కలిపి చెల్లించాలని ఆదేశిస్తూ తీర్పు చెప్పారు.